TEXT PROBLEM WITHIN THE BOOK ONLY

UNIVERSAL
LIBRARY

OU_204434

UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. TB 2 S77M

Accession No. P. G. 2052

Author శ్రీనివాసరావు కోలాచలం.

Title మానాపమాన నాటకము. 1925.

This book should be returned on or before the date last marked below.

9 OCT 19[illegible]

శ్రీ

మానాపమాననాటకము.

ఇది

బళ్ళారిలో వకీలుగానుండి

కీ. శే. బ్రహ్మశ్రీ॥ కోలాచలం శ్రీనివాసరావుగారిచే

రచియింపఁబడినది.

వారి జేష్ఠపుత్రులగు కె. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు.

ఆం

పీఠిక.

ఇటీవల బళ్లారి పురంబునకువచ్చిన పునాకంపెనీలు రెంటిలో "కేశవ గంధర్వకంపెనీ" వారు "రాక్షసీమహత్వాకాంక్ష" యను గంభీరనాటకము (**Tragedy**) నాడి ప్రేక్షకులను మెప్పించిరి. ఆనాటకమును నేనాంధ్రీకరించి పీఠికలో "ఖేదాంత" నాటకమనునది యన్వర్థనామము కాదనియును దాని పేరు "గంభీర" నాటకమనియుంపఁబడ వలెననియు వ్రాసినాను అటులనుటకుఁ గలకారణమ్ములు సైతము వ్రాసినాను. మఱియొక "బాలగంధర్వ" యను కంపెనీవారు "మానాపమాన" మనెడి నాటకమాడి జనులను హర్షింపఁజేసిరి. అచటఁగూడిన రెండువేల జనులలోఁ బదుగురికిఁదప్ప మిగతవారికి వారాడిన యొకమాటయైనను నర్థము గాదాయెను. బాలగంధర్వుఁడు పాడుచున్నపుడు మాత్రము ప్రతి ప్రేక్షకుఁడు నెలుఁగుగొన్నబలెఁ దలయూచుచు బాణీవాదముననో వేషధారిని బ్రోత్సాహపఱచుచుండెనుగాని కథయేమయినదియు నసేకులకుఁ దెలియదాయెను. అట్టియవస్థచే నేనును బాధపడితిని. పిదపమహారాష్ట్రభాష నొకనెలదినములు తగినంతవఱకు నభ్యసించి ప్రారంభమున "రాక్షసీమహత్వాకాంక్ష" యనునాటకము నాంధ్రీకరించితిని. నాటకము కథారూపకముగనుండినందున నాంధ్రీకరించుపని నాకుఁగష్టమనిపింపలేదు. ఆనాటకమునందు హెచ్చుభాగము సంస్కృతశబ్దములును గొంతభాగము మనదేశములో నలవాటుగనున్నమహారాష్ట్రభాష
నుండెను. ఈమానాపమాన నాటకము హెచ్చుగ దేశీ భాషసంకలితము
దేశీభాషయనఁగా పునాలోను నచటికిఁజుట్టుముట్టుఁగల దేశములల
గనుండు ప్రాకృతభవవికారములగు తద్భవశబ్దములు. కావున
రింపనాకుఁ గష్టమాయెను. పైఁగానిది గృహకృత్యసం
మైనందున **Domestic Drama** సాధా
వారును మాటలాడురీతిగ గా
ను. అయినను

నాంధ్రీకరించితిని.

[2]. ఇదిమోదాంతనాటకమని నేనుడివెదను. మోదాంతనాటకము లెటు లుద్భవించినదియు సూక్ష్మముగనిందు వ్రాయఁబూనితిని. ప్రారంభమునఁబుట్టినవి గంభీరనాటకములేను. విద్వాంసులును జదువుకొని నాగరికతగల యితరులును గంభీరనాటకములందే యాసక్తులైయుండ గ్రీసు దేశములో నిపుడు 2500 సంవత్సరముల క్రిందట థెస్పిస్సను పండితుఁడు సారాయి దైవమును (**Bacchus**) గుఱించికొన్ని యశ్లీలములగు పాటలు నిర్మించి వేషధారులచే వీధి వీథిని నాడింపఁ దొడఁగెను. మోటుజనులకు మానసోల్లాసములుగ నుండసాగెను. అట్టిజనులువాని నేకోరసాగిరి. పిదపవచ్చిన పండితులందులోని యశ్లీలము విశేషముగఁ దొలఁగించిరి. అవియే మోదాంత నాటకములాయెను. ఈమోదాంతనాటకవృక్షమునకుననేక శాఖలేర్పడెను. ముఖ్యముగ (1) సంఘసాంబంధికనాటకము. [***Social drama***]

(2) గృహకృత్య సాంబంధికనాటకము (***Domestic drama***)

“ షేక్స్పియ ” రుకాలమున గంభీరనాటకము లెటుతలయెత్తెనో యదేరీతిగ “ బెన్‌జాన్సన్ ” యనుకవి మోదాంత నాటకములకుఁ గలశమెత్తెను. ఈవిషయము నాచే వ్రాయఁబడిన “ ***The Dramatic History of the World*** ” చూడనగును.

[3]. యూరోపియన్ భాషలలోఁ జేరందిన మోదాంత నాటకములు నేఁ జదివినాను. వానిలో దేనికిని నీ “ మానాపమాన ” నాటకము కాదు. అచట నచట నన్ను హెచ్చింపఁజేసినదనియే నాతాత్పర్యము. “ ***Th Rivals*** ” “ ***The School of Scandle*** ” ...గ మతిరమ్యమని పండితులతాత్పర్యము. ప్రస్తుత

...ను. గావున నాం

ధ నాటక కవులెవరును న్యాయైఁగినుక వహింపవలదు. ఆంధ్ర నాటక కవులనేకులు తాము వ్రాసిన నాటకములు తామే చదివి మెచ్చుచుఁ దమ కాళ్లకుఁదామే నమస్కరించికొని శతాయువని దీవించికొనువారుగ నున్నవారు. ఇతర దేశస్థుల గ్రంథములను జూడరు చదువరు. అందులోనుండు స్వారస్యమును గ్రహింపరు. అటువలెనే తామొనరింపయత్నింపరు. ఇట్టులైన నాటకభాషాభివృద్ధి యెటులగును? గంభీరనాటకములలో భాషయెటులుండవలెను మోదాంతనాటక భాషయెటులుండవలెనను తారతమ్యమెటు దెలియవచ్చును?

[5]. శౌర్యముస్తుత్యమా ద్రవ్యముస్తుత్యమా యనువిషయమే యితివృత్తమునకు బీజముగనుంచికొని యింతటిమోదాంతనాటకమును గష్టపడి రచించి కీర్తినిఁగాంచి యితరులకు మార్గదర్శకులైన మ॥ రా॥ రా॥ శ్రీ. కృష్ణాజి ప్రభాకర్ ఖాడీల్కరుగారికి నావందనములర్పించుచు నింతటితో నీయుపోద్ఘాతమును ముగించు.

బళ్లారి
30-10-16

విధేయుఁడు.
కోలాచలం శ్రీనివాసరావు.

THE
DRAMA "MANAPAMANA"
ARGUMENT.

ACT I.

Bhamini the Heroine makes up her mind to marry only a scion of a rich noble family, (a Srimanth) although it is her father's intention that she should marry the Hero, the valiant but poor Dhyryadhar, the Commander.

This desire of Bhamini is fully supported and encouraged by her elder sister Akkasaheba.

Akka's husband Vilasdhar a Jahagirdar plans the idea of noble Bhamini to think favourably of marrying his friend the rich king Lakshmidhar a boastful cowardly fool instead ofthe valiant Comamander Dhyryadhar.

Bhamini's father Baba Sahib anxious of guarding her well-fare, intends to marry her to Dhyryadhar and sends for him for the marriage from the Cantonment. Dhyryadhar comes in response to the invitation but Bhamini insults him by refusing to marry him.

ACT II.

Baba Sahib resents this indirect action of Bhamini and seriously advises her to regain the hand of Dhyryadhar by living and moving about Dhyryadhar's camp for some time. Accordingly Bhamini under the name of " Vanamala " lives incognito as a poor girl in the bungalow of her friend Kusuma, close by the Cantonment. These circumstances are narrated to Vilasdhar by his servant Vinoda.

In her ramblings in the camp Bhamini was hearing constantly the talk of the greatness and bravery of Dhyryadhar, with the result that

her attention was drawn only towards courage, bravery and such like qualities and her inclination to-wards high birth and riches began to wane. On this Vilasdhar tries to make Lakshmidhar a valourous man.

Dhyryadhar and Bhamini (Vanamala) meet for the first time and love is kindled in them both.

Vilasdhar's plan becomes frustrated owing to the ridiculous mock valour of Lakshmidhar.

Dhyryadhar rescues Bhamini (Vanamala) from the clutches of thieves which greatly augments her love towards valour and chivalry.

ACT III.

Vilasdhar finding his plan frustrated instigates his wife to coerce Baba Sahib to get Bhamini married to Lakshmidhar.

Lakshmidhar's jestful soliloquy on the coquettry and jewellery of Srimanths.

Bhamini discusses her love towards Dhyryadhar with Kusuma. The Commander Dhyryadhar having returned victorious in the battle is rewarded with a Jahagir and proceeds to meet BabaSahib. Baba Sahib requests Dhyryadhar to forget the insult given to him by Bhamini and forgive her by marrying her. But Dhyryadhar discards the request by expressing his unwillingness to marry Bhamini and declares his determination of marrying only a poor but accomplished girl and departs.

The determination of Dhyryadhar scatters all hopes of Bhamini. She determines to remain incognito again as the poor girl Vanamala and thus win the love of Dhyryadhar.

ACT IV.

Vanamala enters the service of Dhyryadhar as a servant girl. She feels that Dhyryadhar has begun to love her and desires to put it to test. With this object she gives leave to all the servants of Dhyryadhar and sends them away.

Dhyryadhar and Vanamala express love towards each other.

But still the intention of the jealous Vilasdhar was to see Bhamini married only to Lakshmidhar his friend. So Lakshmidhar and Vilasdhar conspire to estrange the love of Dhyryadhar towards Vanamala.

ACT V.

The poor Vanamala reveals herself to be the high bred and noble Bhamini and garlands Dhyryadhar in token of love.

Dhyryadhar accepts her hand in marriage.

MANGALAM.

Dramatic Personae.

Dhyryadhar:—The Commander of forces.

Babasahib:—Bhamini's father - Srimanth - Jahagirdar.

Laxmidhar:—A rich noble and boasting Jahagirdar, and Dhyryadhar's rival for the hand of Bhamini.

Vilasadhar:—Akka's husband.

Vinoda:—Servant.

Bhamini:—The daughter of Babasahib - A Srimanth and Jahgirdar.

Vanamala:—Bhamini's assumed name as a poor girl.

Kusuma:—Bhamini's friend.

Akkasahiba or Akka - The elder sister of Bhamini.

పురుషపాత్రలు

ధైర్యధర:— సేనాధిపతి

లక్ష్మీధర:— ఒకగొప్ప జాగీరుదారుడు. ధైర్యధరుని ద్వేషి. భామినిని మోహించియుండెను.

విలాసధర:— అక్కభర్త

బాబాసాబు:— భామినితండ్రి. శ్రీమంతకుటుంబమునకు చేరినగొప్పజాగీరుదారుడు.

వినోద:— సేవకుడు

శీలధర:— ధైర్యధరునిస్నేహితుడు. సేనకుచేరినవాడు.

స్త్రీపాత్రలు.

అక్కాసాబు:— భామినిఅక్క.

భామిని (వనమాల):— యనిబీదదానివలె పేరుపెట్టుకొనియుండెను. బాబాసాబుకూతురు.

కుసుమ:— భామినిచెలికత్తె.

కమల:— చెలికత్తె.

శ్రీ

మా నా ప మా న నా ట క ము.

నాంది - సూత్రధారుఁడు - పారిపార్శ్వకుఁడు.

సూత్ర:--చం. నటవర సూత్రధార నటనాట్యవినోదకరా, చిదంబరా,
కుటిలనిశాటవంశవనకోటికుఠార, భుజంగహార సం
కటపరిహార, శూలధర, కమ్రశరీర, శివంకరా, హరా,
పటుతరసంయమీశ్వర, శుభమ్ములఁబ్రోవర ప్రేక్షకాళినిన్.

ఉ. మోదముఁబ్రేమతో నొసఁగి ముజ్జగముల్మనఁ జూచి, కావరా,
ఖేదములెల్లవారి యెడఁ గీటడఁగింపర; మానసంబునన్,
బాదుగనిల్చి నీనుతులఁబాడఁగఁజేయర, పార్వతీశ్వరా,
మేదురమౌశుభమ్ములను, మేధయు, నాయువు నిచ్చిప్రోవరా.

సూత్ర:— పారిపార్శ్వకా! పరమేశ్వరుని ధ్యానమొంతయు, చాలును. ఈ పూజాపాత్రలను లోనికిఁ దీసికొనిపోయిపెట్టి దానిని నిచ్చటికిఁ బంపుము.

పారిపా:— మహారాజా! నాటకప్రారంభమున మీరెప్పుడును నిట్టియాజ్ఞలిత్తురు. సుజ్ఞుఁడగు తమసేవకుఁడు తమకు నావిషయమున మఱలఁ బలుకుశ్రమ పలుమాఱియ్యఁగూడదని యెంచి నేనిచటికి వచ్చుసమయముననే, యమ్మగారినిఁజూచి "అమ్మగారూ! ఈశస్తవనము ముగిసియుం ముగియక మునుపే మీరిచటికివచ్చు ప్రయత్నము సేయుఁడీ" యని విన్నవించితిని.

సూత్ర:— బాగుచేసితివి. నేఁడుత్వరపడుటయు మంచిది. ప్రారంభముననే నీవుత్వరపడినది మేలాయెను. అయినను నదియింకను రాకయున్నదేమో కదా?

పారిపా:—వారురారని నాకుఁ దోఁచుచున్నది. అమ్మగారప్పటినుండియు సొమ్ములకుఁగాను గోపమున నున్నవారు. నేనువినయముగఁ బ్రార్థించినపుడు వారు చెప్పినదేమన.

(యవనికలో:— నేనురాను. రానని ఖండితముగఁ జెప్పుచున్నాను)

సూత్ర:—నిజము. అదినిండు కోపనగఁదోఁచుచున్నది. నేనేపోయి దానిఁ బ్రార్థింపకయున్న దాని కోపమునకు శాంతిగలుగదు.

(నిష్క్రమింతురు.)

(మహిషాసురమర్దనీ దేవాలయము. భామిని, కుసుమ ప్రవేశము)

భామిని:—నేనురాను. రానని ఖండితముగఁ జెప్పుచున్నాను. ఇదియేమే, కుసుమా నీనవ్వులాటలు? నేనచటికిరానని చెప్పినను మఱల రారమ్మని నీవునన్ను బాధించుచున్నావు.

కుసుమ:— భామినీ! నీవేలయిటులఁ జేయుచున్నావే? ఆలస్యముకదా యేమి? అదెచూడుము సూర్యుఁడస్తాద్రికిఁ జనెను. బాబా సాహేబుగారు చెప్పిరిగదా "దీపముంటించియు నంటింపక మున్న సేనాపతియైన ధైర్యధరుగారుత్సవముతో నిచటికి వచ్చెదరు. అంతకుఁబూర్వమే భామినిని, శోభించులాగు సింగరించుకొని సిద్ధపడియుండు లాగునఁ జేయుము" అని తెలిపియుండిరి. ఏమే, నీకు ధైర్యధరునితో లగ్నమగును. పెండ్లికొడుకు వచ్చుసమయమున నీకిటు కినుక వహించితివి! నీకీనడత శోభించునా?

భామిని:— శోభింపకున్న నేమాయెను? ధైర్యధరుఁడు పరాక్రమవంతుఁడైనను, సేనాపతియైనను, నా తండ్రికంటెను దరిద్రుఁడు కాఁడా? వట్టిపరాక్రము పైననే యాఁడువారి మనము నిలుచునా? మానసాపేక్షను బూర్ణీకరించు నన్నినగలు జేయు పెండ్లికొడుకును నాఁడువారు ప్రేమింతురు. ఆదిక్కునఁ జూడుమా రజనిని బరాక్రమవంతుఁడైన సూర్యునిని. ఆసూర్యుఁడు రక్తుఁడయిన కారణంబున, నారజని వానిఁ దూరము ద్రోయుచున్నది.

చ. అదెగను, సూర్యుఁడస్తగిరి యావలఁ బోయెనిరస్తతేజుఁడై,
సుదతిసురక్తుఁడై రజని సూర్యునిఁ జూడక తారహారసం
పదముదితోఁ క్షపాకరుని, సంగతి సౌఖ్యములందెఁ గాంచెదున్
మదిఁగనుసీవు; మానినికి మాన్యుఁడు భర్తయెవండో నెమ్మదిన్.

చేలీ! ఆధైర్యధరుఁడు రానిమ్ము. ఆసూర్యుని గతియ వానికిని వచ్చులాగొనరింపక నేనుండుదానను గాను.

కుసుమ:— భామినీ! ఇట్టి పిచ్చి మాటలాడకు. నా భామిని సంపూర్ణాజ్ఞాధారకయని బాబాసాహేబుగారు సర్వకాలములందును నిన్ను మెచ్చుచుందురు. పద యవతలనుండు మందిరములోనికిం మేనునిండ సొమ్ములు ధరింపుము. పెండ్లికొడుకిచటికివచ్చునంతలోఁ బెండ్లికూఁతు రలంకరించికొని లక్ష్మీదేవివలె నుండవలెను. పెండ్లికొడుకు వచ్చినపిదప, కుహింపాసుర మగ్దనీప్రసాదము నీవు వానిచేతిలో నిడవలెను ఇదియ, కులాచారము. బాబాసాహేబు గారువచ్చి నీపీరీతి గనుండునది చూచినచోఁ గోపగింపరాయేమి?

భామిని:— తండ్రిగారి భయము నాకు హెచ్చుగఁ జూపవలసినదేమి యులేదు. నేఁడుదయముననే తండ్రిగారికి నేనంతయును దెలిపినాను. నేనిపుడు ధైర్యధరునిఁ బెండ్లియాడను. ఏమే, అట్టిదరిద్రుని నెవతె పెండ్లిచేసికొనును.

గీ. నిర్ధనునిఁ బెండ్లియాడిన నెలఁతయెందు
నాత్మహత్యయ కావించి నట్టిదగును
మానసానంద మగునెటు హీనభాగ్యుఁ
బతిఁగఁ గలదానికిలను దుర్గతియ గాదె?

అదెచూడు కుసుమా! నాయన్న కోపగింపనీ, మరెవ్వరేమయిన ననసీ నేనేమో యాదరిద్ర ధైర్యధరుని బెండ్లియాడను.

కుసుమ:---చెలీభామినీ! ఇంచుక యాలోచింపుము. నీవుశ్రీమంతుని సుతయైన మాత్రముననే నిన్నులక్ష్మీ పుత్రుని యింటికి నియ్యవలె ననుగది రుచుటను లేదు.

భామిని:—ఎందుకులేదు? నాయన్న నన్ను శ్రీమంతుఁడగు వరునకునియ్యక తప్పదు.

కుసుమ:—చెలీ!ఉత్తరాధిపునితో యుద్ధమొనర్ప మనపృథ్వీవరమహారాజు కొందఱిని సేనానాయకులను బంపఁడా యేమి? పరాజితులై వారందఱుఁ దిరిగిరారా యేమి? యింతవఱకు ధైర్యధరుఁడే తన పరాక్రమమున నిపుడు రెండు మాసములలో నుత్తరాధిపుని వెనుకపోవులా గొనరించెను. లగ్న కార్యమునుగుఱించి యిప్పుడించుక యవకాశము చేసికొనియున్నాడు. ఏవీరుని, జయశ్రీవరియించి రణభూమిపైఁ బుష్పమాలవేసినదియో, యావీరునకు నినుఁబోలినయుత్తమకన్య, లగ్నమంటపమునఁ బుష్పహారము వేయవలెనని పూర్వాచారమున్న దనుటకు నుదాహరణము లున్నవి.

భామిని:—ఉండనిలేవే నీ యుదాహరణములు. ఈభామిని యితరుల యుదాహరణములరీతిగ నాచరించునదికాదు. నావర్తనయే, పైబంతిగ నుంచికొని యితరులు నేర్చికొనవలెనని నేనుజన్మమెత్తినాను తెలిసెనా?

కుసుమ:—స్వయంవరములలోఁ బణముంచి శౌర్యపరీక్ష చేసినపిదప, సీతాద్రౌపదులనుఁబోలు రాజకన్యలనిచ్చి లగ్నములు చేయఁబడినవి. అవియేమియును నీకుఁదెలియవు కాఁబోలు?

భామిని:—అవునవును. తెలియును తెలియును. స్వయంవర సమయమున, వట్టిపరాక్రమముపై విశ్వాసముంచిన సీతాద్రౌపదులేమి బుద్ధికౌశల్యమును జూపిరో నాకుఁ దెలియక యున్నది.

చ. అవనిజ, యీశువిల్లుఁ దునుమాడిన వాఁడిమిఁ జూచిమెచ్చి, రా
ఘవుని వరించి కాంచెఁగద కాననదుఃఖము హెచ్చుగాను, పాం
డవుల వరించి ద్రౌపది వనంబునఁ జెందెనుగాదె కష్టముల్
ధవుఁడు దరిద్రుఁడైన నెటుదక్కు సుఖానుభవంబు నాతికిన్.

కుసుమ:—భామినీ, నేనెంతగఁ జెప్పినను నీకుఁదెలియక యున్నది. అదిక్కానఁ జూడుము, అక్కగారు వచ్చుచున్నారు. కమసలవాఁడు చెవులుకుట్టినఁదప్ప.........

భామిని:—అక్కరాని గాక, యబ్బరానీ; ఎవరుచెప్పినను నేనువినను. అక్కపెండ్లియును గాదిది అబ్బపెండ్లియును గాదిది. పెండ్లికాఁదగినది నాది.

(ప్రవేశము. అక్క, చంప, మాలతి, వినోదులు ప్రవేశింతురు.)

అక్క:— బాగాయెను. భామినీ! ఇంకనునిచటనే యున్నావా? నీవలంకరించికొని యెప్పుడేయాదిక్కానుండు మందిరంబున నున్నావని తెలిసి యుంటిని. ధైర్యధరుఁడిపుడే యిచ్చటికి వచ్చునట్టుగనున్నది. ఇదియేమే కుసుమా! భామిని మేనుపై నేయలంకారములునులేవు? ఏమియిది?

వినోద:— పేదరాలగు పాఠము, మనపిల్ల, యిప్పటినుండియ నేర్చికొనుచు నున్నలాగు తోఁచుచున్న

యది. అక్కగారూ! పుట్టినింటిలోఁ బేదబలెఁ జింపుడు బట్టలుఁగట్ట నభ్యసించినఁగదా యత్తగారింటి దారిద్ర్యము బాధింపక యుండును.

చంప:— చెలీ భామినీ! దరిద్రురాలుగా నుండఁబోవుదునను భీతిచే నగలుధరింపకయుండు నీవింతటి వెలఁజేయు చీరయేల కట్టితివి?

మాలతి:— ధైర్యధరుని యింటిలో సాధారణమగు చీరఁగట్టవలసివచ్చును, పుట్టినింటిలోఁ జింపుడుగుడ్డలు గట్టికొనినఁదప్ప నత్తగారు గృహప్రవేశ కాలముననిచ్చుచీరఁ గట్టి భామిని నే ధన్యనైతినని తెలియవలదా?

చంప:— బాగాయెను భామినీ: చింపుడు గుడ్డలుకట్టు పాఠమిప్పటినుండియు నేర్చుచున్నావుగదా? మేలాయెను.

వినో:— పెండ్లికొడుకు దారిద్ర్యముయొక్క మొదటిచాయ, సొమ్ములమీదఁ బడినది. తండ్రిగారి యాశ్రయమువదలి, భామినియెపుడు దరిద్రభర్త గుడిసెఁజేరునో, యప్పుడేవాని యింటివ స్త్రపాత్రలపైనా చాయపడక యుండదు. శ్రీమంతత్వముపోయి దారిద్ర్యమెప్పుడు వచ్చునో యప్పుడే ప్రథమమున, నగలుపోవును. పిదప భద్రముగ దాఁచియుంచిగొప్ప చీరల జలతారుకొంగులు విక్రయింప వలసివచ్చును. వెలికివెడలు లక్ష్మీదేవి యడుగు లీరీతిగజరుగుచుండును.

అక్క:— నిజమిది చెల్లెలా! ఆదరిద్రుఁడు ధైర్యధరుఁడు నీకెటులభించె ననునది నేవిచారింప వలసినది గనున్నది. అమ్మా! ఇదియేమో యాశ్చర్యముగ నున్నది. నావివాహ కాలమున మనయిరువురి పెండ్లియుఁ గావలెనని లక్ష్మీధరుఁడను జహగీరు దారునకు నినియ్యవలెనని నిర్ధరింపఁబడి యుండెను.

చంప:— అకాలమునం దక్కగారి మగనియంతటి శ్రీమంతుఁడు లక్ష్మీధరుఁడు కాఁడని భామిని కోపగించిన కారణంబున నాపెండ్లినిలిచి పోయెను.

వినోద:— అక్కగారి భర్తయగు విలాసధరుని వచ్చుబడి యిఱువదియైదు లక్షలు. లక్ష్మీధరుని యుత్పత్తి యిఱువది నాల్గులక్షలు. తారతమ్యమొక లక్షగనుండెను. ఈలక్ష తారతమ్యము భామిని సహింపదాయెను. ఇపుడో ధైర్య ధరునకునడవిలోఁ బొలములేదు. ఊరులోనిల్లులేదు. అట్టివాని కంఠమున మాలవేసి, ప్రతిసంవత్సరము వచ్చునిఱువది నాల్గులక్షల నష్టమెటుల సహించునోకదా! నేనునిజముగఁ జెప్పుచున్నాను, అక్కచెల్లెండ్ర మధ్యనిరువదియైదు లక్షలయ తరమనునది ననుఁబోలు నిఱుపేదకు సహితము సహింపులేదు.

మాలతి:— ఏమిభామినీ! అటులమోముఁ ద్రిప్పితివి? నీపతిరాజుగారియుత్పత్తి యెన్నిలక్షలైనదియుఁబలుకుము. ఈవినోదుని నోరుమూయింపుము.

భామిని:— ఏమీ? ఏవరికిఁ బతివాఁడని పలికెదవే? ఆ ధైర్యధరుని నే వివాహమాడుదునని తలంచితివియా? ఆ దరిద్రుఁడగు ధైర్యధరునితోనే వివాహమాడనని నేఁ బ్రారంభముననే పలుకలేదా? అటులుండియును మఱియు నీవాధైర్యధరుఁడు నాపతిరాజని యెప్పుడును పల్లవి

పాడుచున్నావేల? నేఁడుదయమున నాయన్నగారికి నేమితెలిపితినో దానినే మఱల మఱల నీకు నక్కగారికిని దెలిపెద.

మ. ధనినేనైన యధనాథుఁ బతిగఁ జేఁతఁ గైఁతునే? నిర్ధనుం
డును నెందుఁ నిధనుండు కాఁడెభువి? వాఁడుఁ మానినీ మానసం
బునకుఁ మెప్పుగనిల్చునే? కడిమిదా భూషించునే కాంతకుఁ
ఘనశ్రీమంతుని భర్తగాఁగొనుచు సౌఖ్యంబందగాఁ బొందగుఁ.

(వెళ్లును)

కుసుమ:—ఇదిగోమేమే యది యటులఁ గోపమున వెళ్లిపోయెను? నా యన్నగారు నాకీవిధముగఁ దెలిపి యుండిరికదా, ధైర్యధరుఁడెప్పుడు దేవీదర్శనమునకు వచ్చునో యప్పుడు భామినిని, దేవీ ప్రసాదమని దేవిపైనున్న పూలమాల ధైర్యధరుని హస్తమం దిడఁజేయింపుఁడని

అక్క:— నిజము. అదియ, మా కులాచారము. నా లగ్నమందు సైతమీ మహిషాసుర మర్దనీ మందిరములో సీమంత పూజా సమారంభమాయెను. అత్తఱి, దేవీదర్శనమునకు, వారువచ్చిరి. అప్పుడు ప్రసాదమని నేను పుష్పహారమును వారియొక్క చేతిలో నుంచితిని. అది యటులుండని. ఏమే కుసుమా! నేఁడు ధైర్యధరుగారి సీమంతపూజకానీ, కాకపోనీ, భామిని యిచటికి నెటులవచ్చును?

కుసుమ:—సీమంతపూజ యీుదయమున నున్నది. పెండ్లికొడుకు మననగరముఁ జేరి గుఱ్ఱము దిగినవెంటనె యతఁడు ప్రథమమున మహిషాసుర మర్దనీ దర్శనము చేయవలెను. అటుల ధైర్యధరుఁడు నిర్ధరించినాడు. ప్రథమ దర్శన కాలమునఁ బ్రసాదమిచ్చు నెపమునఁ బలిపత్ను లొకరినొకరుఁ జూచుటకనై బావాగారీ దినముననే మనభామిని ప్రసాదమియ్యవలెనని నాతోఁ జెప్పినారు. (పరదాలోఁ గొమ్మూర్మదఁబడును.) అమ్మమ్మ!! ధైర్యధరుగారు వచ్చిరికాఁబోలు? అక్కగారూ! మీరిదివఱకు భామినితో నొనర్చిన నవ్వులాటలు ముగిసెను. ఇపుడు నా వెంటరండు. భామినిని సమాధాన పఱచి దేవీసమీపమునకుఁ బిలిచికొనివచ్చి నిలుచునటులఁ జేయవలదా?

అక్క:— చెలీ కుసుమా! అచ్చటికినీవేపొమ్ము. భామిని నామాటలు వినులాగొరిందుట నావలనఁగాదు. నేఁబిలికినచో నదిహెచ్చుగఁ గోపమువహించును.

మాలవి:—కుసుమా! దానిని సమాధాన పఱచుటకు నీవేవెళ్లుము.

వినోద:— భామినిని ధైర్యధరునకునిచ్చి పెండ్లిచేయుట యక్కగారికి నిచ్ఛయుండినటుల తోఁపదు. కావునదాని నేల సమాధాన పఱతురు. భామిని సరసకు వారువచ్చి సమాధానము సేయుట కంటెను, ధైర్యధరుని నిచ్చటినుండి యుద్ధశిబిరము చేరఁబొమ్మని చెప్పుట మంచిదికాదాయేమి?

కుసుమ:— భామినీలగ్నము విఱువవలెనని యక్కగా రిచ్ఛయించినటులున్నది. లగ్నమంటపము కట్టఁబడినది. పెండ్లికొడుకు వచ్చినాఁడు. అయినను లగ్నము కాలేదనిన బాబాసాబుగారు వెలికిమోముఁ జూపఁగలరా?

అక్క:— ఆ దేవమంటపములో నదే ముహూర్తమున భామినిలగ్నమగునని, కుసుమా, తెలియుము. నేనిపుడు ఖాయాటముగఁ బలికెదను. ఆబికారి ధైర్యధరునకును భామినికిని లగ్నమగుపని లేదు. ఇంతగ నన్నేల కష్టపెట్టెదవు?

కుసుమ:— రెండవ పెండ్లికొడుకు నప్పుడే వెదకి పెట్టినారా యేమి?

చంప:— వెదుక నేల. లక్ష్మీధరుఁడు మన విలాసధరునితో వచ్చును.

మాలతి:— ఒకలక్ష యిత్తునని తక్కువయని పూర్వము విఱిగిన లగ్నమదే మంటపమున నిపుడు చేసిన ముగిసెనుగదా?

అక్క:— ఆ దరిద్ర ధైర్యధరుఁ డూరక పెండ్లికొడుకు స్థానమున నిలుచును. ఆ యాగంతవుని మెడ నంచి వెలికిఁ బాఱవైచినాఁడు దోడ్పడుదువు కదా కుసుమా?

వినోద:— ఇప్పటికాలము నేను గుర్తించుచున్నాను. ఎచ్చటెచ్చటను బ్రతిష్ఠావంతు లాగంతకులై యధికముగ వచ్చుచున్నారు. రెండు నాలుక లాడుచుండినచో మూఁడవనాలుక సిద్ధముగనుండును. రెండు కన్నులు చూచుచుండినచో మూడవకన్ను, పిలువనిదే వచ్చి నిల్చియుండునని తెలియుము. రెండు పీనులు సమీపించినచో గోడనైక మాగంతకునిబలె మూఁడవపీను మధ్యనదూర్చును. అక్కగారు! ఆ, ఆగంతకులరాక యాటంక పఱచుట యత్యావశ్యకము. కుసుమా! అప్పని నీవొనరించి, నాబలెనే యక్కగారికి సాహాయ్య పడుదువని తెలిసినాను.

కుసుమ:— నేను సాహాయ్యపడుదానను గాను. నేనిటులనే పోయి, భామినికి రీతిఁ దెలిపెదను. లక్ష్మీధరుని గోచిపట్టు కొనితిరుగువారు కొందఱు ధైర్యధరుని నిందించుచున్నారు. సకలమును నీవు చక్కఁగఁ దెలిసికొని దేవప్రసాదము వానిచేతిలో నుంచితివేని వారిముఖ భంగమగును.

(వెళ్లును)

అక్క:— వినోదా! నీవును దానివెంట నేపొమ్ము. మఱియు ధైర్యధరుని నెటు నిందింప వలెనని భామినీ మనము వానిపై బొత్తిగ విఱిగి పోవలెను. అటులొనరింపుము.

వినో:— అక్కగారూ! మీరు సుస్థితిగనుండుఁడి. ధైర్యధరుని నేను యథేచ్ఛగ నిందించెదను. వాని యింటి యన్నము నేనెపుడు నపేక్షింపను చూచెదను. నిజమిది. నాయెదుటఁ గుసుమ యేమి నేయునో? (వెళ్లును)

అక్క:— మాలతీ! ఈలగ్నమెటులయిన నటంకములేకయ తీరవలెను. ఈ దరిద్రునింట నా చెల్లెలు సుఖపడునని నాకుఁ దోఁచదు. లక్ష్మీధరుఁడు మాయంతటి శ్రీమంతుఁడు కాఁడు నిజము. అయినను నిరువదినాల్గు లక్షలుత్పన్నముఁ గలవారి కాలమున నెవరుగలరు?

మాలతి:— విలాసధరుగారు వచ్చుచున్నా రటు చూడుము.

చంప:— వారివెంటనే లక్ష్మీధరుఁడు వచ్చుచున్నాఁడు.

అక్క:— లక్ష్మీధరునిబోలు రాజపిండము మనభామినినిఁ గలయవలెను.

(విలాసధర లక్ష్మీధరుల ప్రవేశము)

లక్ష్మీధ:— లేదు తండ్రీ ఇట్టి బికారి పెండ్లికొడుకును నెచ్చటను జన్మాదినుండి మనము చూడలేదు. విలాసధ

రగారూ! ఆదరిద్రుఁడు మీపక్షకుఁడు కావలెనని వేఁడుకోరి యుండెను. అటులైనను మముఁబోలు శ్రీమంతులు మీతో నెటు కలసిమెలసి యుండవలె ననుశంకనామనమునఁ గలిగినది?

విలాస:— అవునవ్వా: అటులైనది నిజమేను. ఆదరిద్రుని వెంట పిఁకులగుండ నేను నడచునపుడు నాకుఁ దలవంపులుగ నుండెను.

లక్ష్మీధ:—ఆదరిద్ర ధైర్యధరుఁడు వెలుపట సేనాపతిగనుండినను నింటపీపక్షకుఁడేను. అడకత్తెరయొక్క రెండుకాళ్ల మధ్యన నిఱికికొని యున్నాఁడు. సేనాధిపతి సంబంధమున మముఁబోలు శ్రీమంతు లడుగడుగునకు నాదరిద్రునుండి యవమాన పడవలెననునది చాలుఁజాలు. నేనునీబతె బాబాసాబుగారి యల్లుఁడయి యుండినచో ఖండితముగ నాక్షేపింతు చుంటిని. అంతటి ప్రసంగము తటస్థించినచో నొకటిద్దను గాదిగావు రుండినను వారినొకటే తూరిగఁ బెండ్లిచేసికొను చుంటిని. ఆదరిద్రుని పేడమీయింటవలదు. విలాసధరగారూ! మిముఁబోలు శ్రీమంతుల కు నిట్టికళంకమంటినచో దానినెటు తొలఁగింతురో తెలుపుఁడీ వినియెద.

విలాస:— వింటివియా, యేసేరీచెల్లెలు ధైర్యధరునితో వివాహమాడుననిపట్టణము వారందఱును వినినంతటి నుండి ప్రతియొక శ్రీమంతుఁడును నన్నీరితి నిందింపఁ బ్రారంభించివారు. లక్ష్మీధరగారూ! ఈకళంకము శాశ్వతముగ నిలుచు ననుభీతి నాకుఁ గలుగుచున్నది.

అక్క:— ఈ విషయమున మీకేమియు ననవలదు. నేనందఱిమూలకమునను భామినిమనమువానిపై విఱుగులాగొనరించినాను. నేఁడో, రేపో మఱునాఁడో భామిని దేవీప్రసాదమిచ్చునపుడు వానికే మోయియ్యదని ఖండితముగఁ దెలియుఁడి. లగ్నముహూర్తముమాత్రము వ్యర్థము కాదని తెలియుఁడీ.

విలాస:— ముహూర్తము రిత్తపోదనిన యర్థమేమి? లక్ష్మీపుత్రుఁడగు లక్ష్మీధరుని నాపేళ్లలో ధైర్యధరుని స్థానమునఁ బెండ్లియఱుఁగుపైనిలుపవలెననియా? లక్ష్మీధరగారూ! అదేకదా దాని యర్థము.

లక్ష్మీ:— నేనెదుట నిలిచినచో నెవరినుండియును నెచటను నేయటంకముఁ గలుగనీయను. ఏమండీ! అట్టి ప్రసంగము వచ్చెనేని, నే నొకరినిగా దిరువురు ముగ్గురినైన నొక్కతూరిగఁ బెండ్లియాడ సిద్ధుఁడుగ నుండెదను. ఇవ్వార్త మీకుఁ బ్రారంభముననే నేను తెలిపినానుగదా? ఆ దరిద్రుని గర్వము విఱుచుటకుగాను మీ యందఱి యాగ్రహము మున్నువలె నుండినయెడల మీ యిష్టము నేను వ్యర్థము సేయను. అటు లేనివాఁడు శ్రీమంతులలో నేనెటు శ్రేష్ఠుఁడ నగుదును? వెనుకద్రొక్కువాఁడనుగాను. మీరేమి చింతింపకుఁడి. విలాసధరగారూ! మిమ్ములను నన్ను మఱల నితర లక్ష్మీపుత్రులను నా విరోధి ధైర్యధరుని యాజ్ఞరీతిగ రణాంగణంబున నడుచుకొన వలెనని మన పృథ్వీవర మహారాజుగా రుత్తరువుచేసినపుడు, మనమెవరైన నేమిపనిఁ జేసినను వాని నవమాన పఱచుచుండవలెనని మనమందఱము మాటలాడికొని యుండలేదా? మీరు కొందఱు వలదు వలదని పలికినను పరకుసేయక మీ కందఱికిని నేను మార్గదర్శినై నిలువలేదా? ఊఱక యటులైలెనా? చూడుఁడి చేసెదను. నేఁటినుండియు

వానికి నవమానము చేయుచుండెను. చెప్పెదను చూడుఁడి. నా శరీరముపైనుండు భూషణ ములమూలకమున వానికి నేఁడైన యవమానము గుర్తించితిరా?

విలాస:— అవునండి, ఎంతటి యపమానమది? మంచి యవమానమది.

చంప:— నేఁడా శవమునకు మంచి యపమాన మాయెను.

విలాస:— వాఁడించుక బుద్ధిశాలి యైనచో నేటి యపమాన మెఱింగి తనంతటఁ దానే లగ్నముపై నాశ వదలవలెను.

లక్ష్మి:— ఊరేగింపు సమయమున వాఁడు నా శరీరభూషణములు ప్రారంభమునఁ జూచినంతటనె తన ముఖముఁ ద్రిప్పికొనెను. ఇంతటి యపమానమైనపిదప వాఁడచ్చటనుండిరయే మరలిపోవునని నేఁ దెలిసితిని. వాఁడు మంచి యూరితేఱిన మొండిగనున్నవాఁడు. నే నూరేగింపు సమయమునఁ బ్రాముఖ్యుఁడనై ముందు నడుచుచుండ నా నీడయుంబోలె వెనుక వెనుక వాఁడు వచ్చుచుండెను.

అక్క:— ఆ శవమునకు నేఁడింతటి యపమాన మాయెనా?

విలాస:— అపమానమని రయేల విచారించెదవు? లక్ష్మీనరుగారి శరీరభూషణములును వారి శ్రీమంత తనమును నీవు చూచియుండినచో నీకే తెలియుచుండెను. భూరి లావణ్యముఁగల ముత్యము లును, మఱలఁ జక్కఁగ నేఱితెచ్చిన నిష్కళంకమగు వజ్రములను నే లక్ష్మీపుత్రునివద్దను లేవు. అట్టి ముత్యముల మూర్తియగు విగ్రహము సముముగ, భూరి భూసితమైన బొమ్మ వచ్చుచుండ, నపమాన మెంతియుండునో?

లక్ష్మి:— నా యంగభూషణములను జూచి సర్వులు నేనే పెండ్లికొడుకని తెలిసికొనిరి. ఒకరిద్దఱు నా దిక్కుననే వ్రేలుఁజూపుచుఁ బెండ్లికొడు కితఁడేనాయని హైర్యధరునినే యడిగిరి? ఇంతటి యపమాన మొనర్చితిని. భళి భళీ! - ఇంతటి యవమానమంది హైర్యధరుఁడు తలవంచియు వంపకయుండ, గుంపులోనున్న యొకస్త్రీ, వానిదిక్కు వ్రేలుచూపి, పెండ్లికొడు కింతటి బికారిసేవకుఁడా? ఇట్టివాఁడెచటనుండి వచ్చెను? అని విసుఁబడుమలాగు పలికెను. ఇంకను వానికిఁ గాఁదగిన యవమాన మేమున్నది?

అక్క:— బాగాయెను. ఊరేగింపుమున్నే వానికి గొప్పయవమానమైనది బాగాయెను. దరిద్రులలో దరిద్రుఁడగువానికి నా చెల్లెలు భార్య యెటులగును? ఆ దరిద్రుని గర్వము విఱిచియ తీరవలెను. కాదేని నా దరిద్రుని యింటిలో నా చెల్లెలకు సుఖమువచ్చునెటు?

విలాస:— సుఖమెటు కలుగును?

గీ. రవినిఁ గైసేయఁ బుష్పహారంబువేయ
రోజుచును గాల్చుఁగాఁ దన తేజమునను
కోతికిని రత్నమిచ్చినఁ గొంకుమాని
నోటఁ గఱచును, దన్నును, జేటుఁదెచ్చు.

లక్ష్మి:— అట్టివారినిఁ జేరిన వస్తువు నశింపఁగలిగియేను. మూర్ఖునిబలె నడుముకుఁ గత్తిఁగట్టుకొని లగ్నమునకు వచ్చినవాఁడు. పెండ్లికూఁతురును గరవార ధారచేఁ గత్తరించి బలియిచ్చునాయేమి? పెండ్లికొడుకయి వచ్చినపుడు సొమ్మొకటైనను ధరింపరాదాయేమి?

గీ. చూడనంగమ్ముపై నొక్క సొమ్ము లేదు
మడియునడవిని, వీడును బుడమిలేదు
వీధులను బిచ్చమెత్తెడు వెట్టివాఁడు
భాగ్యహీనున కేలకో భార్య భువిని?

అక్క:— నిజమేను. వానిశరీరమున నొక బూటకపుమణి యైనను లేదు.

మాలతి:— ఇస్సీ, వానిగొంతు పిల్లిగొంతువలె వట్టిదిగనున్నది.

చంప:— వ్రేలికి నొకయుంగరమైనను లేదు.

విలాస:— అటు చూడుఁడి. బాబాసాబుగారితో ధైర్యధరుఁడు వచ్చుచున్నవాఁడు చూడుఁడి వానిమెడలో నేమైన నున్నదియో లేదో?

లక్ష్మీధ:— నేను ప్రారంభముననే పలికితిని గదా! చూడుఁడి వాని దేహముపై నేమయిన నున్నదేమో? చక్కఁగఁ జూడుఁడి. వాని వ్రేళ్లు దిట్టించి చూడుఁడి. వాని బొక్క చెవులు చూడుఁడి. పిదప నా బావలీలను జూడుఁడి. శ్రీమంతునకును బీదకును నంతరాయమెంతయో కనుఁగొనుఁడి.

విలాస:— జూడుఁడి చేతులలోఁ గడియముగాని మణిబంధనమున నొక కంకణముగాని యున్నదేమో?

చంప:— ఇట్టివానిని నేనెచటను జూడలేము. వీనియొముక, కుక్కయైనను నంటదు.

మాలతి:— వట్టిగొంతు. విధవగొంతువలె యపలక్షణమైనది.

అక్క:— శిరముపైనొక తురాయియైనను లేదు. ధూళితో నిండిన వాని రుమాల తురాయిలేక జుట్టులేని సన్న్యాసి తలబలె, బోడిగనగపడు చున్నది. అమ్మా! వలదే నా చెల్లెలు బంగారుబలె నున్నది. వానిదార గావలదు.

(బాబాసాబు ధైర్యధర శీలధరులు ప్రవేశించు చున్నారు.)

ధైర్యధ:— బాబాసాహెబుగారూ! నేనవసర పడుచున్నాననుటకు మరేమియుఁ గారణములు లేవు. ఉత్తరాధిపతి చేసికొనిన సంధికట్టుబడి రీతిగ రెండు నెలలును సమాధానమున నుండక తన సేనతో నా శిబిరముపైఁబడ యత్నించుచున్నాఁడను వార్త నేఁడే నేను వింటిని. శత్రువులు మన సేనపైఁబడి దుందుడుకు లొనరించుచుండఁగ, నేను లగ్నోత్సవమున మునుంగుట సమంజసము కాదు. చెప్పుటయేమనఁగా, రేపు ప్రాతః కాలముననే లగ్నము ముగించి నాకు శిబిరమునకు సెలవిండు.

బాబా:— అటు కావండీ! రెండు దినము లుండుఁడి. శిబిరములో గడబిడ యేమియును గాదు.

విలాస:— రెండు నెలలవఱకు యుద్ధము నిలుపవలెనను కదా కట్టుబడి?

శీలధర:— ఇష్టము పుట్టినయెడలఁ గట్టుబడి విఱుచుట యెంతపని? ఉత్తరాధిపుఁడు సంధి విఱచునను చిహ్నము స్పష్టముగ నగపడుచున్నది. కారణమేమనఁగా శత్రురాజు దారి దోపుడుగాండ్రతోఁ గూడి, కట్టుబాటునకు విరుద్ధముగా నాలుగైదు శిబిరములపైఁబడి కొల్లగొట్టినాఁడు.

లక్ష్మీధ:-- ఉత్తరాధిపుఁడంతటి బికారి కాఁడు. ప్రారంభమగుట కిఁకను నెలన్నఱ యుండఁగనే వాఁడు మఱలనిపుడు యుద్ధమొనరింప సిద్ధుఁడగునా?

శీల.— యుద్ధమధ్యమున నిట్టిమోసములే యగుచుండును. అటులుండ శ్రీమంతులును పేదవాండ్రును నిచట నేరీతుల నిలువవలెను?

లక్ష్మీధ:— శ్రీమంతతనము యుద్ధమంతయును, సకలుక వాక్యావలంబమున నిలిచియుండును. బీదలకు నంతఃపురము లేదు. శోభనోత్సవములు లేవు శారీర సుఖములు లేవు. కావున వారు దినముల కొలఁది యుద్ధమగుచుండినను, రాత్రులుకూడ నదేరీతిగఁ గావలెనని కోరుట సహజము. అయిన శ్రీమంతుల మాట వేఱు. శ్రీమంతులు రాత్రులు బీదలవలె నుద్యోగులు కారు. రాత్రులు తమయుద్యోగములు ముగించికొని మరుదినము సూర్యుఁ డస్త్రాద్రిఁ జేరు వఱకు గాఢనిద్రలో నుందురు. అస్తమయ మగుచున్నది. రాత్రివచ్చుచున్నది. ఈమధ్యకాలములో నొకగడియయో, యర్ధగడియయో, పావుగడియయో, యుద్ధమొనరించుట మనుబోలు శ్రీమంతుల ప్రకృతులకు సహజము. ఈ శ్రీమంతత్వచర్య శత్రువుల దిక్కుననుండు సర్దార్లు నెఱుంగుదురు. శిబిరములపైఁ బడుదురను కల్పన దరిద్రులదని, తోఁచుచున్నది. అనఁగా నుత్తరాధిపుఁడిప్పుడే దండెత్తునని నాకుఁ దోఁపదు.

విలాస:— ఆలస్యమగునని యిట్టి దడబడలు చేయుచున్నవాఁడు. ఇది యెప్పుడు శ్రీమంతుల లక్షణము కాదు.

లక్ష్మీ:— నేను జెప్పుచున్నానే. నేను శాత్రవ సేనాధిపతినైయుండుచో, రెండునెలలు కాదు రెండేండ్లు యుద్ధమునకు సెలవిచ్చుచుంటిని.

శీలధర:— మనపృథ్వీవర మహారాజుగారి యదృష్టము మంచిది కావున వారికి మిముఁబోలువారిని సేనాపతులుగ నియమించు బుద్ధి పుట్టలేదు. సేనాపతి యుఁక వ్వాలు దినము లిచట విశ్రమించుటకు నటంక మేమియును లేదు.

ధైర్యధ:— మీరేమయిననుఁడి. నామనము శిబిరమునకుఁ బఱుగిడుచున్నది. బాబాసాబుగారూ: తాము యుద్ధమునకై తనుమనధనములెల్లనిచ్చి సాహాయ్య మొనర్చుచున్నవారు. కావున రణాంగణముదిక్కు పఱుగిడు నామానసోత్సాహమునకు నాటంకము మీరేల వచ్చెదరు? నేనెటువలుకుదును? నేను శ్రీమంతుఁడను గాకయున్నను మీరు తమ బిడ్డను నాకిచ్చెదనని పలికితిరి. నా యుద్ధసంరంభము గౌరవించితిరి. మిగతవారికి నదియేమి తెలియును? ఇదియంతయు నిజమైనను మీరు నా మాట లించుక వినవలెను. ఉదయముననే లగ్నము ముగించి, మఱునాఁడు నేను శిబిరముఁ జేరులాగున సెలవియ్యవలెను.

బాబా:-- ఆవిచార మంతయు నుదయమునఁ జేయుదము. ప్రయాణమై మీరిపుడే వచ్చినారు. నాబిడ్డ భామిని మీభవిష్యత్పత్ని యిపుడు మీకు మహిషాసుర మర్దనీప్రసాద మిచ్చును. పిదప మీరించుక విశ్రాంతినిఁ గొనుఁడి. రేపటిమాట విషయమున నెమ్మదిగ మాటలాడుదము. అక్కా! చంపా: మాలతీ: ఏలభామిని యిచటఁ గానరాదు? పో బిడ్డా పో. దానినిద్వరలో రమ్మనుముఁ (అక్క చంప మాలతి వెళ్లుదురు) మీరు దేవీ దర్శనము చేసికొనవలెను. ఇంతలో

నే భామినివచ్చి మీకుఁబ్రసాద మిచ్చును.

ధైర్యధ:—(దేవికినమస్కరించి) బాబాసాహెబు గారు: ఇదేరూపమున నున్న దేవీదర్శనము నాకుఁబూర్వమునకైనది.

బాబా:— మీరీమందిరములో నేఁడే ప్రథమమునఁ గాలుపెట్టినది అయిన యీదర్శన మీకెట్లు యాయెను?

ధైర్యధర:—

ఉ. మాతనుఁ జూచినాను రణమండలిలో విహరించుచున్, జగ
న్నేతకుఁ దారహారముగ నేర్పునఁ గూర్చుచునుండు, వీరసం
జాత పునీతరుండములు, సంగరసీమను నేర్పెఱించి, నే
నాతటినెల్లఁ గాంతును మదంబను నీమహిషా సురారినిన్

లక్ష్మీ:—(అవ్వతల విలాసధరునితో) ఎన్నిప్రగల్భములు పలుకుచున్నాఁడు వీఁడు వీఁడుయుద్ధ సమయమునఁ బ్రత్యక్షముగ మహిషాసుర మర్దనినిఁ జూచినాఁడఁట! వీరవారు తమలోపములను గప్పివేయు నిట్టి డాంబికము మాటలాడుచుందురు. (మరలుచు) ఏమండీ: మీకుఁబ్రత్యక్షముగ దర్శనమాయెనా? ఆ!

ధైర్యధ:—రణాంగణమున, మహిషాసురమర్దనీదర్శన మెవరికిఁ గాఁజాలదు. దీనివిషయమున వాశ్చర్యము మీకేల? ఏమండీ. యుద్ధావనిని నెల్లకాలము లందును దేవతా సంచారముండును.

చం. సురలకు మందిరమ్మగును నూవె రణాంగణమెందు, దేవతా
వరుల విహారచారు తరభవ్య తలంబది శూరవారభ
కరతరవార ఘోరతర కాంతినిరంతర శోభితమ్ము శ్రీ
కరమహిషాసురారి చిరకాలము భక్తులఁ బ్రోచునచ్చటన్.

బాబా:—ఏమేభామినీ: ఏమేభామినీ: కుసుమా: వచ్చెనా భామిని? భామిని యెచటనున్నది.

కుసుమ:—(తెరచాటునుండి) బాబాసాహెబుగారూ: భామిని యిచటనే వాకిలివెనుక నిలిచినది. మీరుపిలిచినచో ముందరికి వచ్చును.

బాబా:—(వాకిలివద్దకువచ్చి) భామినీ! ఇంతటిసిగ్గేల. వెలికిరమ్ము.

భామిని:—నేనురాను. నేనుఖండితముగ రాను. మఱలఁ బలికెదను నేనురాను.

బాబా:—ఏమి యీపిల్ల పిచ్చిదైనది. ధైర్యధరగారూ: నేనిపుడే పోయిదానినిఁ బిలిచికొని వచ్చెదను.

ధైర్యధ:—బాబాసాహెబు గారూ: మీకంతటి శ్రమయేల? దానికినిచ్ఛ లేనపుడు మీరేల బలవంతముగ మాభుస్నానమునుఁ జేయింపఁ బూనెదరు? ఇప్పటికైనవని బాగుగనే యైనది. నేను వెంటనే శిబిరమునకుఁ దిరిగిపోవ నిపు డేయభ్యంతరమునులేదు. మహిషాసుర మర్దనీ దర్శనము

యుద్ధసూచకము. ఇట్టి దర్శనమైనపిదప, లగ్నమంటప మెక్కు—కోరికకంటెను యుద్ధమునకు సిద్ధమగుటయె, కర్తవ్యము.

(వెళ్లుచుండును)

శాబా:—వద్దండీ! వద్దు. కొంచెము నిలువుఁడి. పిల్ల మూర్ఖురాలు. ఇటుచేయకుఁడి. నన్నుఁబాడుఁడి. కోపమువలదు. ఈ యవమానమును నేను సహింప.

(ధైర్యధర శీలధరులు వెళ్లుచున్నారు)

బాబా:—విలాసధరగారూ! అతఁడు కోపగించి వెళ్లిపోయెను. మీరువెళ్లి వారి నూఱడించి మఱలఁ బిలిచికొనిరండు.

లక్ష్మీశ్మధ:—వాఁడు తనశిబిరమునకు వెళ్ళిపోనిమ్ము. విలాసధరగారూ! వానివెంట మీరేలపోయెదరు? వెళ్లుదము నావెంటరండు. పెండ్లియరుగు దారిఁబట్టెదను. భామిని లగ్నమంటపమునకు వచ్చిన క్షణముననే నేఁ బెండ్లిపీటపైఁ గూర్చుండెదను.

(యవనిక పడును)

శ్రీ

మా నా ప మా న నా ట క ము.

ద్వితీయాంకము - ప్రథమరంగము.

వి లా స ధ రు సి బి ర ము.

విలాసధర వినోదుల ప్రవేశము.

వినోద:— మహారాజా! నామొఱ నించుక వినవలెను. నాకు నంటిన యీ తిరుగుడుపీడను వదలింపవలెను. ఏమండీ! దినదినము ప్రాతఃకాలమునందు భామినితో శిబిర శిబిరములు తిరుగుచుం దిరుగుచు నాకు నింతుగ్రశ్రమయైనది. కావున నేయుపాయమైనను వెదకి త్వరలో భామినీ లక్ష్మీధరుల వివాహ మనుగీతిఁ జేయుఁడి. అటుచేసినచో భామినితోఁగూడి యుద్ధరంగమునఁ దిరుగు కష్టము నాకుఁదప్పును. ఈ స్థళమున యుద్ధమయినపుడు ధైర్యధరుఁడు తన పరాక్రమము చక్కఁగఁ బ్రదర్శింపఁ జేసెనని యెవరు భామినికి దెలిపిరోగాని యా భామిని గడియగడియకు రణాంగణము దిక్కుననే చూచుచు నిలిచియుండును.

విలాస:— ధైర్యధరుని పరాక్రమోదంతంబు భామినికి నెవరు తెలిపిరి?

వినోద:— యుద్ధసంగతు లెవరెవరికిఁ జెలువవలసినదియు లేదు. కొంచెమిచటికి నచటికిఁ దిరుగుచుండినచో, వెంటనె సంగతులు తెలియవచ్చును.

విలాస:— నిజమిది. ఒకనెల భామిని రణాంగణ సమీపముననుంచిన పిదపఁ గావలసియుండినయెడల లక్ష్మీధరునకిచ్చి పెండ్లిచేయవచ్చునని బాబాసాబుగారు హఠముపట్టినారు. ధైర్యధరుని పరాక్రమక్రమము భామిని యచటనుండినచో వినునని బాబాసాబుగారు పన్నినయుక్తి యని యిపుడు నాకుందోఁచుచున్నది. ధైర్యధరుఁడెంతటి పరాక్రమవంతుఁడైనదియు భామిని మనములోఁ జక్కఁగ నాటినది. ఏమనియెదవునీవు?

వినోద:— నిజము నిజము. మీరాదినముననే లక్ష్మీధరునితోఁ బెండ్లిచేసియుండినయెడల.

విలాస:— నే నటులనే చేయనుంటిని. అయిన, నా ముసలివాఁడు సమ్మతించునంతలోనే యీ పోరుగాలివీచెను. కావున నటంకమాయెను. మఱల ‹‹ ధనముహెచ్చా పరాక్రమము హెచ్చా ” యను విషయమును భామిని కనుఁగొనవలెనని దాని నిచటికిఁ బంపినాఁడు. భామిని, యెచటనుండునదియుఁ దెలిపెదవా?

వినోద:— ధైర్యధరుని శిబిరసమీపముననుండు కుసుమయొక్క యుద్యానవనమునఁ గుసుమతోఁగూడి యున్నది. వనమాలయని మాఱుపేరు భామిని యుంచికొనినది. కుసుమ తనపేరు పుష్పమాలయని మార్చినది.

విలాస:— నీ వెందుకు మాఱుపేరుంచికొనలేదు.

వినోద:— ముసలితనము యొక్క సర్వరూపములరీతిగఁ జేరుస్తితము మాఱకపోయే నిలుచునుకదా? నేనిపుడు నా పేరదవదలుసేయు నిచ్చ గామేమియుండు లేదు. పాదములు మాత్ర మొకచోటు నుండి మఱియొకచోటికి మార్చుపనియున్నది. ఆ కష్టము నాకు లేనటులఁ జేసినఁజాలు.

విలాస:— భామ్మా. నీవేమియుఁ జింతింపవలదు. నేనా యుద్యోగములోనే యున్నాను. భామిని, వనమాలయను పేరుంచికొనినదనియు, బాబాసాహుగారి యానతిరీతిగ రహస్యముగ శిబిర ప్రాంత్యమున నున్నదనియు నచటనే తిరుగుచుండుననియు దానిమనము ధైర్యధరునిపై నిలిచినదనియు నీ వార్తలన్నియు నా కింతకుఁబూర్వమే తెలియును. వీనినన్నిటికి నంతరాయముఁ గలిగింప నైళమ్మో ప్రయత్నించుచున్నాను. నీవు వెళ్లుము. ఏమయినను హెచ్చుతగ్గులైనచో నాకు వెంటనే తెలుపుచుండుము. (వినోదుఁడు వెళ్లును.) లక్ష్మీధరునకును భామినికిని వివాహమగుట యెటులు? అన్ని శిబిరస్థళములు రహస్యముగ సంచరించుచు భామిని ధైర్యధరుని కంఠమునఁ బుష్పమాల వేసినచో నాయొక్కయు సకల శ్రీమంతుల యొక్కయు మోములందు మసిపూసినట్టగును గదా? భామిని జననము శ్రీమంతుని మందిరమున. దాని సోదరి శ్రీమంతుఁడగు నాభార్య. శ్రీమంతుఁడగు లక్ష్మీధరుని భామిని వరింపవలెను. ధైర్యధరుఁడు కడు పేదయని భామిని నిరాకరించినది. మఱల నది యా భికారి యిల్లుఁ జొచ్చినచో మా శ్రీమంత పుత్రులెల్లఁ బ్రాణముల నెటునిలుపుదురు? వెయ్యాఱు తటమట లొనరించినను భామిని లక్ష్మీధరునినే...... (లక్ష్మీధరుఁడప్పుడే పెట్టె చేతిలోఁ బట్టుకొనివచ్చును)

లక్ష్మీధ:— వరించునటులఁ జేయవలెను. అగునదియు నదేరీతిగానే. దానికి సందేహమేమియును లేదు. ఇప్పటి నావస్త్రభూషణాద్యలంకారములను నీవు చక్కఁగఁ జూచినచో నీకే సందియమును గలుగదు.

విలాస:— మీరు చక్కఁగ శృంగారించుకొన్నారు.

లక్ష్మీధ:— [illegible]ప్పుడద్దములో నావేషమును జూచికొంటినో యప్పుడే నాక దేరీతిగఁ దోఁచెను.

విలాస:— ఏమి[illegible]చెను?

లక్ష్మీధ:— నేను భామినివైతిని నిజముగ నైతిని యనితోఁచెను. నీకు నటులఁగపడదా? నేను భామినివలె నైనానని నీకు దోఁపదా? ఏమీ! ఇట్టి ననుఁబోలు శృంగారపకుఁడు దొరకుట పూర్వజన్మఫలమనియు నీజన్మమందు లేకయున్నను ముందుజన్మమందైనను నాడుఁజన్మమునఁ బుట్టింపుమని పురుషులందఱుఁ బరమేశ్వరునిగుఱించి ప్రార్థింపక వదలరు. స్త్రీజాతి యనుభవమీరీతిగ నుండును. నన్నుఁజూచి స్త్రీజాతి యంతయును. దమకు నేనే భర్తగఁ గావలయునని మాటలాడుచునుందు రవునా కాదా? నీకును నదేరీతిగఁ దోఁపదా?

విలాస:— నాకేమియుఁ దెలియదు. ఇపుడీవేష ముపయోగము లేదు. నీవు నీతరవారమును దీసికొనిరమ్మని మొదటనే చెప్పిపంపితినిగదా? ఈ పెట్టెనేల తెచ్చితివి?

లక్ష్మీధ:— ఈ పెట్టె, మంచిముత్యములతోను వజ్రములతోనుఁ జెక్కఁబడిన సొమ్ములతో నిండినది. భామినిని వశపఱచికొనుటకు ఖడ్గమేల? అందుదానిని హస్తగతగ నొనర్చునది సొమ్ముల దెబ్బ రోను.

చం. కనక విభూషణమ్ములను గాంచిన, కాంతమనమ్ము వానికిం
గానఁజను, వానిప్రాప్తికినిఁ గాంకకయొప్పుని మైనఁజేయుఁ, ద
ప్పని యువతీ వశీకరణబంధుర యంత్రము కాంచనమ్ము, భా
మిని యనిజూడఁ దెచ్చితిని మెచ్చును నన్నును మెచ్చు నచ్చికన్.

విలాసధరా! ఈ పేటిక చిన్నభామినియని తెలియుము. పెద్దభామినిని జూచుచుండినఁ జిన్న భామిని వెంటనంటును. చిన్నభామినినిఁ జూచుచుండినఁ బెద్దభామిని వెంటనంటును. పెద్ద దుండినచోటనే చిన్నది. చిన్నదియుండినచోటనే పెద్దది. ఇటులనేకదా యైంద్రజాలక విద్య? అకార్యకారణముననే కావలసినన్ని సొమ్ములతో నించిన పెట్టెను దెచ్చినాను నా యెదుటనే యుంచికొనియున్నాను. ఇటులుండ నిఁక ఖడ్గమేల?

విలాస:— ఏమండీ! భామిని మీచేతినుండి జారెనని తెలియుఁడి. వినోదుఁడిప్పుడే వచ్చిపోయెను. వాఁడునైతే యొక విరుద్ధవార్తఁ దెచ్చెను. ఏమన మీరు మీ కృపాణము.

లక్ష్మీధర:— ఏవార్తనుగురించి విరుద్ధము? భామినికేమి చెఱుగుమూడెను?

విలాస:— అదికాదు. భామిని శ్రీమంతునివలలో నిరపరాధిఁ బడియుండెను. ఇప్పుడు పరాక్రమము దిక్కు నించుకించుక జారుచున్నది గనుక నీవు నించుక పరాక్రమమును జూపఁ బ్రయత్నింపక యున్న భామిని ధైర్యధరునిదిక్కు వాలును. ఇదినిజము.

లక్ష్మీధర:— పరాక్రమముఁ జూపవలెనని పలికెదవా? అది నానుండి కాఁజాలదు. నీవు ఖడ్గముఁ దెమ్మ నినమాట యందినవెంటనె, పది యిరువురు సేవకులనుపిలిచి ఖడ్గమును వెదకుఁడని పంపితిని.

విలాస:— అయినఁ గృపాణము దొరకదాయెనా?

లక్ష్మీధర:— తుదకు దొరకెను.

విలాస:— లేనికారణమేమి?

లక్ష్మీధర:— తుప్పుబట్టి యొఱనుండి వెలికిరావయ్యెను. నేను నిందుగ్రశమపడితిని. తరవాత శౌర్యము చూపకున్న భామిని దొరకదేని యది ధైర్యధరునినే, వరింపనిమ్ము. నాకేమి యాఁడువారు కఱవా? ఈ పేటికలోని యొక్కవస్తువునకే యనేకు లాఁడువారు దొరకుదురు. మఱియేమి?

విలాస:— లక్ష్మీధరగారూ! మీమాటలువిని నేను నవ్వుదునా యేడ్తునా యనునది తోఁపకయున్నది. ఏమండీ. లోకుల యోగ్యతగొప్పతనములోనున్నది. అటులుండ శ్రీమంతులగువారు తమకుం చిబిడ్డల నితరులయిండ్లకు నిచ్చినయెడల లక్ష్మీదేవి సైతము తానును మమ్ము వదలి యితరుల యిండ్లకుఁబోవదా? ఆఁడువారి పాదము వెలికిఁబడినచో వెంటనె లక్ష్మీదేవి పాదములు సైతము వెలికిఁ బోవును. ఎవరు లక్ష్మిని భద్రపఱుపఁ దలఁతురో వారాఁడువారినిఁ బోగొట్టుకొనఁగూడదు. లక్ష్మీదేవికంటె నాఁడువారి యోగ్యతహెచ్చగు కారణంబున రామ రావణ యుద్ధంబులయ్యెను.

గీ. కలిమి, బలములు, శౌర్యంబుఁ గలిగియున్న,
వనిత, సిరులకు నెల్లను వసతియనుచు,
సతిని సీతనుఁగొనిపోయె శతముఖుండు,
గానఁ గీలుములచేడియ కలికి గాదె.

ఎప్పుడాఁడుది తన్నువదలి పోవునో యప్పుడు వాని సర్వస్వముఁబోయినదేను. లక్ష్మిపోవును బలము విఱుగును సంసారమేక్షణభంగురమగును. భామినిని బోలు దాని మనోవృత్తికిఁ జాంచల్యము కలిగెనేని జీవితము పోయినట్టెయగు. ఒక తూరి యువతి స్త్రీ మానసవృత్తికిఁ జాంచల్యము కలుగునో వానిని నానియుంటిని వారి సమాజమును మూఁకట్టినరక సమీపమున నుంచి నట్టని తెలిసికొనవలెను. లక్ష్మీధరగారు అటులైన భామినినిఁ దమసమాజమునుండి వెలికిఁ ద్రోయుపనివలదు. మముఁ బోలు లక్ష్మీపుత్రులపని యేమినిగిచెను?

లక్ష్మీధర:— భామినిని వశపఱచి కొనుట నాయిచ్ఛలేకపోలేదు. అయిన నామత్సర్యము నాకునమంటి నది. క్ష్రుపాణవిషయముకంటె నాభరణవిషయమధికోపయోగమని నేఁ దలంచుచున్నాను. నీవు వనితలను బుధుష దృష్టితోఁ జూచుచున్నావు. నారీలిగనా సువారిదృష్టితో భామినినజూచినచో నాడువారిచర్య నీకుఁజక్కఁగఁ దెలియును. ఆడువిత సంతతముఁ దాసే మనసమంపని యెడల దాని రహస్యమును దెలిసి కొనుటకష్టము. మీ రొకయూహుదానని తెలిసికొనుఁడి అటులయిన యీపేటికనుఁ జూడుఁడు. (పెట్టెమూతఁదియును.) అప్పుడు మీ మానసపరిణామమెటులుండునో తెలిసి కొనుఁడి. ఈ సొమ్ములకాంతి మీ కనుగవ నిండును. ఇవిమీకండ్లు నిండినయెడల వానినిమూయుట కష్టమగును.

గీ. సొమ్ము సవరములు కలయును సమమనమ్మ
లటు లేకూడును తెలియుమా, యర్థమున్న
చోటనర్థంబుఁ జేరును జోద్యముగను,
సుందరాంగునిఁ జేరును సుందరాంగి.

ఇపుడుచెప్పుడీ చూతము నాయుపాయము మేలా? మీయుపాయము మేలా? ఏమిమీముఖభావము మీనిట్టూర్పు. ఏమో తెలియకున్నది? మీయనుభవము మీఁదనే మీరు తెలిసికొనుఁడి. మీకే యిటులైనచో నీపేటికనుఁ జూచి భామిని యెటులగునో?

విలాస:— లక్ష్మీధరుగారూ; మీకు నామాటల యభిప్రాయము తెలియరాదా? సొమ్ములకు లుబ్ధుఁడనగుటనాముఖభావము మాఱినదని కదా మీరు తెలిసితిరి? మీ, యొక్కొకశబ్దమెటులెటుల నా వీనులలోఁ జొచ్చెనో యటులటుల నాకుఁదోఁచినదేమన భామినీకార్యమున మాకు హెచ్చుకష్టమగునని. నా నిట్టూర్పునకుఁ గారణంబదియేను. మిత్రమా! నా పలుకునించుకవినుము. వినినచోఁ జెడినకార్యము చక్కఁబడును.

లక్ష్మీధర:— వినననినే నెపుడంటిని?

విలాస:— ఈ పేటిక మొదటమూతమూయుఁడి. ఇదె గనుము. ఏపురుషునియొక్కగాని, స్త్రీయొక్కగాని మనములో విశేషకారణమేమియుఁ జొరకున్న యెడల సామాన్యప్రవాహమే

పొందుచుండును. అట్టివారిపై నధనము పని చేయును. పురుషులెటు ధనమాశింతురో స్త్రీలు నదేవిధముగ నాశించుచుందురు. వ్యక్తివ్యాపేక్ష గలవారు దాని నాశించి ధనికులైనవారలగుదురు. ఇది సామాన్య స్త్రీపురుషుల మాటగ నున్నది. అయిన ధనముననుండి క్షేమ ముత్పన్నమగుచున్నదని మాత్రము తెలియవలదు. క్షేమమునకు జన్మ చక్షువు లేదు. కావున లక్ష్మీప్రకాశము దాని కగపడదు. కావున నిట్టి యుపాయము లింతటితో వదలి భామినీ యంతర్భాగమునందు జొచ్చు ప్రయత్నముఁ జేయుము.

లక్ష్మి:— చాలునబ్బా! నీవిటు చెప్పెదవో యటులొనరింతును. ఈ సొమ్ముల దెబ్బ వెనుకఁ జేయుదును. ఇపుడు నీవు చెప్పెడి మాటయును జింతించుచుండెద.

విలాస:— దీనిని వినుము. భామినీ లక్ష్మ్య మిపుడించుక శౌర్యము దిక్కు వ్రాలుచున్నది.

లక్ష్మీప్రసాద:— నిజమా? వ్రాలుచున్నదియా? నీకట్లు తెలియునా? అటులైన నే నిఁక నిచట నెట్టుల్ల కూరుండ గలుదును? దానిని గెలువుము. కూరుండఁగట్టు నాకేమి పోవును? అలంకారములు ధరించి కూరుండఁగలుదును. ఏమి పనిపడునో యూహనిఁ జేసెద. మనోహరురాలగు సుందరి దొరకుటకై సేవకుని బలెఁ గష్టబడుటకు నభ్యంతరమేమున్నది?

విలాస:— ఇది సరియయిన మాట. ఇఁక నీవు కూర్చుండఁగుట యెట్టులనో, దానిని దెలిపెద. శిబిరవీధులందు దండోరా కొట్టిన వార్త నీకుఁ దెలిసి యుండునుగదా?

లక్ష్మి:— ఏమి దండోరాయది?

విలాస:— శత్రువులు చిన్న చిన్న గుంపులు స్త్రీవేషధారులై మన శిబిరములపైఁబడి కొల్లఁగొట్టను దిరుగసాగినారు. నీవేలటు భయపడియెదవు?

లక్ష్మి:— కొల్లఁగొట్టనిచటికి వారు వచ్చినారని.

విలాస:— ఇపుడేమి భీతి? ఇచటికి వచ్చినారెవరు? దండోరా విషయము నేను దెలిపితిని. కొల్లఁగొట్టను శత్రువులు వత్తురంటిని. ఇఁక నురా లేదు కదా?

లక్ష్మి:— ముందు వత్తురనియా? ఇపుడు రాలేదు కదా?

విలాస:— లేదు. లేదు.

లక్ష్మి:— అట్టులైన నభ్యంతరము లేదు. ఇఁక ముందు చెప్పుము నీ మాటలు. దండోరా కొట్టినారు. అది చాలును. ముందు?

విలాస:— దండోరా కొట్టినారు. భామిని తన మిత్రురాలగు కుసుమరేయొక్క యుద్యానవనమున నివసింప సాగినది. కావున నేఁ జెప్పునదేమన నేను శత్రువేషమును ధరించెద. భామిని యిల్లును గొల్లఁగొట్టఁబోయెదను. భామిని యఱవసాగిన యెడల నీవొక్క తూరి ముందఱకేగవలెను. మఱియుఁ బురూరవుఁ డూర్వశిని విడిపించినటుల విడిపింపుము. నీ మనసుకు వచ్చెనా?

లక్ష్మి:— ఏమి చెప్పితివి? భామిని యఱచినంతట నేను కూరుని బలె నీమీఁదఁ బడవలెనా? మంచిది. ఇది యంతయు బాగుగ నున్నది. అయిన మీరే నాతో యుద్ధము చేసిన యెడల?

విలాస:— అటులకాదు. నీవేముందటికివచ్చి నాపైఁగత్తినిఁదూసితివేని నేను బయిగెత్తిపోయెదను.

లక్ష్మీధర:— నీవు పిఱికి. నేను శూరుఁడ. ఇటులఁ బ్రదర్శింపవలెనా?

విలాస:— నిజము. అదేరీతిగనే. మీరుమీతరవారిఁ దెచ్చియుండినయెడల దానిని మీరెటు నాపైనుపయోగింపవలెనో, యావిధమును నేర్పుచుంటిని.

లక్ష్మీధర:— నేర్పుట వలదు. మహాలయములో, నీవున్నఁ దనంతకుఁబోనే వెలికివచ్చును.

విలాస:— మీదిలేకయున్న మీరు నా కత్తినిఁబుచ్చుకొనుఁడి. వాయఁగను నై నెటుకత్తినిఁదెత్తునో చూపుఁడీ.

లక్ష్మీ:— మంచిది చూచెద. నీవు భామినిపైఁ బడుటెటులనో చూపుము.

విలాస:— మంచిది. నేను భామీ నీమందిరంబునఁ జొచ్చితినని తెలిసికొనుము. నేను వానిని భయపెట్టు మాటలాడిన క్షణముననే మీరుకత్తినిదూయుఁడి. "ఓపిల్లా! అన్ని సొమ్ములను విచ్చియిచ్చుటఁబెట్టుము. కాదేని ప్రాణాంత్యమేను" ఈ మాటలాడెదను. కత్తినటులెత్తెదను. [ఎత్తును]

లక్ష్మీ:— (కంపించుచు) సకలాభరణములనిచ్చెద. నాప్రాణముఁదీయకు. అన్నినగలను దీసికొనుము దేహము మీదివికూడదీసికొనుము. పేటికసైతము తీసికొనుము.

విలాస:— ఏమండీ! మీరటులేల చేసెదరు? మీరునాపైఁబడి నను గత్తిచేఁబొడిచినరీతిఁజేయుఁడీ.

లక్ష్మీ:— నేను దానిని మఱచితిని. మీరు నిండుభీకరముగఁ బలికెదరు కావున నాకటుభయమాయెను అదిగాక మీరుత్తరదేశభాషలో మాటలాడకున్న మీరు చోరులు నేనునెమలియని తెలియుచుండలేదు. ఇఁక మీరుత్తరదేశము మాటలాడితిరేని మీ సమాచారము తెలియవచ్చును. [విలాసధరుఁడదేరీతిగఁ బైవాక్యము పలుకును. లక్ష్మీధరుఁడు వడఁకుచు మోకాళ్లపైఁ గూర్చుండి సొమ్ములపెట్టెను ముందఱఁబెట్టి దేహముపై సొమ్ములు తీయుచుఁ బూర్వమురీతిగఁ బ్రార్థించును.]

విలాస:— ఇదియేమి లక్ష్మీధరగారూ! ఏమండీ మీరు శూరులు వీరులుననునది మఱవకుఁడీ.

లక్ష్మీ:— మంచివేళలోనటంకమాయెను. ముందీతప్పుఁ జేయను. ఇదిగో మీరాసమయమున నుత్తరదేశభాషయేమియునాడకుఁడి. ఆభాషనన్ను నిండుగభయపెట్టుచున్నది. భామిని సరస నారీతిగఁ గుక్కలబలెనఱవకుఁడి. ఆఁడువారిబలె మృదువుగఁ బలుకుఁడి. "పిల్లా! సొమ్ములు విచ్చియిమ్ము. కాదేని ప్రాణాంత్యము" అని పలుకుము.

విలాస:— భామిని మీ భవిష్యత్పత్నియని యిప్పటినుండియు, దానినింత మెత్తతనమునఁ జూచుచున్నారు. నేను దొంగలనెనఱచినపు డది బెదరినచో మీకేమి?

లక్ష్మీ:— అదియెప్పటికైనను నాసొమ్మేకదా; కావుననీవు మృదువుగమాటలాడుము. "పిల్లా, సొమ్ములు విచ్చియిమ్ము కాదేని ప్రాణాంత్యము", అనినచో నేనెటుగర్జించుచు నీ దేహముపై. వేగమున వత్తునో యది చూడుము. అదిగాక నీ తరవారి నాకుఁబొందదు. నీవేతీసికొనుము. నా శిబిరమునకురమ్ము. అచట నాకుఁ బట్టినకత్తినిఁ జక్కఁజేయుదము. అపుడు నావిక్రమమెంతోగనియెదవు.

విలాస:— పద. నీ శిబిరమునకుఁ బోవుదము. అచట నీకుఁ జక్కఁగ నేర్పెదను. (వెళ్లుచుందురు.) (స్వగతము) శ్రీమంతులమర్యాదను గాపాడుటకై యీవిటకాని దన్ని మదిరినశూరునిఁ జేయఁ జూడవలెను.

(నిష్క్రమము)

ద్వితీయరంగము.

కుసుమపురిని రోపవనము. ధైర్యధర శీలధరులు.

ధైర్యధర:— శీలధరా! దీనినిఁ గనుము. నేను వచ్చినకొన్ని దినములనుండి చూచుచున్నాను. ఈ యింటిలో మఱల జనులు వచ్చిచేరినారని తోఁచుచున్నది.

శీలధర:— మీకయిన విజయకారణంబున శత్రువులవని యేమియు సాగకయున్నది. ఈలోకుల మనములందుఁ గూర్చున్నది. యుద్ధసమయములోనుండిన శాత్రవభీతిచే పిల్లలు [illegible] వదలిపోయిన జనులు మఱలఁ దిరిగి రా సాగినారు.

ధైర్య:— అవసరపడి యిటు వచ్చుచున్నారు. అవసరపడ నేల? నానుండి కలిగినదిదే యాత్మప్రీతము. లగ్నవ్యసనుఁడనై కొంతకాలము నేనుండ సైన్యవ్యవస్థ యింపుక చెడినది. అక్కారణమున శత్రువులకు సమయము దొరకెను. కాని నేను వెంట నేరాకయుండినచో నీ చోరుల బాధ యధికమగుచుండెను. నేనిప్పుడే యెనిమిది దినములుగ నెటుదిట్టమగు కట్టుబాటొనరించితినో యటులనే మఱియుఁ గొన్ని దినంబులుండిన యెడలఁ జోరుల బాధ పొత్తిగ నిలిచిపోవును.

శీలధర:— ఆ చోరుల నాశనము చాలినంత యైయుండెను. నిన్న మొన్నటినుండియు వారు పునః తలయెత్తిరి. కారణమేమన మేఘములు చంద్రునిఁ గప్పివేసిన కారణమున రెండుదినములుగఁ జీఁకటి బలము వారికి సాహాయ్యపడినది.

ధైర్యధర:— నేఁడు సైతము మేఘములు వ్యాపించినందునఁ జంద్రుఁడు భయపడినట్టు తోఁచెను.

శీలధర:— వానినిఁ జూడుము. ఆ కాలమేఘము నాలుగు దిక్కులు వ్యాపించుచు వచ్చినవి.

ధైర్యధర:— దొంగలచేతఁ జిక్కిన మనుజుఁడు దీనముద్రను ధరించి యితరుల సాహాయ్యమెటు చూచుచుండునో, యారీతిగఁ జంద్రుఁడు దీనత చేనిపుడు నాదిక్కునఁ జూడసాగెను.

శీలధర:— నిజము చంద్రుఁడిపుడు దీనత్వమందినాఁడు. చంద్రా! ఇంతటి దీనతచే మాదిక్కున నేల చూచెదవు. ఆ మేఘములనుండి నిన్ను మేమెటు రక్షింపఁగలము?

ధైర్య:— మేఘము లెటు పైపైనెక్కి వచ్చుచున్నవియో యటులనే యీ చంద్రుఁడు పొత్తిగ భయపడుచున్నవాఁడు. చూడుమెటు వాని మోము తెల్లఁబాఱినది. (భామిని వనములో వచ్చును) శీలధరా! ఇదియెవరు? చూచితివా? ఇదియెవరు?

చ, జలధర చోరులాగి తనచంద్రిక సంపదఁ గొల్లఁ గొట్టఁగాఁ
గలరని భీతిచే జలజ కాండములన్ శశిదాఁచె దానినిన్
జలము చముల్ సరోవమున సర్వదిశల్గని వేసరిల్లి భూ
వలయము వీడుచున్ గుముద బాంధవుపైఁబడె భీకరమ్ముగన్,

శీలధ:— ఇది రేయెవరుండును? ఎవరికిఁ జేరినదియో? ఇంతటి రాత్రిలో వనమున నొంటరిగ నేల సంచరించు చున్నదియో? ఈ విషయము విచారింపఁ దగినదిగనున్నది. శాత్రవచోరు లంధకారమున నే సంచరించు చుందురు. అదిదీనికిఁ దెలియదేమో?

శీలధర:— ఏల తెలియక యుండును? "జాగ్రత్తగ నుండుఁడి" యనెడి యాజ్ఞ సర్వులెఱుంగుదురు.

ధైర్యధ:— తెలిసియును ధైర్యమున సంచరించు చున్నది. మన స్త్రీలిటు ధైర్యమున నుంటఁజూచి శాత్రవ చోరులాశ్చర్య పడుదురు కాదా?

శీలధర:— ధైర్యకారణమున నిటువనములో సంచరించు చున్నదియని పల్కుట కంటెను నీపరాక్రమముపై విశ్వాసముంచిన యీఁడువారైనను శాత్రవభీతి లేనివారయి యున్నవారని పలికినచో యుక్తియుక్తముగ నుండును.

ధైర్యధ:— శాత్రవభీతి దీనికి లేక యున్నను, నీమేఘభీతి యయినను నుండవలెనుగదా? దీనిలక్ష్యము మేఘములకైన లేని కారణంబునఁగదా వనములో నిలిచినది. శీలధరా! పద, దానిసరసకుఁ బోవుదము. ఇది యెవరు? ఎవరిది? వనములో నేల నిలిచెను! ఈ విషయములన్నియును విచారించికొని వచ్చెదము. (సమీపించి) శీలధరా! విచారింపుము సర్వమును విచారింపుము.

శీలధర:— అమ్మా! మా సేనకెల్లముఖ్య సేనాధిపతియగు ధైర్యధరుఁడు మిమ్ము విచారింపుమన్నాఁడు. మీరెవరు? ఎవరివారు? ఇప్పటికేల వచ్చితిరి? శాత్రవభీతి మీమనమునఁ దా? తుదకు వానకుఁ దడియుదుమను భీతియైనను లేదా? మీయింటిలో మఱియెవరున్నవారు?

ధైర్యధ:— శీలధరా! ఒకమాటూరి యెన్ని ప్రశ్నలడిగితివి? చోరులయొక్కయు మేఘముయొక్కయు భీతి యేమెమన మంటనిరీతిగ నున్నది. దానికిఁ జేరి కాకగనీ ప్రశ్నల దెబ్బలేల? (భామినితో) భయపడఁ గారణము లేదు. స్వేచ్ఛగ నీవిచారమును దెలుపుము.

భామిని:— మహారాజా! కొంతకాలమునకు మున్ను వానభయముండెను మీరిచటికి వచ్చినపిదప నామేఘములు సైతము మఱలి పోవుచున్నవి. సర్వసేనాధిపతియగు ధైర్యధరుఁ డిచటనుండఁ జోరులభీతి యెవరికిఁ దవులును? మిగత చోరులభీతి లవలేశమైనను నామనమును స్పర్శింపదు. నాయింటిలో నొకకడ్డి పుడకయైనను జోరులకుఁ జిక్కనది లేదు.

ధనరహితనైన నామన
మునఁ జోరుల భీతి యెటుల మూడును? గ్రహాణం
బునకున్ సూర్యేందులు భీ
తిని రుచి చెడనంటి శమ్యదీపము చెడునే.

ధైర్యధర:— ఇదియంతయును నిజమే. నీ పేరు? ఎవరిదానవు? నీపేరేమి?

భామిని:— నా పేరు వనమాలయనిరి యందరు. నా చెల్లెలు పేరు పుష్పమాల. మాతండ్రితోఁ గూడ మేము మువ్వర మీరెట్టింటిలో నుందుము. యుద్ధసమయమున మేమిచటికి దూరముగ నుంటిమి. ఆయిన మాయుదరపోషణమునకై నేనిచ్చటనుండి కావలసిన దిగుమతులకు కార్యములను సిద్ధితప్పమాకుఁ గడుపు నించికొను వేళ మార్గము లేనందునను నింతటి త్వరితముగ నిటు వచ్చితిని.

ధైర్యధర:---వనమాలా! దుష్టలోకధనము కాదు. నీవును నీచెల్లెలును మీతండ్రికి గొప్పధనము. అటులఁ దెలిసికొనుము. అట్టిధనము చేతికి దొరకకున్నచో శత్రువులును దాని నపహరింపఁజూచెదరు. మిత్రులును దానినపహరింపఁజూతురు.

భామిని:--శత్రువులనుగుఱించిన దండో రానినపిదప నట్టిభీతిమా నాయన్న కుండగాలి జాగ్రత్తగనుండుఁడని మాకనతేఁడు చెప్పియుండెను. దినసాంత్యమువఱకు మా నాయన్న వనములోఁ బనిఁ జేయుచుండును. నాపునహెచ్చరికఁగఁ గాచియుండుపనిమాయందే యున్నది. పుష్పమాలగాఢనిద్రలోనున్నది. నాకునునిద్రపట్టునను భయమునఁ దోఁటలోఁ దిరుగుచుంటిని. అంతలో మీరు వచ్చితిరి.

శీలధర --- మీరు కావలి గాచుపనిసేయుచున్నారా యేమి?

భామిని.---నిజము. అటులనుటకు సేయభ్యంతరములేదు.

ధైర్యధర:-- శీలధరా! కావలిపని వారిపైఁ బెట్టుట సరికాదు. ఇదియేనా నీ జాగ్రత?

శీలధర:---. నేను కావలి పనిమిడివచ్చి కూఁతవట్టుగూరమున నిలిచియుంటిని. అనఁగాఁ గావలితిరుగుపనికిఁ గారణమేమియుఁగనపడ లేదు. అమ్మా మీరు క్షేమముగఁబోయి నిద్రింపుఁడి. మీ కేభయమును లేదు.

భామిని ---నేనుకొంచెము కావలిపనిపైనుండినచో మీ కేమిచెడుగు?

ధైర్యధర.--- శ్లో. శ్లో.

కం. యువతి ధర్మము కానది
బహరపు దుఃఖంబు సైఁచుపని సేనకగున్
బువ్వుఁబోండ్లకు నకార్యము
లవలేశంబైన నిడఁగ లగ్గగు. నెటులన్.

భామిని:—అదియేమియు లేదు. మాయూఁడువారిపై నట్టిప్రసంగము రాదు. నేనింతవఱకు రణభూమికి దూరముగ నుండిన కారణంబున నాకు నటుల నేతోఁచుచుండెను. ఈప్రదేశము సమీపించిన తోడనె భయముగ నుండ గాస్లపడఁకు చుండెను. ఇఁకఁగొన్ని దినంబులుండినచో నాకుభయముదోఁపకయుండును.

ధైర్య:— వనమాలా: నీవిద్ధారణమటు లుండినచోఁ గావలియుండుము. పిదప నీవింటిలోపలఁబోయి జాగ్రత్తగ నుండవలెనని ఇదియుచితమని దోఁచుచున్నది. భామా: శీలధరా: క్షత్రశిబిరములలో నీ వెంత భద్రముగ నున్నవాఁడవో నేను ఎఱిఁగి .... దావలసినదిగ నున్నది. నేనును తప్పుచున్నాను. అవశ్యకము పడినచో గట్టిగ నఱవక యుండవలదు. కావలి యుండుస్థలము కూఁతవట్టు దూరములో నే యుండున్నది.

భామిని:—బహుశాయగత్యము పడదు.

ధైర్యధ:— దైవమటులనే చేయుచుఁగాత. శీలధరా: వెళ్లుము, (వెళ్లుదు) ఇచటనీవొనరించిన యేరాటు బాగుగ లేదు, ఆవిన మాలపైనఁ గావలిజరుపుచుట పనిగాదు.

శీలధర:— (స్వగత) కాపలి సంబంధములో సేనాపతియొక్క కల్పన, వనమాలినిఁ జూచినప్పటినుండి మాఱినట్లు తోఁచుచున్నది.

ధైర్యధర:— వానినిఁ జూచుము. ఇఁకను గృహములోనికి వెళ్ళకయున్నది. కాపలి కాచుచు నిలిచినది.

శీలధర:— తమరు పరీక్షింపఁదగిన శిబిరములింకను ననేకములున్నవి. ఇతరదిక్కునకుఁ ద్వరలో వెళ్ళుదము.

ధైర్యధర:— చూచుచున్నది యటుఁ నేనిలిచినది. ఇంటిలోనికిఁ బోక్షనిచెప్పవలెనని నాకుఁదోఁచుచున్నది. కాపలిలోనింకను నిలిచినది.

శీలధర:— మహారాజా: నేనుస్పష్టముగాఁ జెలిపెదను. ఇఁకను పరీక్షింపఁదగినపని చాలగనున్నది. సర్వకార్యములు ముగిసిన పిదప మఱల నిచటికి వత్తము.

ధైర్యధర:— అటుకాదు. అదియుఁ బులనే నిలిచియున్నది చూడుము.

శీలధర:— మహారాజా: ఈ వనమాలియుండు స్థలము కాపలిఁగాచుచుండఁ, జోరులు దానియుద్యానగృహముఁ గొట్టుటకు మాఱుగ, నవిమ్రాశము మీ మనసును దొంగిలించెను. ఈవార్త నేనలో సంతసించును.

ధైర్యధర:— ఛీ. ఛీ. ఇదియేనీ నూతనకల్పన, సేనాగ్రణియొక్క లోపమును మూసిపెట్టుటకై యీ కల్పన యనితోఁచెదు. పదపోవుదము. పద.

(పోవుచుఁ దిరిగిచూచి) ఛమిని, ఇఁకను నాస్త్రీయుఁపుచట నేనిలిచినది. (స్వగ) పీఁడిప్పుడు నాదిక్కునఁ జూడకయున్నవాఁడు, ఇఁకనునది యచట నేనిలిచినది. నాదిక్కునసే పైనఁ పైనఁ జూచుచున్నది.

ఉ, ఈవనమోహనాంగి చపలేక్షణ తీక్ష్ణము దేమి పల్క, నా
హృదయముల్ హరించె ననుమానము లేక, భయంకరారులున్
గాసని నామనంబెటులగాంచెనొ యీ వనమాలి, నే నెటుల్
హృదయరాహితుఁడనయి మానవకోటిఁ జరింతు వెక్కసై.

(ధైర్యధరశీలధరులు వెళ్లుదురు.)

భామిని:— (స్వగతము) నే నేలయొక్క స్థలమున స్తబ్ధనయి నిలిచితిని? వానినిఁజూచితిని. వాని కనుఁగవ కనుకట్టు ... నేనీస్థలమునుండి చలింపఁజాలను. అదెకను. అదెకనుము. ఎంతదూరము పోయినను పునః పునః తిరుగుచూచుచున్నవి. అయిన నే నెందుకు వానినిఁబలుమాఱు చూచుచున్నాను. వాఁడు చూచుచున్నాఁడు కావున నేనును జూచుచున్నాను. కాదేని నేనేల వానిదిక్కుఁజూడనిచ్ఛయింతును? నాయన్నగారును సోదరియును వందఱును నాచూపును జూచి ద్రవ్యదృష్టియని యనుచుండిరో యేమో యి· నాదృష్టి దానినుండి మారెనేల? ద్రవ్యము దిక్కునకే నాదృష్టి యీడ్చుచుండినది. అదే నాకిపుడు ధైర్యధరునిదిక్కునకు నొక్కరీతిగఁ బఱుగిడుచున్నది. ఇది చిత్రము కదా యేమి? చిత్రమైనను నేమి?

గీ. ధనదసమధనమగుఁగాదె ధైర్యధరుని
ధీరతఁగన నమ్రత దీనయగును
ధరణి నవనిధులొక్కటైదాల్చుఁ జ్ఞ
ద్రవ్యమెంతటిదగు శౌర్యధనము ప్రభా

చోరునివేషమును ధరించి విలాసధరుఁడొకప్రక్కన వచ్చును మఱియొక ప్రక్కనుండి లక్ష్మీధరుఁడు పిచ్చుకత్తిఁ బట్టికొనివచ్చును)

లక్ష్మీధర.—(పడుకుచు స్వగతము) పిఁడిగడ్డమును గట్టికొనినందున వాని వేషము చిత్రముగ నున్నది. వీఁడు నిజముగ దొంగవాఁడు కాఁడుగదా? అటులుండిన పొరపాటు చక్కఁబడదు. ప్రథమమున నేను విచారించి తెలిసికొనవలెను (ప్రకాశ) ఏమండీ మీరు నిజముగ దొంగలా? దొంగవేషమును ధరించినారా?

విలాస:—ఒకయక్షరము గట్టిగనంటివో ప్రాణాంత్యమే యగును. ఈపిల్లఁజూపి దాని.మీఁద నగ సొమ్ము లిచ్చునటుల చేయవలెను.

(భామిని భీతిల్లియటులనే నిలిచియుండును. విలాసధరుఁడు లక్ష్మీధరునకుఁ సన్న చేయును లక్ష్మీధరుఁడు పడుకుచునిలిచియుండును. ఇంతలోనె నిజముగ దొంగలువచ్చుచున్నారు)

1. దొంగ:—భళిరా. భళిరా. మంచిమృగమును వెదకితిమి. ఇది యేటికి వేళ నఱచును. నోటిలోబంతి పెట్టుఁడి.

2. దొంగ.—దాసకిభయపడియూరయేమి నీవుస్తబ్ధుఁడవై నిలిచినావు? వానిపని మొదటఁబట్టింపవలెను.

3. దొంగ:—ఒరే! సొమ్ములెన్ని ధరించినాఁడు?

5. దొంగ:— నూరారువ్వరు స్త్రీలను కొల్లగొట్టినను నిన్నిసొమ్ములు దొరకవు. ఈవిధవదేహమున నెన్ని యున్నవియో?

లక్ష్మీధర:—నూరార్లేంత. నా గ్రామములోని సకలస్త్రీలకునయి మిగులునన్నినగలు నా యొక్కని వద్దనే యున్నవి.

1-దొంగ:—(దొంగలిరువురనిఁజూచి) మీరీ యిరువురినిఁ బట్టుఁడి. నేనాపిల్ల దానివద్ద నేమియున్నదియో శోధించెద.

లక్ష్మీధ:— ఏమండీ విలాసధరగారూ! విలాసధరుగారూ! మీరు నిజముగ దొంగలు. ఇపుడు నాగతి యేమి? ఈ కత్తిఁ దీసికొనుము. నారక్షణకు నెవ్వరైనను బయిగిడిరండు. (కత్తిపాఱ వేయును)

1-దొంగ:—విలాసధరుఁడెవఁడు? వాఁడు మావారిలో నెవఁడును లేఁడు. వానిని మొదటఁ బట్టికొనుఁడి. (విలాసధరునిఁ బట్టికొందురు. ఇగ్గి యీడ్చుటలో వానిగడ్డము పడిపోవును. మిగత యిరువురు లక్ష్మీధరునిఁ బట్టుదురు. అచటఁ బడిన కత్తినిఁదీసి చేతనిడికొని భామినివాకిలి వద్ద నిలిచియుండును.

విలాస:— (స్వగతము) బుద్ధిలేనిమిత్రుఁడు ప్రాణముదీయును

భామిని:— కుసుమా! వినోదా! లెండి. హెచ్చరిక. వెనుకటివాకిలినుండి పరుగిడి కావలివాండ్రను పిలువుఁడి. దొంగలు పడినారనుఁడి. కుసుమా లెమ్మా. పరుగిడుము. (ఇరువురుదొంగలు విచ్చుకత్తులతో భామినియెదుట నిలుతురు.)

1-దొంగ:-- ఒకమాట చూడుము. ఇంతవఱకుఁ బడసితిమి. ఈ ఖడ్గమునకు బలియియ్యవలసివచ్చును.

భామిని:— నా చేతికత్తిచే మీలోఁ గొండొకని బలియిచ్చినపిదప మీ కత్తికి నేను బలియగుదును. కుసుమా! వినోదా! (యీ శబ్దములు గట్టిగఁబలుకును) (పనివాండ్లారా! కావలివారా! పరుగిడరండి పరుగిడుఁడి. చోరులు మాతోఁటలోఁ జొచ్చినారు. పరుగిడిరండి. పరుగిడరండి.) (వినోదుఁడు వచ్చును.)

వినోద:— (తనజుట్టుఁ జేనే పట్టుకొని) ఆహా! పరుగిడుఁడీ మాయింటిలో దొంగలుపడినారు. నా శిఖను బట్టి నన్నీడ్చుచున్నారు. పరుగిడుఁడి. పరుగిడుఁడి. ఎవరయినను నన్ను విడిపింపుఁడి.

(వెళ్లును.)

1-దొంగ:-- ఇదె చూడుము. ఇపుడు నీకిక సాహాయ్యము వచ్చులాగుననున్నది. మీరు వారిరువురిని నోరి చెట్టునకుఁ గట్టుఁడి. మేమిరువురము దీనిని మాఖడ్గముల నడుమ నుంచుకొనియుందుము. నాతిఁ జెట్టునకుఁ గట్టుఁడి. వారి శరీరాభరణముల భారము దింపుఁడి. సాహాయ్యము రాకమున్నె యెన్నినగలైనను దీసికొనఁజూడుఁడి. (లక్ష్మీశ్వర విలాసవరులను చెట్టునకుఁగట్టి వారి సొమ్ములు గుంజివేయుదురు.)

3-దొంగ:-- ఏమీ శ్రీమంతులు సుఖములసొక్కి సోమరిపోతులయినారు. సొమ్ములువిచ్చను సాహాయ్యపడినచో వారి చేతులు నొచ్చునేమో?

4-దొంగ:-- ఆఁడువారుగ నుండినయెడల వారికి శ్రమయిచ్చుచుండలేదు. ఈ దుర్మార్గులు తమచే సొమ్ములువిప్పి యియ్యరిమ్మా.

లక్ష్మీశ్వ:— కొట్టవలదు నే నెప్పుడు నా భామిని బలె నడ్డగించువాఁడను గాను. నన్నేల యీలాగు కొట్టెదవు? ఆభరణములన్నియును గొమ్ము.

1-దొంగ:-- అన్ని సొమ్ములు నొక్కచోట రాశిగఁగూర్పుము.

2-దొంగ:-- నేఁడు మాకు మంచిముహూర్తము దొరకెను. సూదుపెట్టెలు విఱుగఁగొట్టినను నింతటి ద్రవ్యము చిక్కుచుండలేదు. అంతయు నొక్కతూరిగ వచ్చెను.

4-దొంగ:-- అంతయగాక భారవాహకుల భారము తక్కువాయెను.

3-దొంగ:-- (అన్నినగలనుజేర్చి) అచట నచట నిండిన సంపదయంతయును నొకచోటఁగూర్చి పరాక్రమవంతుఁడు తన నరసకు నీడ్చుకొనిపోయి శ్రీమంతుఁడగును. పిదపఁ బరమేశ్వరుఁడు సృజించిన యిట్టి మంచిగాడిద శ్రీమంతుని పుత్రుఁడయి దానినందును.

భామిని:— ఓరీ! మీరునిలువుఁడి నిలువుఁడి. ఈ తోఁటలోనున్న యింటిలో దొంగతనముఁ జేయవచ్చినారా?

దొంగ:— అఱవుము. చేతనైనంతవఱకు నఱకుము. మాపనిముగియ వచ్చినది. ఏమో కాలి చప్పుడి యగుచున్నది! సాహాయ్యము వచ్చినాయేమి? మేమును బఱుగిడుదుము.

(ఒకదిక్కు శీలధరుఁడు రెండవదిక్కు ధైర్యధరుఁడును వత్తురు)

ధైర్యధ:— ఇపుడెనటికిఁ బఱుఁగిడుదురు? ఈకత్తి మీరక్తపానమొనరించిన పిదప మీయెముకలితోఁ టలోనుండి వెలికిఁబాఱ వేయుదును.

(అందఱు యుద్ధమొనర్తురు.) వనమాలా! వలదు. వలదు. యుద్ధశ్రమనీకు నేనిడినరాడల మాచేతిలోని ఖడ్గమేల? (యుద్ధమొనర్చుచుండ గావలివారందఱును వత్తురు, దొంగలను బిడిరెట్టలు గట్టుదురు)

ధైర్యధ:-- శీలధరా! ఈదొంగలను నీవుదీసికొని వెళ్లిచెఱలోనుంపుము.

(శీలధరుఁడు చోరులను దీసికొని పోవును.)

లక్ష్మీ:— ఈపిటికి వీరులనీడ్చి కొనిపొండి. ఈదుష్టుల కెంతగర్వము. విలాసధరుగారూ! తమభవిష్యత్తు, ధైర్యధరుఁడు నిశ్చయపఱచెను.

ధైర్యధ:-- ఎవరు? విలాసధరగారో! ఎవరు? లక్ష్మీధరుగారో? ఈదొంగలుమిమ్ము బంధించిరియా? ఇప్పటికి మాసేనలో మిముఁ బోలువారున్నారనికదా దొంగలకు ననుకూలము దొరకుచున్నది. వనమాలా! వీరుగొప్ప గృహస్థులుగనున్నవారు. లక్ష్మీపుత్రులని పేరుపొందినారు. వీరిని జాగ్రత్తగ వారి శిబిరంబులకుఁ బంపవలెను. వారినిఁ జక్కఁగ విడిచిరాను కావలిగాండ్రను బిలిచికొని వచ్చెద. అదివఱకు నీవు వీరిపై జాగ్రత్తగ నుండుము.

(వెళ్లును)

భామిని:— లక్ష్మీధరుగారు! విలాసధరగారూ! మీరును దొంగతనమును జేయను నాయింటికి వచ్చితిరియా? ఉండుఁడు. ఇదిధైర్యధరునకుఁ దెలియదు.

లక్ష్మీ:— అదియెటుల వానికిఁదెలియును? మేమిరువురునుఁగూడి యీయుపాయము పన్నితిమి. వానికిదియెటుల దెలియును?

భామిని:— మీయుక్తి ధైర్యధరునకు నేఁదెలుపఁగూడదనిదియని మీయిచ్చకాఁబోలు.

లక్ష్మీ:— నిజము. అదే మాయిచ్ఛ.

భామిని:— అయిన మీరు నా సాహాయ్యమునకునై వచ్చియుండ దొంగలుమిముఁ బట్టిబంధించిరని:-

విలాస:— అటుల ధైర్యధరుఁడు తెలిసికొనులాగు చేయుము. మేము దోవలోఁ దిరుగుచుండ, దొంగలు కష్టపెట్టి యాకస్మికముగ మమ్మునిశ్శస్త్రులనొనర్చిరి. మఱియునిచటికిఁ దెచ్చికట్టిరి. ఉపాయములేక పోయినందున నీదుర్దశ వాటిల్లెను. ధైర్యధరుఁ డీరీతిఁదెలిసికొను లాగునఁజేయవలెను. భామినీ! నీయక్క నాభార్య కావున, దానిసంసారనాశనము జేయుట నాచేలోనున్నది. ఇదిమఱువకు. నేనెటు చెప్పితినో యటులనే ధైర్యధరుఁడు తెలిసికొనఁ జేయవలెను. లేనియెడల—

భామిని:—నీ యట్టి బిదరికంపులకు నేను భిక్షమిడు దాననుగాను. నీదిగాని మఱి యెవరి దుర్వ్యాదగాని తీయుట నాయిష్టముకాదు. అకారణమున నీవు చెప్పిన ప్రకారము ధైర్యధరునకుఁ దెలిపెదను. నేను భామినియని వానికిఁ దెలియనీయకుఁడి. నాయిప్పటి పేరు వనమాలి. ఇది మనమున నుంపుము.

విలాస:— సమ్మతి. నాకది సమ్మతి.

లక్ష్మి:— ఈ యేర్పాటు చక్కఁగ నున్నది.

భామిని:—ఏర్పాటేమి? అందుల కొడంబడి కలేమి?

లక్ష్మి:— కాదు. తప్పు. తప్పు. నీదాసులము మేము. ఈ బంధమునుండి మమ్మును దప్పింపుము.

లక్ష్మి:— చ. " శరణని వేఁడువాఁడనిను సారసలోచన, నమ్ము గ్రోవవే

" త్వరితముగా! నుతించెద సదానిను, నేఁకురీతిఁగొల్చెదన్

భామి:— " నరవరవీరు, ధైర్యధరునమ్రత వేఁడుము బంధముక్తికై

లక్ష్మి:— " చరణములంటి వేఁడెదను సంకటముల్ తొలఁగింపుమా సతీ.

భామిని:— అటు చూడుము. ధైర్యధరుఁడు వచ్చుచున్నాడు. వానికి విన్నవించికొనుము. అట్లైన నీ సొమ్ములన్నియు నేమియుఁ బోవు. మఱల నీ మర్యాదకు లోపము రాదు.

విలాస:—వలదు. ఇప్పుడేమముఁ బోనిమ్ము. వానికి నీ వెటు తెలుపదలఁచితో యటు తెలుపుము. మా మర్యాద కాపాడుము లక్ష్మీధరా వెళ్లుము. ధైర్యధరుఁడు రాకమున్నే మీ ముఖమున, మసి పూసికొని వెళ్లుఁడి. నావెంటరండు.

లక్ష్మి:—అయిన నా సొమ్ములు నేన విడిచికొనిపోనగునా?

భామిని:—ధైర్యధరుఁడు వచ్చిన పిదప వాని యానతినంది పొండి.

విలాస:—వెళ్లండీ. నగలవిషయమేమి పెట్టికొని కూర్చున్నారు?

లక్ష్మి:— నిలువుఁడి. ఇంచుక నిలువుఁడి. ధైర్యధరుఁడు రానిండు వానికిఁ గేలుమోడ్చెద. కాళ్లుపట్టికొనియెద. శరణని వేఁడి సొమ్ములనిప్పించికొనియెద.

విలాస:— వెళ్లండీ. కాళ్లేల పట్టికొనెదరు? సొమ్ములనేల యడిగెదరు? సేనాధిపతినుండి యా సొమ్ములు మీకు వచ్చునని తలంచితిరియా?

లక్ష్మీధర:—కంకణములు ధరించిన చేతులతోఁ గాళ్లుపట్టుకొనినయెడల, ధైర్యధరుఁడు గాని, యితర సేనాపతిగాని, దయ్యముగాని దయనుబూనదురు. ఏమండీ! మముఁబోలువారి శ్రీమంతత్వము స్త్రీలబలె సొమ్ములు ధరించి చూపుదుము. ధైర్యధరునంతటి శూరులు దయాభరణము దేహముపై వేసికొని యంతటను దాని ప్రదర్శనముఁ జేయుటయ గొప్పతనమని తలఁచుచుందురు. అడిగికొనిన దేవుఁడును భక్తుల పైదయఁజూపును. అనఁగా నేను వాని కాళ్లపైఁబడి నా సొమ్ములు.

విలాస:—వెళ్లండీ: ఇంతటి యవమానము చాలదా? యేమి? వెళ్లుఁడి మూకిబలె నావెంట. (లక్ష్మీధరుని యీడ్చుకొనిపోవును.)

భామిని.— ఈ లక్ష్మీధరునకు ద్రవ్యము దప్పమఱియేమియుఁ గనఁబడదు. నాకునటులనే యగపడు చుండలేదా? నేఁడు నాలోచనములకు ధైర్యధరుఁడంజనము వేయఁగా నాకన్నులు నిర్మలిన ములయ్యెను. లక్ష్మీధరుఁడనిసరీతిగ దైవము భక్తులకు నిచ్చితీసికొనుటకునై యెంతదయఁ జూపుచున్నాఁడు! దయయుఁ బ్రేమయు నతని వస్తువులయి వెలయుచుండును. లేనియెడల నేఁటి వఱకు భామినీ నీ ప్రేమకు వెలయిడనక్కరమైనలక్షలయి ప్రఖ్యాతికెక్కియుండెను కదా! ఇన్ని దినములు ప్రేమకుఁ గలవెల నేను గుర్తించియుండ లేదు కదా? బాజారువస్తువుల కెటు వెలకట్టుదురో యటులనే నా ప్రేమకు నైతె మిన్ని దినములు వెలఁగట్టుచుంటిరి. రిక్తప్రేమయు రిక్తదయయు నెవరును నిచ్చితీసికొనఁజాలరుగదా? కారణమేమన, దయయుఁ బ్రేమయు శాశ్వత సుఖాలవాలముగనుండును. వానియందే యానందము నిండియుండును. ప్రేమ యుండు తావున లోభమునకు నెట్టియాస్పదమును గలుగఁగూడదు.

చం. నిజమగు ప్రేమ, లోభగుణనిష్ఠురమైనది కాదు, భానుఁడ
కృజముగఁ దప్తుఁడైన, జనకాండమునుక్ జలజాతజాతముక్
నిజగుణమైన ప్రేమను, బునీతులఁ జేయును గాదె? యట్టులే,
భజనయొనర్పఁగల్గుఁగద బంధురప్రేమ, పదార్థకల్పకమ్.

(ధైర్యధరుఁడు వచ్చును.)

ధైర్యధ:— విలాసధర లక్ష్మీధరులు వెళ్లిపోయి రాలేమి? ఈ కావలివాండ్రను రిక్తగఁ బిలిచికొనివచ్చితిని. [వారితో] వెళ్లుఁడు మీపనికి. నాకు నాకుగానేల నిలువఁబడిరి? నేను వారినించుక విచారింప వలసినదిగనుండెను. ఈ శిబిరస్థలములందు వారెవరయ్యుండ్డునంది రాత్రులు దిరుగుచుండిరి? రాత్రి వేళఁ గావలికిఁ గాను నేను వారిని నేమింపలేదు. వారెటులిట్లు వచ్చిరి? వనమాలా! నా మనమునందొక సంశయము కున్నది. నిన్ను నేనొక ప్రశ్న యడుగనున్నాను. నిజమగు నుత్తరముఁ జెప్పెదవా?

భామిని:— విచారింపఁదగిన ప్రశ్న యేది?

ధైర్యధ:— (స్వగతము) నాకు గొప్ప సంశయము కలిగెను. ఈ శ్రీమంతులు రణమైదానములో నైతమీ రీతిగ నలంకరించుకొని వచ్చుచుందురు. అందులోనేమియు నసంభవము లేదు. అందుకుగాను ప్రలిరియొకనిని శిక్షించినాను. అయినను వనమాలికి నీ మాటలు తెలియునని నేఁదలఁచి యుండలేదు.

భామిని:— [స్వగతము] నేను భామినియని వీఁడు గుర్తింపలేదు [ప్రకాశము] విచారమేల చేయు చున్నారు. ఆ ప్రశ్న నడుగవచ్చును.

ధైర్యధర:—[స్వగత] దీనికిని వారికిని సుఖసంబంధవిషయమేమి యున్నట్టు లేదు. అటులుండినయెడల నామనము దీనిపై సంతగనీడ్చుచుండ లేదు. (ప్రకాశ) ప్రశ్న యననిదియేను. వారిచటఁ జోరుల బలె బంధింపఁబడిరెటుల?

భామిని:— చోరులు వారినిచటకి మోసికొనివచ్చిరి. విలాసధరుని చేతిలోఁ గత్తియుండలేదు. లక్ష్మీధరుని

చేత నుండెను. అది క్రిందఁ బడెను. నే దానినెత్తికొంటిని. ఇది యొకవాసికత్తి. దీనిపిడిపై విలాసధరుని నామమున్నది.

ధైర్యధః— నీవు వారి నెఱుఁగుదువా?

భామినిః—ఎఱుఁగుదును. వారుమాత్రము వనమాలి నేనని తెలియరు.

ధైర్యధః—(స్వగ) నాదివ్యర్థ సంశయము.

భామినిః—(స్వగ) నే భామినియను సంశయము వీరిమనమునఁ బుట్టినది కాదు.

ధైర్యధః— విలాస ధరునిగుఱ్ఱు నీకెచట కలిగెను?

భామినిః—మాతోఁట వారి యినాము భూమిలోనిది.

ధైర్యధః— ఈరాత్రిలో వారిచటికి నేలవచ్చి యుందురని నీవుతలఁచితివి?

భామినిః—లక్ష్మీధరుని నడవడిక మంచిదికాదని యనికొనుచున్నారు. విలాసధరుఁ డించుకవాని మిత్రుఁడేను. రాత్రివేళ హెచ్చరిక లేక యెచ్చటనో పోవుచుండఁ జోరులు వారికి గంటుపడిరని నాకుఁదోఁచు చున్నది.

ధైర్యధః— అటులనే యుండును. ఈ ప్రకారము సేనలోనడవఁ గూడదని నేనెన్నిమాఱులో యుత్తరువుచేసినాను. రేపు ప్రాతఃకాలముననే వారినిఁ జక్కఁగ విచారించి సేనాధిపతుల సంఘము నుండి వారినిఁ ద్రోసివేయుదును. వనమాలా! నీయంతటి శౌర్యసాహసములైనను వారికి లేకపోయెను. అట్టివారు మాసేనలో నుండనేల? ఈ రాత్రి యా భీరువులకుఁ దరవారి లేకపోయినను నీకు నుపయోగపడెను. నేఁడు శూరపురుషునిగీతిగ నీవు దొంగలను శిక్షించుటలోఁ గృపాణ ముపయోగించితివి. వనమాలా! సేనాధిపుల సంఘముల నుండి యా యిరువురి భీరువుల పేరులు తీసివేయుచు నీపేరందుఁ జేర్పవలెనని నాకుఁ దోఁచెడు. మఱియు దొంగలు కొల్లగొట్టిన సొమ్ములు రాజునకుఁ జేరినవి. పృథ్వీవర మహారాజుగారి హస్తమునుండి వానిని నీకు బహుమానముగ నిప్పించెద. ఈ నగలుగనుము. ఇవి నీకుఁదగినవి కావా? మంచి యమూల్యములైనవి. శ్రేష్ఠతమములగు మణుల యాభరణములు గొన్ని యెపరివద్దనైన నున్నవియాయనిన లక్ష్మీధరునింటిలోనే యట్టివి కలవని ప్రఖ్యాతి. ఆ భీరువు నేఁడందులో శ్రేష్ఠములైన నగలు ధరించినాఁడని, నాకుఁ దోఁచుచున్నది. చూడు మీ నగలు శ్రేష్ఠతమములుగనున్నవి. వనమాలా! కొల్లగొట్టినసొత్తులు రాజభాండాగారము చేర్చుటకును నితరవిధముగ నుపయోగించుటకును సేనాధిపతికి స్వాతంత్ర్యమున్నది. వనమాలా! నేఁటి నీ శౌర్యమునకు బదులీ నగలు,.........పృథ్వీవర మహారాజునుండి బహుమానమిప్పింపవలె ననుకారణములేదు. నేనే వానిని నీకు బహుమానమిచ్చెద.

భామినిః—మహారాజా! నాకీనగలు వొత్తిగవలదు. నే నడవిపాలములలో నుండుదానను. నాకేల యీ నగలు. నా మనమా సొమ్ములను ధిక్కరించుచున్నది.

ధైర్యధః— వలదనుట వలదు. స్వీకరింపుమీనగలను. లక్ష్మీధరునకు నివియొప్పవు. నినుఁబోలు ధీరకన్యకే వానిని స్వీకరింపకయున్న నవి ధన్యతనొందునది యెటులు? చంచల లక్ష్మికిఁ గలకళంకము

నిన్నుఁబోలు నాభరణేచ్ఛలేని ధన్యస్త్రీల సహవాసమునఁగదా మాసిపోవును. వీనిని స్వీకరించి పవిత్రతనందఁజేయుము. ఈ లక్ష్మీదేవి స్వీకరింపుమని నీ దిక్కునఁ జూచుచున్నది. దానిపై దయఁజూపుము. దూరముపోవలదు. శరణన్నవారిపైఁ గరుణఁ జూపవలెను.

చ. శరణను దీనసేవకుల సంకటదూరులఁ జేయఁగాఁ దగున్,
నిరతము పంకసంకలిత నీరమునుండలి పంకజాళి, వి
స్తరసుతులంది సూర్యుఁడవె సంతసమందఁగఁజేసె వానికిన్,
గరివరకష్టముల్విసుచుఁ గాఁచెను దైవము నాఁడు వేఁడినన్.

కావున, వనమాలా! యీ నగలను గొనుము. వానినుండి గౌరవము పోయెదవా? ఆఁడువారాభరణముల నింతగ ధిక్కారబుద్ధినిఁ జూచుటఁ బ్రారంభమున నేను నేఁడే చూచితిని. వనమాలా! దొంగలనుండి మిమ్మునెల్లర విడిపించితిని. అది నా విధ్యుక్తకార్యము. నా కార్యము నీవించుక యొనరించితివి కావున నేనిపుడిదు స్వల్పబహుమానమును నీవు స్వీకరింపుము.

భామిని:—మహారాజా! నేనీనగలను స్వీకరించెదను. అయిన నే నేఁడు మూఁడువరములు నాకునీయవలెను.

ధైర్యధ:—నీ సకలేష్టములు నే నొనఁగూర్చెదను. తెలుపుము. ఏవరములవి?

భామిని:—విలాసధరునియొక్కయు, లక్ష్మీధరునియొక్కయు, నామము లధికారుల పట్టికలోనుండి త్రోయింపుము. నా పేరుఁ జేర్పకుము.

ధైర్యధ:—ఇది విలక్షణమైనదియ. మఱియొక్కటి?

భామిని:—ప్రస్తుత యుద్ధములోఁ జనిపోయినవారి భార్యాపుత్త్రులనాథలగుచుఁ గుందుచుండిరి. ఈ నగలన్నియును విక్రయించి వచ్చినద్రవ్యమునుండి యట్టి యనాథలను రక్షింప నాకు నాజ్ఞ యిడవలెను.

ధైర్యధ:—వనమాలా! ఈ కోరికచే నీవు ధైర్యధరునిసైతము లజ్జింపఁజేసితివి. ముందువరమెద్ది?

భామిని:—నా మూఁడవకోరికయిది. మీరు నేఁడు నాకొనరించిన యుపకారమునకుఁ బ్రత్యుపకారము పుష్పములేకున్నను పుష్పదళమైన నిచ్చురీతిగ నా చేతిలోఁబడిన యీ తరవారమును మీరు స్వీకరింపవలెను.

ధైర్యధ:—వనమాలా! స్త్రీలు నగలకును రణశూరులు కృపాణమునకును నాశపడుట సహజము. నీవు నగలయాస వదలితివి. నీవలెనే నేనును కృపాణాపేక్ష వదలవలసినదిగ నుండెను. అయిన నా స్వభావము దాని నపేక్షింపఁ జేయుచున్నది. అదిగాక, యిది నీచేతి బహుమానము. నేనెటు నిరాకరింతును? (ఖడ్గము స్వీకరించును)

భామిని:—ఈకృపాణమునకిఁక నెంతటిశోభ కలుగునో కదా? నాచేతిలోనది యెటులనో యుగ వడుచుండెను. ఏమండీ! ఈనగలు లక్ష్మీధరుని దేహముపై నేఁజూచియుంటిని. ఒకకృపాణము నుండి పురుషుని రూపమెంతగఁ బ్రకాశించునో, యంతగ నీభూషణములకన్న చేయిమడుఁగులు భూషణములు ధరించినను బ్రకాశింపవని నేఁదలంచెద.

చైత్రరథః:— వనమాలా! ఈనగలిచటనే యుంచవమ్మా. పృథ్వీధర మహారాజుగారి చెవులలోనీవృత్తాంత మించుకవేసి యీనగలకంటెను రెండంతలు వెలగలనగలు పరోపకారమునకున్నై నీకుబహుమానమిప్పించెద. అందాఁకను నీసొమ్ములిటులనే నీవద్దనుండని. ఇంటిలోనికిఁ గొనిపొమ్మా. నీవు క్షేమముగ నింటిలోనిద్రపొమ్ము. ఇంతటినుండి కావలి వారుండఁదగినయింటి నిచటికి మార్చెద. (వెళ్లును)

ఉ. సంగరమున్ భజించు నరసాహసితా నపురుండుగాండె? సా
రం గవిలోలలోచన నిరంతర సేవ్యుఁడుగాఁడె? కన్నులా
రం గని యీసభామణి కరంబిది నాపయిఁ బ్రేమ; యెంతయో
యంగన మెప్పుఁగన్న నరుఁ డన్ని శుభమ్ములఁ గాంచునెల్లెడన్.

భామిని:—(పోవువానిఁ జూచుచు స్వగతము)

క పౌరుష సహితుఁడౌ పురుషుఁడు
నారులకును మారుఁడగుచు, నపనాప్తుఁడగున్
పౌరుష హీనుఁడు పురుషుఁడు
నారులకును దూరుఁడగుచు, నపనాతియగున్.

(నిష్క్రమము)

శ్రీ

మానాపమాన నాటకము.

తృతీయాంకము - ప్రథమరంగము.

అక్కాసాహేబు సౌధము.

(అక్కాసాహేబు - వినోదులు కూర్చుండియుందురు.)

వినోద:— అక్కాసాహేబుగారూ! ధైర్యధరుగారు కొల్లబోయినవార్త నేనేమని తెలుపఁగలను? మంచివాఁడైననాకు. నాకన్నిపై నేమియునుండలేదు. జుట్టుముడి నేనేపట్టుకొని పఱుగిడితిని. కానిచో ధైర్యధరునిఁ జెట్టునకుఁగట్టి దొంగ లెటుబాధించిరో యటులనే యీ వినోదునకును నగుచుండెను. దెబ్బలుతినిన ధైర్యధరుఁడు గట్టివాఁడు కావున జీవమునవచ్చెను. అమ్మా! నాకు నారీతిగ దెబ్బలు పడియుండినయెడల నేఁడు నేను మీ దృష్టిలోఁ బడుచుండలేను. ఛీఛీ ఛీ! చెట్టునకుఁగట్టఁబడి యెన్ని బాధలుపడిరి? ఎనిమిది దినములయినను నేఁటికనిఁ గలఁడికొనిన నాకెంతయో నొప్పికలుగుచున్నది. అమ్మా! మాటలాడు బలముచే నా నాలుక యాడుచున్నది. చెట్టునకు బంధింపఁబడిన చిత్రరూపము నాయెదుట నగపడుచున్నది. (విలాసధరుఁడు ప్రవేశించును) మహారాజాగారు తామేవచ్చినారు. వారిద్వారానే సకల సంగతులు విచారింపనగును. నా నాలుక నిలిచిపోయెను.

విలాస.— ఏమిరా! ఏవిషయమునుగుఱించి.

వినోద:— మహారాజా! నేఁ జెప్పఁదగినదికాదు. అమ్మా! నే వెళ్లను సెలవిమ్మా. లగ్నసమయములందుఁ దప్ప నితరవిషయములలోఁ గొప్పవారిటుల చతుర్భుజులగుదురో యావిషయము ననుబోలు పేదవారు తెలుపుట సమంజసముగాదు. కావున సంగతులు తెలుపువారే చతుర్భుజులైన విషయముఁ దెలిపెదరు. (వెళ్లిపోవును.)

విలాస:— (స్వగత) సిన్న భామిని మఱలివచ్చినది. చోరులు నన్నెటు బాధించినదియు నాదిక్కున నే చూపుచుఁ దెలియఁజేసి నట్టుగపడెదు. ధైర్యధరుఁడు భామినిని లగ్నము చేసికొనక యుండునటులాగొనర్చినయెడల మోమున కంటినమసి పోవును.

అక్కా:— వినోదుఁడు చెప్పినవార్త మీరు వినలేదని తోఁచుచున్నది.

విలాస:— (స్వగత) ఇపుడాఁడువారినుండి యప్రతిష్ఠయగును. (ప్రకాశ) వినోదుఁడేమిచెప్పెను? భామిని యేమిచెప్పునో వినోదుఁడది పలుకును. వినోదుఁ డేమిచెప్పెనో దానినే నీవు పలవరించుచుఁ గూర్చుండెదవు. నిజముగు దొంగతనమునుగుఱించి భామిని యెన్నియో ప్రగల్భములు పలుకుచుఁ బ్రకటించుచున్నది.

అక్కా:— అటులైన తమగొంతులోని ముత్యాలహారమేదీ కానరాదు.

విలాస.— దానిని దొంగలుతీసికొని పోయిరి. నేనే సకలము నీకుఁ దెలిపియుంటిని. భామిని నీకేమి యధికముగఁ జెప్పును?

అక్క:— అధికముగ నేమిచెప్పెనో తెలుపుదునా? అటులైన మీ గుడ్లెఱ్ఱఁ జేయుదురేమో? చోరులు చక్కఁగఁ బ్రాయశ్చిత్తమొనర్చిరని భామిని తెలిపెను.

విలాస:— దేనికిమాఱుగ?

అక్క:— దొంగతనముగ రాత్రులు సంచరించుపద్ధతి యిచటనున్నదని నాకుఁదెలియును. కత్తిసైతము లేక యపరాత్రిలోనే దయ్యము మూతిచూడను వెలికి వెడలియుంటిరి?

విలాస:— (స్వగత) భామిని నా యవమానమేమియు వెలివేసినది కాదు.

అక్క:— ఇపుడేమి చెప్పుదును? ఏమిచెప్పకయుండుదును? ఇంతటి పట్టణములోనుండు వారెద్దియో యొక నవీనవిషయమని యాఁడువారిని మోసగించిపోవుట యున్నదియగదా? నేఁడు లక్ష్మీధరుగారి యింటిలో గానసభ, రేపు నూతన నాటకమునకుఁ బిలుపువచ్చినది, యీరీతిగఁ బలికి రాత్రి రాత్రులు వెలిగ సంచరించుట శోభిల్లుచున్నది. నాటకములుండనీ లేకపోనీ యేదేశమునుండియో మంచి నాటకమువారు మనపట్టణమందు దినదిన మాడుచున్నారను నది మగవారాడుట వినునది యాఁడువారి భాగ్యమైనది. అటులైనచో, సకలనాటక సంఘమువారిని గాన సభవారిని నిస్సంతానులఁ జేయుమని మృత్యుదేవతను స్త్రీలందఱు వేఁడవలసివచ్చును.

విలాస:— ఏమే! యటులైనచో నాటకము వారిపైనఁ గావలిగ స్త్రీలు తిరుగవలసివచ్చును. భార్యాభర్తలిరువురు నింటిలోనైన నుండవలెను, కాదా యిరువురునుఁగూడి వెలికినైనఁ బోవల యును తుదకు రెండును నేకమేను.

అక్క:— ఒకరిపై నొకరు కావలిగ నుండుటకంటెను, మొన్న చోరులనుండి యెటు ప్రాయశ్చిత్తమాయెనో, యటులనే, రాత్రులు నపరాత్రులును సంచరించువారికిఁ దప్పక ప్రాయశ్చిత్తము చోరులు గావింతురు గాతమని స్త్రీలందఱు దొంగలను దీవించుచుండవలసివచ్చును. సజ్జనులకు భీతి గలిగించుటకంటెను, మేడలు దాఁటువారిని మిద్దెలెక్కిదిగువారినిబట్టి దొంగలు రుమాల్లిగర వేసిన బాగుగనుండును.

విలాస:— (కన్నులు మూసికొని స్వగతము) మేడలమీది గొంగల రుమాళ్లు దొంగలించువారున్నఁగదా?

అక్క:— ఏమి కనుఁగవమూసినారు? నామాటలు కఠినమని దోఁచెనా? ఆ సమయమునసైనయుపమానముఁ గప్పివేయు నెపమా? ఆఁడువారు చెవులుపిండుట తమకువలదని తోఁచెడు. కనుఁగవ మూసికొని పైనఁ బైన ముఱల నిరుపద్రవ తాపసులఁబలె నటించు వేషధారుల కనులకు నాఁడువారు కలికము వేసినఁగదా శుద్ధియగును. చెట్టునకుఁగట్టు దొంగలును దారిదోపుడు గాండ్రును నుండఁజూడవలెను. మోసమయమగు జగత్తులో వారుంటయు మిక్కిలి యుపయోగముగ నున్నది.

చ. ధనమదముఙ్ హరించి నిరతం బుపకారము సేయువారు, ని
ర్జనతలవాసులై కలుషజాలురచేవ నడంచువారు, భూ
జనగురులోభమూలధనజాలమునెల్లఁ బెకల్చువారు, ని
ర్ధనులయినన్ మహాపకృతి సల్పుసమర్థులు, చోరులీధరన్.

విలాస:— ముగిసెనా? ఇఁకనుముందేమైన నున్నదియా? నాకునిందుకు తెలుపుము.

అక్క:— నాది ముగిసెను. ఇఁకమీఁద మీరువేఁడుఁడి.

విలాస:— నావేఁడుట యిదియె. మగనియవమాన మిటులయినచోఁ బ్రసక్తిలోకములల రానటులుండును. ఇదియనేఁ బేఁడుట.

అక్క:— వేఁడుట యననేమి?

విలాస:— చోరులునన్ను చెట్టునకుఁ బేఁడిన పగ్గమునఁ గట్టిరి. అటులనే నేనునిన్ను నావేఁడిన పగ్గమునఁ గట్టనిష్టపడను. ఏవిషయమున నీవునాయందు దోష మారోపించితివో దానికి నే యాధారమును లేదు. నే నపుడే లక్ష్మీధరుని రమ్మనిచెప్పి వచ్చినాను. అతఁడపుడేవచ్చి నామేడలోఁ గూర్చునియుండును. వానినిఁజూచి నేనుదొంగల విషయమును దెలిపెద. నీవే వారిని విచారించి నిజమెద్ది యబద్ధమెద్ది యనునది నాసమక్షమునఁ బరీక్షింపుము. భామినిని లక్ష్మీధరునకిచ్చి లగ్నముచేయింప వలెనని నీయిచ్ఛ యుండెనుగదా? ఈలగ్నమునైనఁ గుదుర్పుమని నీవేనాకుఁ దెలిపి యుంటివికదా?

అక్క:— నిజము. ఎవరు లేరను చున్నారు? నేఁడుభామిని శిబిరప్రాంతము నుండి తిరిగివచ్చినది. ఇపుడు ధైర్యధరుని కంఠములో, హారముపేయ నుత్సుకురాలైనది. నాకునిప్పటికిని తోఁచున దేమన, భామిని లక్ష్మీధరునే పెండ్లిచేసికొనిన బాగుగనుండును.

విలాస:— నీయొక్క యీపనికైగదా నేఁబోయి చోరులకుఁ జిక్కికష్టబడితిని.

అక్క:— అనఁగానది యెటుల?

విలాస:— సర్వమును లక్ష్మీధరుగారినిఁ జూచి వారియెదుటఁ జెప్పెదను. అటులైన నీకునిజము తట్టును. నేనిపుడింతయు తెలుపఁదగినదిగ నున్నది. నీమగని యీయవమాన కారణమెద్దియో యాకృపాణము నుపయోగించుటలో నేను ధైర్యధరునకంటెను దక్షురాలనుకాని నేనుమఱి యోచింతిలోనుండి వానిచేమోసపోతి ననియుఁ దెలియకుము. నేనేదినమున ధైర్యధరునకును భామినికిని గాఁదగిన పెండ్లినిలిపి నేనువానిఁ జూచి నవ్వితినో, యాదినమునుండియును దానిని మనమునునుంచికొని సేనాపతియనెడి యధికారమును దురుపయోగపఱచి, యాదరిద్రుఁడు, చోరులకుఁ దెలిపి వారిద్వారానాకు నవమానముగావించెను. వానినీచత్వము పూర్వమునుండియు నాకించుకతెలియును. చోరులసమముగ ధైర్యధరుఁడును, భామినియెదుటఁ జెట్టునకుమమ్ముఁ గట్టించెను. తలఁచి నపుడంతయును దేహమగ్గి యగ్గిగ మండుచున్నది.

అక్క:— ఇదియంతయును నిజమేనా? భామిని, యాశవమును గుఱించి స్తుతిస్తోత్రము లెప్పుడును బాడుచుండును.

విలాస:— ఆమాటవిని నాకులజ్జయగుచున్నది. వానినీచత్వముఁజూచి భామినికిఁ గోపము వచ్చునని తెలిసియుంటిని. అదివదలి వానిపైమరులుగొనినటు లగుపడుచున్నది.

అక్క:— నిజము. అటులయినది నిజము. నిన్నటినుండియు నొక్కరీతిగ నన్నడగికొను చున్నది. [illegible]

తనే వివాహమాడుటకు భామిని సిద్ధురాలయినది. నాయన్నకిది తెలుపు మనుచున్నది.

విలాస:— ఛీ. ఛీ. ఆలగ్న మటంకపఱచియే తీరవలెను. అంతపఱకు ధైర్యధరునుండి నాకయిన యవ మానమునకు బదులు కాదు.

అక్క:— నేను చూచినప్పటినుండియు నది లక్ష్మీధరునితో లగ్నమునకు సిద్ధముగనున్నది.

విలాస:— నీ యిష్టానుసారమీపని ఘటింపఁజేసితివా, లేనిచో నీ మగని యవమానమునుఁ బోఁగొట్టుట కయిన నికార్యమొనర్పుము. నీవీరీతి యొనర్పుము.

అక్క:— నేనేమి చేయవలెను చెప్పుఁడి? తమమాట మీఱనియ్యను.

విలాస:— బాబాసాహెబుగారికి నీవిషయము నేఁ జెప్పఁబూనినాను. నీవును నాబలెనే తెలుపుము.

అక్క:— ఏమి తెలుపుదును?

విలాస:— "ధైర్యధరునితో భామినికి లగ్నమైనయెడల నాకు మీరెవరును గారు. మీకు నేనైన నెఱుగాను" అని యనుము. ఒకరి మోమొకరు చూచుటకుఁ గాదు. నేనటు విశ్వసించినాను. నేను చెప్పినరీతిగఁ గానియెడల భామినిముఖదర్శనము నేఁ జేయను. బాబాసాహెబుగారి దర్శనము సైతము నేఁ జేయను. వారిముఖముఁజూడను. అంతయుఁగాక వారిపుత్రి శిక్షింపఁగాను నిన్ను వదలివేయుదును. తప్పను.

అక్క:— ఇంతటికార్య మేమియువలదు. నేనిటులనే పోయి నాయన్నవద్ద హఠముపట్టి కూర్చుండెద. ఇరువదైదు లక్షల జహగీరుదారుతప్ప భామినిని నితరుల కియ్యరాదని (వెళ్లును)

విలాస:— ఈ కూడిక చక్కఁగఁ గుదిరెను. ఆ మూర్ఖుఁడు నామీఁదయెట్టు పగబూనియుండును. వాని శృంగారవేషమును దానికిఁ జక్కఁగఁ జూపవలెను.

(నిష్క్రమణము)

ద్వి తీ య రం గ ము.

బా బా సా హె బు న గ రు.

లక్ష్మీధరవినోదులు.

లక్ష్మీధ:— ఏమిరా! వినోదా! నన్నుఁ జక్కఁగఁ జూచితివియా? చక్కఁగఁ జూడుము. పూర్వము వలె నగపడుచున్నానా? క్రొత్తరీతిగ నగపడుచున్నానా?

వినోద:— పూర్వమురీతి యనఁగ?

లక్ష్మీధ:— "పూర్వమురీతి" యనఁగా నీకుఁ దెలియును. ఆదినమునకుఁ బూర్వమని యర్థము. ఓరీ! ఆ దినము సకలురకుఁ దెలియును. నాయొక్క సకలస్నేహితుల నోటినుండియును, "ఆదినము"ని వచ్చుచున్నది. ఎవరయినను నెద్దియో యొకవిషయము ప్రశ్నింపవలెననిన "ఆదిన సంబంధప్రశ్న" యనియెదరు. ఉత్తరమిచ్చినను "ఆదినసంబంధము"ను బట్టియే యుత్తర ముండును. అటుల "ఆదినము" పూర్వమువలెనే నగపడిరాయెదనా? ఏమయినను బదుల యినానా?

వినోద:— ఆ మహాదినము సర్వులకుఁ దెలిసియుండును. నాకేమో తెలియదు. ఎనిమిది సంవత్సరములయినను

మీ శరీరాకారములో నేవిధమైన మార్పును లేకయున్నది. బంతివలె గుండువడిన శ్రీమంతుల శరీర మెటు హెచ్చుతగ్గులగును? చిన్నతనమున నష్టముగఁ బెరిగినవారియందు హెచ్చుతగ్గు లగపడవు. ఎన్ని యాకృతులు, చుట్టును నింపుకొనివచ్చునో, యట్టివాఁడు పర్యవసానమున నస్తూలాకారుఁడగును. మీ శరీరవస్తులత్వము, చక్కఁగ నేర్పడినది, కావున గ్రొత్తఁగ హెచ్చుతగ్గు లేలయగును?

లక్ష్మీ:-- ఓసీ! అటులకాదు. నేను పూర్వముధరించికొనిన నగలకును, నిప్పుడు ధరించికొనిన నగలకును నేమయిన భేదమున్నదియా లేదా?

వినోద:— ఈ విషయమును భామినిని విచారింపుము. ఆమె వ్రాసియుంచికొనినది. నే నెన్నను.

లక్ష్మీ:— నాకుఁ దెలియును. నా శరీరమునఁ బూర్వమెన్ని సొమ్ములుండెనో, యన్నిసొమ్ములిప్పుడు నా మేనిపైనున్నవి. అట్లు కాదా? పూర్వపు వజ్రములయొక్క స్థలములో, నిప్పుడు రెట్టిం విశేషముగ నామీఁద నుంచునది భామిని యూయను. వినోదా! ఇక్కాలమున నేను దశకంఠుఁ డనగను, సహస్రార్జునుఁడనగను నుండినయెడల బాగుగనుండెను. పూర్వము ధరించిన రొుక హారమునకు బదులు నేనొక్కకే కంఠమున రెండుహారములుధరించి మోయుచుంటిని. దశకంఠుఁడనైయు నిరువది చెవులకు నిరువదిభోగములును నిరువది గొప్పమురవులును ధరించుచుంటిని. అప్పుడు బాగుగ నగపడుచుంటినిగదా? సహస్రార్జునిరీతిగ వేయిచేతులుండినచోఁ బదివేల బంగారుకంకణములు ప్రసస్తులువేసికొను కంకణములను బోలునవి వీరుఁడగు నే నొకఁడనే ధరించుచుంటిని. ఏమనేయునగురా? ఒకచేతికిఁ బదికంకణములు కష్టపడి దూర్చినాను. వినోదా! దేవతలలోను నవతారపురుషులలోనుఁ బదిమోములు వేయిపాదములుగల వారున్నారని యెుదరోహణము లగపడుచున్నవిగాని యదేరీతిగ రెంటికంటె నధికమగు కాళ్లుగల దేమొకఁడైన నరరత్నముఁడున్నాఁడను నిదర్శన మొకటియుండిన నాకుఁ దెలుపుము. ఏమి? ఎవరునులేరా? అట్టిరత్నము కావలెనని నా మనమున్నది. దైవమా! నాకావర మిమ్ము. ఈ రెండుపాదములు నా గొప్పప్రఖ్యాతి నామమునకుఁ దక్కువయని తోఁచుచున్నది. అదియునుఁగాక పాదములు రెండేయయిన కారణంబున నాచే ధరింపఁబడిన నగల బరువంతేయును నవి సహింపఁజాలవు. నా పాదములుకావున నింతటిబరువు మోయఁజాలి నవి. ఈ రెంపుపాదములే యింకనే నెన్నిసొమ్ముల బరువు మోయఁగలవు? నీకు నాశ్చర్య మీని తోఁపదా?

వినోద:— నాలుగుపాదములు సైత మింతటిబరువు మోయఁజాలవు. ఇంతటిబరువు మీ రెండుపాదములే భరించుచున్నవి, ఈ బరువునుఁజూచి మీ విషయమున నాకుఁ జింతయగుచున్నది. ఆనాఁడువచ్చిన దొంగలు రెండంతలు హెచ్చుగ నుండినను వారికి మీనగలు బరువుగఁ దోఁచుచుండెను. తమ బరువింపుక తక్కువపఱచికొనవలెను. కొంచెకొంచెముగ సొమ్ములు నేను దింతునా? యేమి? బరువు తక్కువయగును.

లక్ష్మీ:-- ఛీ! తీయను గెలుఁజాఁపకు. నీవు దారిద్రోఁపడినియుఁగావు. భామినియుఁగావు. దుర్మాత్రు

లగు దొంగలుకాని యంగనలుకాని మముఁబోలు లక్ష్మీపుత్రుల యింటి ద్రవ్యభారమును దింపఁజాలుదురు.

వినోద:— నిజము. భామిని అక్కసాబునుంగూడి యీ దిక్కున వచ్చుచున్నది. వారి యెదుటనైన నీబరువు దింపియుంపుము. సంచుల బరువుదింప నే నిస్తునా?

(భామిని అక్క వత్తురు.)

లక్ష్మీధ:-- నేఁడు చక్కఁగ నగపడఁజేయుదును. ఈ యయిదు సరముల పతకము భామినీదృష్టికిఁ బడఁజేయుదును. కొంచెమిటులటులఁదిరిగి మఱల నైదుతూర్లు దానిదృష్టిలోఁ బడులాగొనరించెద. అదివఱకు నీ సొమ్ములబరువు వహింపకతీరదు. చూచెను. చూచెను. [illegible]రును జూచిరి. వినోదా! ఆదినమునుండి భామినిదిక్కు నేనుచూడలేదు. అది నన్ను[illegible] సాగినపుడు నేను నా పాదములపై దృష్టియుంచి నిలిచియుండుదును. నీవే దానిదిక్కుఁ జూడుము. అది కన్నులార నన్నుఁజూచినపిదప సన్నఁజేయుము పిదపఁ గొంతకాలమటులిటులఁజూచి ముందుముందుగఁ బోయి దానినిఁ జూడుము. మఱల సన్నఁజేయుము. నాకు నడ్డముగనిలిచి నీవు దానిదిక్కుఁ జూడుము.

అక్క:— చూచితివియా భామినీ! నేఁ జెప్పియుండలేదా? గొప్ప యొకకాపువానియింటిలో నెటు సజ్జలు జొన్నలు నుండునో, యటులనే లక్ష్మీధరుగారి యింటిలో ముత్యములు వజ్రములు నుండును. అట్టి యీ ద్రవ్యవిగ్రహమును వదలి నీవు నా ధైర్యధరుఁడెటుల మనసువచ్చెనో, తలఁచికొనినటులెల్ల నాకు నాశ్చర్యమగుచున్నది.

లక్ష్మీధ:---వినోదా! దానిశరీరమందు నాకంటె హెచ్చునగ లగపడుచున్నవియా? నాముక్కున ముక్కర లేదు. ఆకారణమున దానికంటెఁ దక్కువగ నగపడుచున్నాను. ఇట్టి యాభరణరహితమగు నాసిక నేనెటు భామినికిఁ జూపఁగలను? ఆఁడువారి స్వార్థసాధనత్వమెంత? ఆ యాఁడుదాని నాసికఁజూడుము. ఆఁడువారుమాత్ర మంతటి వారు. పురుషులగు మేమేల ముక్కుఁగుట్టింపఁ గూడదు? ఇట్టి పద్ధతినిఁ పాదములరాచి పాఱవేసి పురుషులు తమముక్కు రెండుతట్లు ముక్కర నుంచికొనులాగునఁ గుట్టింపవలెనని నాకుఁదోఁచెడు. అటుకానిచో నాఁడువారికంటె నధికులమగు మార్గము లేదు. పురుషులునైతము ముక్కరను ధరించు నాచారమనుభవములోఁ దేవలయును. మేము నాఁడువారింబలె వెంట్రుకలుంపమా? పక్కపాపట తీయమా? ముక్కరమాత్ర మేల వేయఁగూడదు?

వినోద:— ఇపుడు మాటలాడవలదు. భామిని లజ్జతో, మిముఁజూచుచున్నది.

అక్క:— అహహా! ఎంతటి వెలఁగలవి యీసొమ్ములు. ఆముత్తెములయొక్కయు వజ్రములయొక్కయుఁ దేజమెంత! మన పృథ్వీధర మహారాజుగారివద్దను, నింతటిసొమ్ములు లేవని తోఁచెడు. నా హారముదిక్కునకే చూచుచుండవలెనని నాకుఁదోఁచెడు. నీకును దోఁపవా యేమి? ఎంతటి గొప్పవజ్రమది చూడుము.

వినోద:— ఇఁక మీరిచట నిలువవలదు. భామిని కోపముఁబూని యున్నలాగు నగపడెను.

లక్ష్మీశ్వర:-- అటులనా? ఇచటినుండి వెళ్లెదము పద. అచటనచటఁ దిరిగి మఱల నగరమునకు పద.

(లక్ష్మీశ్వర వినోదులు పోవుదురు)

అక్కా:—ఏమే! వారుపోయిరి. వెళ్లెదము. వారాదిక్కునుండి చక్కఁగ నగపడుదురు.

భామిని:—వానిలోఁజూచి యేమిసేయవలెను? ఆసొమ్ములు వాని దేహముపైనుండునది మాచి నయెడల వానివిషయమున నాకు బొత్తిగ ధిక్కృతి కలుగుచున్నది.

గీ. జడుల ధనరాశి స్త్రీహస్త శస్త్రముగద?
అధము జనసక్త యోగిని యందముగద?
పాము ప్రక్కంబు రౌరవపతన కతము
నీకు సుఖమగు, దుఃఖంబు నాకు వినవె.

అదినాదృష్టికిఁ బడనీయకు. నీవే యాసొమ్ములు చూచుచు కుశలముగనుండుము. నేనుపోయి వచ్చెదను.

అక్క:—(స్వగ) ఏమి చేయుదును? దీనికి నెంత చెప్పితిని! లక్ష్మీశ్వరునిఁ జూచినక్షణముననే మొగము చిట్లించుచున్నది. ఆ ధైర్యధరుఁ డేమరులుమందు దీనిపైఁ జల్లెనో యెవ్వఁడెఱుంగును? బాబా సాహేబుగారివద్ద నేనెట్టు హాతము పట్టుకొని కూర్చుందును? అటులొనరించిన నేమియగుదు? లక్ష్మీశ్వరునకు భామిని నిచ్చుంచు మాకమిఁక సాగదు. ఇరువదియైదు లక్షలవర మానము వచ్చువరుఁడే భామినికిఁ గావలయునని హతము పట్టెను. (కుసుమ దాసీలు వత్తురు.)

కుసుమ:—అక్కా-సాహేబుగారు! ధైర్యధరునకు నిరువదియైదులక్షల జహగీరు ప్రాప్తించినదఁట.

అక్క:— అనఁగా:—

కుసుమ:-- నీవు తెలిసికొనఁ జాలవా యేమి? (దాసితో) పోవే! నీవు పోయి మొదట నేఁ జెప్పిన ప్రకారముఁ జేయుము. మాలకరికిఁ జెప్పి మంచిహారముఁ గట్టింపుము.

అక్క:— ఏమే కుసుమా! ఇంతటి గడబిడకుఁ గారణం బేమి?

కుసుమ:—ఏమియనఁగా:- ధైర్యధరునకు నిరువదియైదు లక్షలవరమానముగల జహగీరును నుత్తమోత్తమ యోధులకునిచ్చు మూఁడు బంగారుపతకములను మహారాజుగారిచ్చినారు. బాబాసాహేబుగారికీవార్త వచ్చినది (దాసితో) ఆభరణాగారమునకుఁబోయి భామిని సొమ్ములన్నియును దెచ్చి మేడమీద నుంపుము. జాగ్రత చేయుము. (దాసిపోవుచుండును) ఏమే రా. హారమెటు గూర్చుమని చెప్పెదవు?

దాసి:— దేవునికిఁ దగినట్టి హారముసేయుమని చెప్పెదను. మహిషాసుర మర్దనికి వేయఁదగినది. దానినే భామిని ధైర్యధరునకుఁ బ్రసాదముగనీఁదగినది. అందులకుఁగాను హారముకావలెను. మాలకరికి నిటుచెప్పుదునా?

అక్క:— కుసుమా! నాకేమియుఁ దెలియకయున్నది. ధైర్యధరుఁడిచటికి నేఁడువచ్చుచున్నవాఁడా?

కుసుమ:—నిజము. ధైర్యధరుఁడు వచ్చుచున్నాఁడు. బాబాసాహేబు గారికి రాజుగారినుండి యొక యుత్తరమును ధైర్యధరుగారినుండి యొకజాబును నేకకాలమున వచ్చినవి. ధైర్యధరుఁడు

వచ్చునప్పుడూరి వెలుపల వారికిఁగొందఱు గొప్పవారెనను నెదుర్కొని పిలిచికొని రావలెను. వారు వెళ్లినారు. ఆ ధైర్యధరునకుగానే హోమముకావలసినదిగ నున్నది. ఏప్పటికి దేవునకు నర్పించు హోమములోని ప్రాణులకై సుగంధయుక్తమై, మయూరముల బలికాలు నేతులు సన్నమయిన దేహమంతయు పోషించినట్లే మేలగు ఖడ్గమును సితపత్రములును వేసినట్లైయు వాసనైన సుగంధప్పెట్టగా వెలుపలికిఁగనట్టియు హోమమువలయునుకమలములు మల్లెపూలు.

దాసి:— ధైర్యధరుని కంఠమును హోమమును చేయుటలెనిప మానభంగమును చేర్లవయు, వానికంతయు జాప్యమ లక్షి వచ్చును. కాఫన దాసికిని రాజు మహాలోచన మంటి హోమము చేయుంగినఁ జాలుఁగదా?

అక్కా:— కుసుమా! రాజుగారిపత్రము వాడ్పేసిని బాలికిరాకుఁ ప్రబంధమునుఁ దెలుపుము.

కుసుమ:— ఇఁడవదేమి యయుండునని ధైర్యధరుని శౌర్యములను పొందుచేసిన కట్టుబొట్టములను సుత్తరాధిపతి యూహించియెను. మహారాజు గారేర్పరచిన సంధికట్టు బొట్టుకెల్ల సమ్మతించెను. ఉత్తరాధిపతితో మంతివుమ్మి కట్టుబాటులొనరింప వలయునో సేనాపతితో సంప్రదింపవలెనని, రాజధానినుండి ధైర్యధరునకుఁ దెలుపుబడ్డది. ఈ ప్రసంగములో మూఁడుబంగారు పతకములును మంచియు సదుపదెప్పుడు ఆహారమును ధైర్యధరునకు బహుమాన మిచ్చెదరు. కాఫన వారమునకై వచ్చుచున్నారు వసంతోత్సవములో మూఁడుచుదకము లందిన తోరులు నలుగురు మునుమున్నవారు. గ్రామమంగామమునారును వారికేటు సన్మానింప వలెనో, యూరివారు సన్మానింపవలెనని మహారాజు గారాజ్ఞాపించినారు ఆయుత్తరువచ్చెనో లేదో యిప్పుడే ధైర్యధరుగారిపత్రికి వత్తుమనియు రెండుదినములిచట నుండుదుమనియు వ్రాసి యుంచెను.

అక్కా:— అయినభామిని హోమము చేయు నవసరము నేఁడేల?

కుసుమ:— ఈవర్తమానము వినినతోడనే, బాబాసాబుగారును భామినియును బహుకాలమే మేము ముచ్చటలాడిరి. పిదప వెలికిఁ బోవునప్పుడునాకుఁ గొన్నిపనులు నేమించిరి. కావున, అక్కాసాహేబుగారూ: నేనిరుచుకయుపసర పడుచున్నాను.

దాసి:— నేనేనగ లాభరణాగారము నుండితెత్తును?

కుసుమ:— భామిని సర్వాభరణములను దీసికొనిరమ్ము. నా నీవిచారణవలదు.

దాసి:— వజ్రాభరణములా, స్వర్ణాభరణములా, ముత్యాలసొమ్ములా? ఏవితేవలెను.

కుసుమ:— నీకన్నియును దెలుపుటకు నాకుఁగాలములేదు. అన్నియును దీసికొనిరమ్ము. (దాసిపోవుచుండును) అక్కాసాహేబుగారూ: నేనునుఁబోవలెను మహిషాసురమర్దనీ మందిరము లగ్న మండపము రీతిగనలంకరించి యుండుమని బాబాసాబుగారు పలికినారు. ఏమేరో. ఇటులనే రమ్ము. నీకుమఱియొకటి తెలుపనున్నది. భామినీపాదములకు దొడిఁగికొనుటకు గొలుసులు బంగారువి కావలెనని. వానినిప్పుడే చేయించికొని రావలెనని యాభరణాధికారికిఁ దెలుపవలెను. దాసీ! నీవటు చేయుము.

దాసి:— చేయించుకొని యేలరావలెను? బాబాసాబుగారటు చెప్పలేదుకదా? అవ్వగారి కాలములో వారుచేయు చుండినబంగారు గొలుసులును గడిగించి యుంపుమనివారు పలికిరి.

కుసుమ:— నిజము. గడబిడిలోనే మఱచితిని. అట్లులనే తెలుపుము.

అక్క:— కుసుమా! బంగారు గొలుసులేలని?

(దాసిపోవును)

కుసుమ:— ఏమనుకొనఁగా వైశ్యవరునకు మూఁడుబంగారు పతకములు వచ్చెనుగదా? రాజమాతయును రాజకాంతయు, రాజకన్యయును, మూఁడుపదకములొసంగించిన శూరుని భార్యయును బంగారు గొలుసులను ధరించు స్వాతంత్ర్యమున్నది. ఇతరులకు వలేదు. అక్కసాహెబుగారూ! తామెరుఁగుదు రట్లున్నది. అయ్యగారి తండ్రిగారు మూఁడుస్వర్ణ పతకములు ధరించి యుండిరి కావున వారిగారి గొలుసులు బంగారువు.

అక్క:— ఇంక నేమి చెప్పుము.

కుసుమ:— నేను త్వరగా వెళ్లి పోవలెను. బాబాసాహెబుగారి యాపనిచేతగను భామిని మాటచేతగను దేవీ మందిరము లగ్నమంటపముగ నలంకరింపవలెను. (వెళ్లిపోవును)

అక్క:— (స్వగత). నాయన్న సరసకుంజని భామినిని వైశ్యవరునకు నియ్యవలెనని యెటుచెప్పుదును? అటువంటి మహాఁ పుట్టినమర్యాద దక్కదు ఇంతటినొప్ప పదవిసంది. యిరవైయైదులక్షల జహగీరుగల వైశ్యవరుని భామిని సుఖముగఁ బెండ్లిచేసికొనదు; పెండ్లికొడుకు లగ్నసమయమున శ్రీమంతుఁడయి యుండినచో నామంచివారికి యీమాట ధానముగును.

చ. అనని కనేమి యీయువని నర్థము పొమ్మనఁ గల్గువాఁడెపో?
వనితవరింపఁగాఁ దగినవాఁడు మదుఁడనవాఁడె; వానికిన్
ఘనసుగుణంబుఁ జేసినను గాంచన రంగ శకౌరిభమున్ స
చ్చినగతి మెచ్చఁగాదె! యది స్త్రీలపురాకృతకర్మభాగ్యమో.

(నిష్క్రమణము)

తృతీయరంగము.

భామినిమేడ.

(భామిని నగలు ధరించికొనుచు నద్దము చూచికొనుచుండఁ గుసుమప్రవేశము)

భామిని:— ఏమే కుసుమా! ఎంతకాలమునుండి నీదారిఁ జూచుచున్నాను. నేఁడుకూడ నీవు వచ్చుటాలస్యము కావలయునా?

కుసుమ:— నేఁడు నాకుఁగానే యేల దారిఁజూచెదవు? వైశ్యవరుఁడు వచ్చునని దారిచూడఁ జూచినఁ జాలును.

భామిని:— ఏమయినను గాని నీవు ముందుగ రాఁదగియుండెను. ఏమే ఈ సొమ్ములలోని యేయే సొమ్ములనేఁడు నే ధరింతును? నాకేమియుఁ దోఁచకయున్నది. సఖీ! నీవయినను దెలుపుము. ఈ పచ్చలతోఁగూడిన ముత్యాలహారము పైమునుంగుక్రింద వేసికొనిన బాగుగనుండునా? శాలువపైన వేసికొనిన బాగుగనుండునా? వేయువేయుగ రెండువిధములనగలు ధరించిచూచితిని. ఏదియుండ్ల బాగుగనుండునవునదినాకుఁ దోఁపకయున్నది.

కుసుమ:—భామినీ! నేను ముందొక సంగతి విచారింపవలెను. నీకు నీసొమ్ములేలనే? అడవివనములో నుండునపుడుండిన వనమాలయొక్క యలంకారము నీకు హెచ్చుగ శోభించుచుండెను. అటు నీవేయనుచుంటివికదా? ధైర్యధరుగారు నగలను ధిక్కరింపరా? అటులైన నగలేల? హెచ్చు గంగావలెననిన నొకలతయొక్క పల్లవపత్రము నీ వీనులపైనుంచుము. ఏదయిన నొకపుష్పము తలలోనుంచుము. ఇటులుండ సొమ్ములేల?

భామిని:—ఎందుకనగా? వారు నన్నించుక మోసగించినపిదప నేనుమాత్రము సాధుస్త్రీబలెనుందునా? వారొనరించిన మోసమునకుబదులు నేనీసొమ్ములమూలకమున దీర్చుకొనియెద. నన్నేలవారు మోసగింపవలెను.

కుసుమ:—ఏమే! ధైర్యధరుఁడిచటికి రానేరాఁడుగదా? వాఁడు నిన్నెటు మోసగించుటకుఁ గారణము దొరికెను?

భామిని:—రాలేదనిన నేమాయెను? నేను రాత్రింబవళ్లు వారిని ధ్యానింతును. స్వప్నము వారివిషయమేను. వారిని మూఁడవస్థలయందును జూచుచుందును. చూచినప్పుడంతయును వారు నవీనులుగ నగపడుచుందురు. నా మనమున వారచ్యుతినరీతిగ నుండు కారణంబున వారు క్రొత్త క్రొత్త వేషములుధరించి నాకగపడుచున్నారు. వారిమనసును భ్రాంతిగ నాకర్షించుటకై నేనొకదినమునకై నను దగినంతవట్టునకు నీసొమ్ములు ధరించి నటింప నాకు నర్హతలేదా?

చ. నవనవ చిత్రవేషముల నాథుఁడు నన్ను భ్రమింపఁజేయఁగా
యువతిని నేనలంకృతుల యోగముఁబొందుచుఁ జిత్రవేషసం
భవ ముదమందఁజేయుదును భావభవాంగనఁబోలెఁ, జూడుమీ
సవరణచక్కఁగాఁగనునో, సారసలోచన, లోపమొప్పెనో.

ఏమే! యుద్ధసమయమునఁగాని క్రీడించునపుడుగాని, జయమార్జించునపుడుగాని, యుపాయము లనేకములు నేయుదురుగదా? దానిలో నేమియును జెడుగులేదు. అదిగాక స్వప్నమందిరంబున నేమయ్యెనో తెలిసియునా? వారారీతి దర్శనసుఖమిచ్చుచుండ, నాకీసొమ్ములు వలదని పలికితిని. నేనొకటియు ధరింపనంటిని. అనఁగా వారు మొగమునిండఁ గన్నులు చేసికొని కోపమున "నీవు సొమ్ములు ధరించియ తీరవలెనని" పలికిరి. కుసుమా! నే నేమి చేయుదును.

కుసుమ:—అటులనా? అటులనా? అటులైన సొమ్ములేవి యేయటుల యెచ్చట ధరింపవలెనని నన్నడిగెదవు? ఎవఁడు నీకు సొమ్ములుధరింపుమని పలికెనో, వానినే యే సొమ్ములెన్ని ధరింతునని విచారింపవలసినదిగ నుండెను.

భామిని:—నేనువారినే విచారించుచుంటిని. అంతలోనే వారితో మాటలాడరాదని నాకుఁదోఁచెను.

కుసుమ:—అది యెందుకు?

భామిని:—ఇదివినుము: నే నెప్పుడును మొదలు పచ్చచీరఁగట్టుచుంటిని. ఆ చీర బాగుగ నగపడుచున్నదియాయన్ని నేనడిగితిని. అపుడు వారునవ్వి నీల్లచీరఁగట్టుమనిరి. నేదానిని వదలి నల్లచీర

కట్టితిని. మఱల విచారింపఁగాఁ గట్టుకాలమున బాగుగనుండెనుగాని కట్టినపిదప బా లేదనిరి. అమ్మా నాకా కుచేష్టలు సరిపడలేదు. నేనప్పుడే స్పష్టముగఁ బలికితిని.

కం. వినయ విహీనులతో నే
వినయంబున మాటలాడ, వినుమా యింకన్
జనునని నాతోఁ బలుకకు
జనుమా నీదారిఁ బట్టి చయ్యన, నాథా.

అప్పటినుండియు నేను వారితో మాటలాడను. దీనినుండి చెఱుగనిపించెను. అటుపిమ్మట నేనెంత ప్రయత్నించినను వారియాకృతి కంటియెదుట నిలువకయుండినందున నాకల్ప దర్శనసుఖమును నైతము నేఁ బోఁగొట్టికొంటిని. కావున నీ రత్నమాలపైననుండు నా లోఁ వేయుదునా?

కుసుమ:—ముసుఁగులోనే యుండనిమ్మని యొకతూరి తోఁచుచున్నది. మఱియొకతూరి ముసుఁగుమీద నుండిన బాగని తోఁచుచున్నది. శరీరముపైఁ బచ్చనిరవిక తొడిగికొని దానిప్రక్కన నీ పచ్చలమాల యెటులనో యగపడును. నల్లచీరపైన నిదిశోభించును. ఈ మాలపైన నెటుల పుష్పహారము వేయవలెను?

భామిని:—వేయున దెచ్చట? వారికంఠములోనే.

కుసుమ:—నిజము నే మఱచితిని. నా నీకోరికె కొనసాగెనుగదా? ఇపుడె నీ హృద్గతోదంతము ధైర్యధరునకుఁ దెలిపిన నేమియుఁ దక్కువగపడదు.

భామిని:—ఇంతగొప్పది, యింతటిమంచిది, జరతారుతో నిండినది నాకేలనే తెచ్చితిరి? ఏమే ఇచట నుండు హారముయొక్క పనితనము నీకుఁ దెలియదు. ఈసందేశము పంపుటకు నిట్టిమాల తెచ్చితివి. ఈ మాల యొక్క పనితనము నీవెఱుంగవు. ప్రియకరునకు సందేశమంప నిట్టిమాలను బంపినయెడల నన్నది సభ్యస్త్రీగ నేలఁగూల్చును.

కం. దూతిగఁ బంపిన హారము
నీతియువిడి సవతిగాను నిలువకుమా, నా
ప్రీతికరు హృదయసీమను,
ఖ్యాతిగ నేనుండవలయుఁ గలకాలంబున్,

నాకు వలదీమాల.

కుసుమ:—భామినీ! ఇది యేమే? ధైర్యధరుని కంఠమున వేయుటకు నీకుఁగాను చేయఁబడినది.

భామిని:—నే నీ హారము వారికంఠమున వేయనే వేయను. మహిషాసుర మర్దనినిఁ బ్రతిదినమును బూజించుటకు నెట్టిహారముఁ దేఁబడునో, యట్టి సాధారణమైనట్టియుఁ గొన్ని పుష్పములుగలిగినట్టివియు విశేషపత్రములు గలిగినట్టియు మాల నేను వారికంఠమున వేయుదును. దేవతకు వేయునట్టి మాలయు, ప్రియకరుని కంఠమున వేయఁదగినది. హారములోనే, దైవము

మునిగిపోయిన యెడల భక్తులపై దృష్టినిలుపుట యెటుల?

(వినోదుని ప్రవేశము.)

వినోద:— అమ్మా! బాబాసాబుగారును ధైర్యధరుగారును, మఱికొందఱును నీ దిక్కునకే వచ్చు న్నారు. ప్రథమమున నీ మేడపైకిఁ గూర్చుండి పిదప మహిషాసుర మర్దనీ దర్శనమునకుఁ బోవుదమని బాబాసాబుగారు పలికినారు.

కుసుమ:— నిజముచెలీ! నాతోనైన మదేరీతిగఁ బలికియుండిరి. అదినీకుఁ దెలుపవలెనని యువసరపడి వచ్చితిని.

భామిని:— అది నాకుఁ జెప్పితివియా? మఱచుకాల మిదియేనా?

కుసుమ:— ఏమే! నీవుకల్పించిన ప్రేమ కలహప్రవాహములో నేఁ గొట్టికొనిపోవుచు దీనిని మఱచితిని. వినోదా? పెట్టెనెత్తుము. అద్దమెత్తుము. ఇవియన్నియును సవతులమేడకుఁ దీసికొనిరమ్మా.

భామిని:— ఒరే! జాగ్రతపడుము. ఆ మేడకు వెళ్లుము. కుసుమా! ఇప్పుడు సొమ్ములెన్ని వేసికొను విష యమటులనే నిలిచెను. ఇఁకనాపై వడిగ నన్నిసొమ్ములను వేయుము. అటులనా, యిటు లున్నాయని విచారింపవలదు.

(భామిని కుసుమ వెళ్లుదురు.)

వినోదా:— వీరటులనే చేతులల్లాడించుకొనుచు వెళ్లిరి. ఒకతూరి లేకున్న మఱియొకతూరియైనను, పని చేయరుగదా! శ్రీమంతుల బిడ్డలీదిక్కుకడ్డి నాదిక్కుఁ జెట్టఁగూడదని శపథము. ధైర్య ధరుడు వచ్చుచున్నాఁడని చెప్పవచ్చినవానినే పెట్టెపనులకుఁ బట్టుచున్నారు. వారువచ్చిరి. ఇవిమోయలేను.

(సొమ్ములన్నియును దీసికొని పోవును, ధైర్యధర, శీలధర, విలాసధర, లక్ష్మీధరు బాబా సాబు వచ్చుచున్నారు.)

ధైర్యధ:— మా పృథ్వీధర మహారాజుగారియంతటి యుదారపురుషు లెప్పుడేని నొక్కరుండుట. వారు నాకు నిరువదియైదులక్షల జహగీరును మూఁడు బంగారుపదకములిచ్చినది వారి యుదార స్వాభావికఫలము. రణాంగణములో నేనెట్టి శౌర్యముఁ జూపితినోగాని వారు నాకింతటి బహుమతి యిచ్చినారు.

బాబా:— నే నాలోచించినచో మీరు సమరమునందొనర్చిన సాహసమునకు వారిడిన యిరువదైదు లక్షల జహగీరు తక్కువయని తోఁచుచున్నది.

శీలధర:— యోధశ్రేష్ఠులకిచ్చు మూఁడు బంగారుపదకములే యోగ్యములైనవి. మూడు బంగరుపదక ములకెంత జహగీరవశ్యకమో, యంత జహగీరు సేనాపతిగారికి వచ్చినఁ జాలును.

బాబా:— మహారాజుగారు నేఁబదిలక్షల జహగీరియ్య సిద్ధులయి యుండిరనియు, మీరు దానిని వలదంటి రనియు వింటిని. ఇది నిజమేనా?

ధైర్యధ:— అదినిజము. నేనె వలదంటిని. ఏఁబదిలక్షలు తీసికొని యేమిచేయవలెను.

లక్ష్మీధ:— (స్వగత) భాగ్యమువచ్చునపుడు దానినెటు పెచ్చింపవలెననునది పుట్టు శ్రీమంతులకుఁ దెలి యువచ్చును.

ధైర్యధ:— ఈ ప్రసంగమందు మహారాజుగా రొక్కతూరిగఁ గోటియుత్పన్నమగు జహగీరు శూరులకు నిడ యత్నించియుండిరి. అదినిజము. అందున నేఁబదిలక్షలు సేనందవలె మిగత నేఁబదిలక్షలు సేనకుఁ బంచియియ్యవలెనని వారనిరి. అటులు తీర్పయినది. నేను చేతిక్రిందనుండుజనులపనులను గనిపెట్టి యత్నింపఁగా, వారు నాకంటె నధికమగు శౌ మును జూపినవారుగఁ దోఁచిరి. అక్కారణమున సకలద్రవ్యము వారికే యిప్పించితిని. సే పతి, తనసేనకీరీతి నుత్సాహము కలిగింపవలసినది కర్తవ్యము.

ఉ. శూరుఁడ నేను శూరులకుఁ జొప్పడ వందన మాచరించెదన్
ఘోరము గాను బోరుచును గ్రుంకుదురా రుధిరాబ్ధిలో, శిరో
వారిజముల్ బడన్, దలఁపవారిసహాయమె మాయశంబగున్
ధారణిసౌఖ్యకారణము ధైర్యసమేతుల సాహసంబగున్

విలాస:— సేనయొక్క సాహసముపైననే సేనాపతి గొప్పతనము నిలుచును కావున సేనకారీతి ను హాము గలిగించుట యోగ్యమేను.

శీలధర:— ఏమండీ! నిజము విచారించినచో సేనాపతి సాహసముపైననే, సేనయొక్క శౌర్యమా పడియుండును. శరీరమున లోచనము లెటులనో యటులనే సేనాపతి సైన్యమునకు. సేన కార్యధురంధరుఁడు కాఁడేని సేనకు నంధత్వము కలుగును. అక్కారణమున నొక్కొక్క గుంతలోఁబడును.

బాబా:— ఈ వాదమేల? ధైర్యధరగారూ! తమకు మూఁడుపదకములు దొరకినందులకు నా మా నందమునకు మితిలేదు. మూఁడుపదకము లందినవారు మనరాజ్యములో ముగ్గురు నలు నిలిచినారు. వారియొక్క యింటితనమున నైనను పరాక్రమవంతుఁడెవఁడును లేన యయినది. అక్కారణంబున మూఁడు బంగరుపదకములచే వెలయు నూతనమైన యిం పొకటి మీనుండి ప్రారంభమైనది చూచి యెవరానందింపరు?

ధైర్యధ:— బాభాసాబుగారూ! నాపై మీకుఁగల ప్రేమాతిశయమున మీకటు లగపడుచున ప్రేమ స్నేహమున మీరిటుపలుకుచున్నారు. జగత్తులోనిదియ గొప్పసుఖము. బాబా గారూ! ఆయిదేండ్లకుఁ బూర్వము యుద్ధమెపుడు ప్రారంభించెనో, యప్పుడే శిబిరతల తమకెంత వయస్సో జ్ఞప్తిలోనున్నదియా? అక్కాలమున మీచేతిక్రింద నేను ప్ర మున సేనలోఁ జేరితిని. తాము యుద్ధములోనిలిచిన మూఁడేండ్లు నాపై నత్యంత ప్ర జూపుచు వచ్చితిరి. పిదప దేహారోగ్యములేనందున నిపుడు రెండేండ్లుగ నింటఁ గూ యుండినను నా పరాక్రమము నేనుగ్గడించుచుండినందునఁ దమమాటయనాకు సాహ పడెను. కావుననే ధన్యుఁడనైతినని తమ్ము సత్కరింపవచ్చితిని. ఏమండీ! పోయిన మూఁడేండ్లుగ నింతటి యకృత్రిమ ప్రేమ నాపైఁ జూపుచువచ్చిన కారణంబేమి? పూర మందలి బాంధవ్యముఁదప్ప నితరకారణంబు నాకుఁదోఁపదు. బాబాసాబుగారూ! చూపినప్రేమకు బదులు నేనేమిసేయుఁదును? ఆదివాకుఁ దెలుపుఁడి. ఈ ప్రశ్నకు నుఁ

తమనుండియు వినవలెనని పృథ్వీధర మహారాజుగారి దర్శనమునకుఁ బూర్వము నేనువచ్చి, రెండుదినములిచట నిలువఁదలంచితిని. తమమానసమునకు సర్వస్వాతంత్ర్యమిచ్చి తెలుపుఁడి. తమకేహితమొనర్తును? మహారాజుగారినుండి తమకెంత జహగీరిప్పింతును? ఏబిరుదు నిప్పింతును? తెలుపుఁడి.

ధై:—ధైర్యధరుగారూ! ఇపుడుండుదానికంటె నధికమగు జహగీరు నేనొల్లను. మఱినాకు బిరుదుల పైనను నిచ్ఛలేదు. ఇఁక నే హితమొనర్తునను విషయములో నా మనసిరుకటయియున్నది. నా బిడ్డభామిని.

:— హా హా. బాబాసాబుగారూ! ఏమిమాటలాడునది? భామిని పూర్వము సేనాపతిగారికిఁ జేసిన యపకారము మఱచితిరి కాఁబోలు. వీరియెదుట దానిపేరుచ్చరించినచో వారికిఁ గోపమువచ్చును.

ధ:-- భామిని పూర్వమున వలదనిపలుకదా? మఱల నావార్త యెత్తినచో సేనాపతిగారాదినము వలెనే కినుకచే వెళ్ళిపోదురు.

:—మీ మాటలించుక చాలింపుఁడి. ధైర్యధరుగారూ! నా విజ్ఞప్తి యింతయ. ఆ దినమున నాబిడ్డ తమకు నవమానమొనర్చిన దానిని మఱచిపొండు. ఆదినమునుండియుఁ దనమాంద్యముమాని భామిని బుద్ధితెచ్చుకొనియున్నది. పూర్వవార్తలన్నియును మఱచి భామినిని బరిణయమాడి పవిత్రునఁ జేయుఁడి. ఇంతయ తమనుండి నేనడుగునది.

న:-- బాబాసాబుగారూ!

గీ. ధనికునుతనాకుయోగ్యయా, దారయగునె
సమరవిజయాంగనకున్నది, సవతియగుచు,
సుఖమునెటులిడు నిఱుపేదసుతనుఁబోలె
వలదు, ధనికునిసుతను వివాహమాడ,

నా యిరువదైదువేల జహగీరడుగుఁడి యిచ్చెద. మూఁడువదకముల యోధత్వమడుగుఁడి. పృథ్వీధర మహారాజు నాశిరముపై దానినిడిన క్షణముననే వానినివేఁడి దానిని మీ శిరమలంకరింపఁజేసెద. అంతయకాని తమపుత్రికా పాణిగ్రహణము మాత్రము నాకువలదు. ఆ దినమున “ధనికునినేఁ బతిగఁగొనియెద నధనుని వలదని” యాడినమాట నేవింటిని. అపుడే నేను బరిణయమాడినచో నాకపేదవానిబిడ్డను జేసికొనియెదనని నిశ్చయించుకొంటిని.

చ. మనముసహింపనోపునెటు మానినిధిక్కృతి......వహ్నియైహృదిన్
గనలుచునిల్చి నామనముఁ గాల్చుచునున్నది నాతిమాట నే
విన, విషమైననుఁదవిలి వీడక ప్రాణముఁ బీల్చసాఁగె ని
ర్ధనునిసుతన్ గ్రహించుచు ముదంబుగ నెయ్యముమీఱనుండెదన్.

బాబాసాబుగారూ! వలదు నాపైఁగినియకుఁడి. శీలధరుగారూ! నాయదృష్టము నిండు తమతో[illegible]గనున్నది. నేనీ యింటికివచ్చినది రెండవతూరియిది. ఇపుడునైతము వీరు

దుఃఖించునటులయ్యెను. ఇది నా గ్రహచారము. వీరి ప్రేమనందుచు రెండుదినంబులు సుఖముగ నుండవలెనని యిచటికివచ్చితిని. ఇదియును మొదటిదర్శనము ప్రకారమే యయ్యెను. వలదు, బాబాసాహెబుగారూ! అటు దీనులై నావైపునకుఁ జూడకుఁడి. నేఁజేయునది మేలైన పని. ఇదిముందుఁ గొన్ని దినములకు మీరును దెలియుదురు. శీలధరగారూ! ఇఁకనిచటనుండుట నాకు మేలుగాదు. గ్రామము వెలినుండు మామిడితోఁపులో మనగొల్లెనవేయింపుఁడి. ప్రాతఃకాలముననే మనమిచ్చటనుండి వెడలుదము. బాబాసాహెబుగారూ! తమయింటిలోని మహిషాసురమర్దనీ దర్శనము తీసికొని నేనువెళ్ళిపోను సెలవిండు. పోవుదము. శీలధరగారూ! దేవీదర్శనమునకుఁ బోవుదము.

(వారు వెళ్లుదురు.)

బాబా:—ఇట్టిదుఃఖవిచారము నాకెన్నఁడును ఘటించియుండలేదు. (వెళ్లును)

విలాస:— మందులేకయే దగ్గుమానె. సులక్ష్మీశ్రీధరగారూ! ఇఁక భామిని మీదేను.

లక్ష్మీశ్రీధ:—ననుఁదప్ప దానికి మఱియేవరుఁడు దొరకును? (వెళ్లుదురు).

(భామిని కుసుమ ప్రవేశింతురు.)

భామిని:—కుసుమా! నాకు నేఁడొక్కయాశయుండెను. సుఖపర్వత శిఖరమందితినని తెలిసియుంటివి. అయిన, నిపుడొక్కదెబ్బన నా శిఖరముపైనుండి క్రిందికిఁ ద్రోయఁబడినటులాయెను. కాదు కాదు. ఇఁకను నాయాశ నిలిచినది. పేదవానిబిడ్డను పెండ్లిచేసికొనియెదనని వారి నిశ్చయముకదా? నేనే యేల బీదబిడ్డనేల కాఁగూడదు? కుసుమా! పద, మనము మఱల పేదలఁబలె వేషములు ధరింతము. నీవు మఱలఁ బుష్పమాలవగుము. నే వనమాలనయ్యెద. రణాంగణ సమీపముననుండు నీ తోఁటలో మనముందుదము. ఆ సొమ్ములను బృథ్వీధరమహారాజుగారి వద్దకుఁ దీసికొనిపోవు నెపమున సేనాపతిగారిసరసకు మనము పోవుదము. విజయమంది సేనయెప్పుడు రాజధానికి వెళ్లునో యప్పుడు సేనతోఁ గూడియుండి బీదబిడ్డలవేషమున ధైర్యధరుని ప్రేమనార్జింతను. కుసుమా! ఈ సొమ్ములు నానుండి తీయుము. ఇంతటినుండి బీదబిడ్డనయ్యెద. ఈ చచ్చినసొమ్ములే నేఁడునాకు నపశకునములయ్యెను. సొమ్ముల వైభవమింతటి నుండి నే నెప్పుడేగాని నేఁజూడను. ఆ శవములను నానుండి దూరముచేయుము. నన్నిప్పుడే బీదవానిబిడ్డఁగఁ జేయుము. (సొమ్ముఁజూచి)

కం. నగలన్ని త్రుంచివేయుము
వెగటగు నీధనికవృత్తి విడుపుమయింకన్
బగఁగాఁ జూడుమధనమును
దగునని కడుబీదయగుచు దవునిఁబడయుమా.

(నిష్క్రమము.)

శ్రీ

మా నా ప మా న నా ట క ము.

చతుర్థాంకము - ప్రథమరంగము.

ధైర్యధరుని - శిబిరము.

శీలధర - సేవకులిరువురు.

శీలధర:—ఓరీ! మీరుకూడ సెలవు వేఁడసాగితిరియా? అటులైన, సేనాపతిగారి స్వంతము పనికినుండువా రెవరు? యజమాని తనపనిని దానే చేయవలెను, సేవకుఁడు సుఖమనుభవించుచు నింటనుండవలెను. ఇది బాగుగనగపడుచున్నదియా? యేమి?

1-సేవక:—అందఱికిని సెలవుదొరకెను. మేముమాత్రమిచట నడఁగిపడియుండవలెను. ఇదియన్యాయము కాదా?

2-సేవక:—మనసేనాధిపతులకు మూఁడుబంగరుపదకములపదవి లభించిన కారణంబున వారుమఱలి వచ్చిరి. అందులకుఁగాను సేనకంతయు నత్యంతానందమాయెను. వారుధరించు మూఁడు పదకముల వగడికి వందనములర్పింపవచ్చి పిదపనొక నెలసెలవందిరి. పోవలెనని యిచ్ఛయుండినవారెల్లరుఁ బోనగునని సేనాపతిగారు సెలవిడినారు. కావునమాకును సెలవియ్యవలెను.

1-సేవక:—ఈ యైదేండ్లగయుద్ధమునఁబడినాము. పరమేశ్వరుని కృపతోఁబ్రదికినాము.

2-సేవక:—ఇపుడొక నెల యింటిలోఁగూర్చుండి బిడ్డపాపలముఖదర్శనసుఖం బనుభవింపనిండు.

శీలధర:—నామనమునందుగూడ నెలదినములింటిలోఁ గాలముఁగడపవలెననియిచ్ఛయున్నది. ఒడంబడిక నైతము ముగిసెను. శత్రువులనుండి సెలవందితిమి. రణమైదానమువదలి వచ్చితిమి. సేనయంతయు నొక్కదారిగ రాజధానికి వెళ్లను. ... ... కావున సేనాధిపతులవద్దనుండు వారందఱును సెలవువేడినచో నేనింటికిఁబోయి స్వస్థముగఁ గూర్చునుటకు సెలవెటు దొరకును? నేనుస్వార్థసాధనపరుఁడని యనినను జింతలేదు. నాకు సెలవు దొరకకమునుపుమీకెవరికిని సెలవియ్యఁడనినేఁజెప్పను.

1-సేవక:—మీరుచెప్పకున్న మంచిదేను. అంతరాయము పలుకకుఁడి. మహారాజుగారి సరసనిపుడుండు వనమాలమాకు సాహాయ్యపడును.

2-సేవక:—మేముపోయినను మాపనితాను సేయుదునని పలికినది, దానిని జూడుము వనమాల యీ దిక్కుననే వచ్చుచున్నది.

(భామిని - కుసుమ వినోద. ప్రవేశింతురు)

1-సేవక:—మేము వేఁడికొనినరీతిగ మాకు సెలవు దొరకునుగదా?

భామిని:—మంచిదర్శనము నేనుమీకిదేవిషయముఁ దెలుపనుంటిని ఏయభ్యంతరమును లేదు మీరు సెల

వుమీద వెళ్లుఁడి మీనిత్యకృత్యమేమయినదియు నాకు మొదటనే తెలుపుఁడి.

1-సేవ:--నేఁజేయుఁదగిన గొప్పపనియేమియును లేదు. సేనాపతిగారియుడుపులు సవరించియుంచుటయంతయు.

భామిని:—ఈ పనిని నేఁ జేయుదును. [మఱియొకనితో] నీవు చేయఁదగినపనియేమి?

2- సేవక:—వానిపనికి నేఁదోడ్పడుట.

భామిని:—నాకుఁదోడ్పటకుఁ బుష్పమాలయున్నది.

2-సేవక:—అది గాక, వంటపని పైననే నధికారిగనుందును.

వినోద:—వంటవార్పులపని నేఁ నొక్కఁడనే చూచికొనియెదను. వెళ్లుము. సేనాధిపతితో నైతము మీరు సెలవుపై వెళ్లినను నేనొక్కఁడే మీపనిఁజేసెదను.

1-2సేవ:—మామనవిపై నేమియాజ్ఞయయ్యెను?

భామిని:—వెళ్లుఁడి! మీరు నేఁటినుండి సెలవుపై వెళ్లుఁడి.

సేవకులు:—పరమేశ్వరుఁడు నీకుఁగళ్యాణముఁ జేయుఁగాత [వెళ్లుదురు]

శీలధర:— నాకుమైతమొకనెల సెలవుపైనఁ బోవలెనని చెప్పఁదలంచితిని. కార్యావస్థ యెటులగునో యనుచింతదవిలినది.

భామిని:—నీ వొనరింపఁదగిన పనియెద్ది?

శీలధర:—నేఁ జేయఁదగినపని యిదియనినిర్ధారము లేదు. ఎల్లకాలమందును సేనాపతి సరసనుండవలెను పడినపనిఁజేయవలెను.

భామిని:—ఇదినిండ కఠినమైనపని. నేను బీదదానను. శారీరకష్టములన్నియునుఁ జేయఁగలముమే మిరువురము. గొప్పవారి కనుగుణ్యముగపను లొనర్చుచు వారికి సంతోషముఁగూర్చుట యెటుల? మేమెటులిప్పనిని సాధింపఁగలము?

శీలధర:—ఏమమ్మా! నేనిప్పుడుమూఁడేండ్లుగ వారిసరసఁ గొలువునున్నాను. అయిననొకదినమైనను, వారిహృదయ మెఱింగి పనియొనర్చివారిని సుప్రసన్నులఁజేయఁజాలనైతిని.

మూఁడేండ్లుగ నావల్లఁగానిపనిని మూఁడుదినములలో నీవుసాధించితివి. సైన్యధరుగారి మనమును నెటుప్రసన్నత నందఁజేయవలెనో, దానినినీనుండిమేము నేర్చికొనఁదగినదిగనున్నది.

వినోద:—ఈ విద్య నేర్చికొనిన వచ్చునది కాదు. గుణాధారమైనది.

శీలధర:—నాకేమియు వలదు. శీలధరుఁడును వెళ్లినను జింతలేదని సూచించు శబ్దము నీనుండివారి చెవులఁ బడినఁజాలును. నాకు సెలవుదొరకును. బిడ్డపాపలతో కొందుదినములు కాలము గడపివచ్చెదను.

భామిని:—నీవు వెళ్లవలెనని యుండిననాయభ్యంతర మేమియును లేదు. నాకించుక హెచ్చుపనియగును పిల్లపావలను గూడినీవుసుఖమున నుండ నిచ్ఛయించినపుడు వారిసుఖమునకు భంగము నేనేల గల్పింపవలెను?

శీలధర:—అటులైన నాపనికి నేర్పాటిటు లొనరించితినని సేనాపతిగారిచెవులలో వేసి నేఁటిదినమునుండి సెలవుపయోగించికొనియెద. మీయుపకారము నాపై హెచ్చుగనిలిచెను. (వెళ్లును).

కుసుమా:— భామినీ!

భామినీ:— పుష్పమాలా! ఇదియేమే? ఎంతగట్టిగ భామినీయనియఱచెదవు నాపేరువనమాల. మఱవ వలదుసుమా.

కుసుమ:— ఏమే నేను నీపుట్టినింటి పేరిడితిని, నీయత్తగారింటి పేరునా నాలుకకుఁ ద్వరలో నలవాటగును.

వినోద:— పుట్టినింట నుండునపుడు పుట్టినింటి పేరునఁ బిలువవలెను. అత్తగారింటనుండునపుడత్తగారింటి పేరునఁ బిలువవలెను.

భామిని:— అత్తగారిల్లు. పుట్టినిల్లని యిపుడే యేలపేరిడుచుఁ గూర్చుంటిరి? కుసుమా. వినోదుని వలెనే నీవును బలుమాఱు చేష్టలకు నారంభించితివియనితోఁచెను.

కుసు:— పలుమాఱెప్పుడే వనమాలా? ఏమే ధైర్యధరుగారిని విచారింపకనే వారియధికారమించుక వహించి వీరికి సెలవిచ్చితివి. అధికారిణివి నీవేయయినరీతి నాకుఁ దోఁపదా?

వినోద:— నాకు సైతమటులనే తోఁచెను. ఆసేవకుల నొందరఁ బోలఁగఁ జేసికొనుటకై భామినియటు లొనరించెను గాఁబోలు. కుసుమా నీవును నేనును రెండుమూఁడుదినములలో దీనికిఁ గన్నొత్తుదుగ నుందుము. మమ్మునది తోలివేయును. తోలివేయించి కొనుటకంటెను మనమే సెలవుతీసికొనుటమేలు కాదా? భామినీ! నేనొకటి మనవి చేసికొనియెదను నాకును నెలయో రెండునెలలో సెలవిప్పింపుము. నాచేయఁదగినపనియేమియును లేదు. ధైర్యధరుని నప్పుడప్పుడు నవ్వించుపని యంతయు. నీవుసరసముండు వారెప్పుడును హాస్యముఖులుగనే యుందురు. కావున వేఱుగవిదూషకుఁడేల?

భామిని:— ఇంతటితో ఛలోక్తులు ముగిసెనా? వారిరువురు నేఁటినుండి సెలవుపైఁబోవుచున్నారు, వినోదా! వారిపనులు చక్కఁగ నేర్చికొనుము. వెళ్లుము. కుచేష్టలుదప్పమిగత వన్నియును నేర్చికొనుము. పొమ్ము.

[వెళ్లును]

కుసుమ:— వనమాలా! ఆసేవకులకు నీవే సెలవిచ్చితివని ధైర్యధరుఁడు నీపైఁగోపగించినచో.

భామిని:— ఎన్నటికినిఁగినియరు.

కుసుమ:— నాకేమోభయమగుచున్నది. వారాగ్రహించినచో సకలకార్యములు చెడిపోవును. బీదదాన వలెయును పరాయిదేశమున వానివద్దనుండియును. సేవకవృత్తిఁజేయుచు, వాని యనుగ్రహమందడము మన పనిగనున్నది. ఇవియన్నియును నవిచారమూలకమునఁ బోవునుగదా!

భామిని:— ఇంతటి భయము నీకువలదు. నాయాకారముద్ర వానిహృదయస్థానమున మెల్లమెల్లఁగ స్థాపింపఁబడుచున్నది. ఎంతవఱకు నాపైఁబ్రేమ స్థాపింపఁబడినదోయని పరిక్షించుటకునై నేనారీతిగ సేవకులకు సెలవిచ్చితిని. ప్రియకరుని ధనాధికారములనుపయోగింప నిప్పటినుండియే కొంచెము కొంచెము ప్రయత్నించెద. అనఁగా మాయిరువురి హృదయాంతరప్రేమ తరంగముల తంతుల జతయొక్క స్వరమూలకమున మేళమయ్యెనో లేదో యని చూడవలెనుగదా?

కుసుమ:—నీయంతకు నీవే దీనిని జూడవలెను. నీనీయుక్తులు చక్కఁగ నెఱిఁగిన దానవుగావు. సేవాధర్మము గహనమని పెద్దలనరా? అనేకవేళలలో నీవు పనికిరానిమాటలనేకము లాడుచుందువు. ఎపుడు మాటలాడవలెనో యపుడు మూకిగానవయ్యెదవు.

భామిని:—కుసుమా! నీవు చింతసేయవలదు.

ఉ. నాలుకమూకినైనన, నయనంబుల మాటలనాడనేర్తు; ప్రే
మాలయమందు నాథువుని సాదరబుద్ధిని నిల్పనేర్తు; నే
మేలుగనన్ని కార్యములు మిక్కిలి యక్కర సేయనేర్తు; నా
మేలిమి నే నెఱుంగనేటు? మేలగు మాకు సరోజలోచనా.

కుసుమ:—ఉండినటులనే సేవకులకందఱికిని సెలవిచ్చిన కారణంబున పని హెచ్చగును. నీ వీకోమల దేహమున నీదిక్కు పుల్లనాదిక్కు నుంపఁజాలని దానవు. కష్టకార్యములు చేయఁజాలవు. స్వామి కోపగించినచో నిచటనుంటయు కష్టమగును.

భామిని:—ఏమే! నే నిచ్చట సకలకార్యములు నిర్వహించివారి నెటులరయిన సుప్రసన్నులఁ జేయఁగలను.

కం. పదముల సేవింతును మృదు
పదముల ధవునంతరంగ పద్మంబున్మన ష
ట్పదమయ్యెద ననురాగా
స్పదమఱుమని యెదను పలదు భయమింక నీకున్

[నిష్క్రమణము].

ద్వితీయ రంగము

ధైర్యధరునిశిబిరము - భామిని - ధైర్యధర.

ధైర్యధ:—నేనిన్ని దినములు సేనాపతిగఁ గార్యములొనర్చుచున్నానుగాని నేఁడు నే నొనరించినంతటి తప్పునెన్నండు నొనరించి యుండలేదు. పడినపందు ఱిక్కినఁజాలునని యెన్ని శిలఁషరుఁడటు వెళ్లిపోయెను! వాఁడు నాసరస లేని కారణంబున, సకలసైన్యమును నను జూచి లోలో నవ్వుచున్నారు. సేనయంతయును నాకుపందనములిడు సమారంభములో నేను వనమాలిని, నాసరసనుంచికొంటిని. ఇదియగొప్పతప్పుగఁ బ్రారంభమాయెను. వీరులు నాకునమ్రులై. ధైర్యధరా! భళి-భళీయను గౌరవశబ్దమొకటి యెందఱును ఘోషించుతఱి సైనికగొప్పమును గాపాడికొనుమనము నీకుఁ లేకపోయెనా? సైనికులు విషయమే మను కొనుచుందురు? మూఁడుపదకముల యధికారియయ్యు నిరువదైదు లక్షల జహగీరుదారుఁడయ్యు సేనాపతిగ నిక్కెనని సర్వులు దూషింతురు. నేనేమి సేయుదును? పేటువేలు దారుల నుండి నేనవచ్చి వందనములర్పించు వేళ, వనమాలి తన దొంగచూపుల నన్నుఁ జూచెను. కపోలములు స్మిత చంద్రికలు ప్రసరించునటుల చిఱునగవునగుచు నన్నెద్దియోయొక ప్రశ్న విచారించుచుండెను. వీరుల నెవరినిఁ జూచినను వనమాలివేషమును ధరించివచ్చినవారింబలె

నా కగపడుచుండిరి. వీరపురుషులారా! మీయెడ నేను శతాపరాధిని. సహస్రాపరాధిని. నాకుఁ బిచ్చిపట్టించిన యీ తరుణీవేషము నా మనమును భ్రమింపఁజేసి మిముఁజూచు నపేక్షకంటెను, మిమ్ము లక్ష్యముసేయక యీ వనమాలీముఖకమలమును నిర్లజ్జతఁ జూచుచుంటిని. మఱల దాని యస్పష్టమైనట్టియు నర్థోచ్చారణము గలిగినట్టియు ప్రశ్నలకు నోటికి వచ్చినరీతిగ నుత్తరములిచ్చుచు నిలిచితిని. ఇది మీకును నాకును మన యోధుల నడవడికకును శ్రేయస్కరము కాదుకదా? వనమాల యించుక దూరమరగినపుడు, దీనితో నింతగ మాటలాడునది నాకుఁ దోఁచెనెటులయని నా యంతకు నేనే విచారింపసాగితిఁ; మఱల దాని కపోలరుచి తరంగజాలము లొక్కొకటి యూఁగుచు నా నాలుకను నటింపఁజేయుచుండెను. దానిలజ్జయు నామాటలు నిండిపోయెను నిజము. ఇది నిజము.

ఉ. ఫాలతలేందుమండలప్రభల్ స్మరసాగర వీచులెచ్చగాఁ
గాలఁగఁజేసె నా మనముఁ గోమలి యీ వనమాలి యందునన్
వాలగఁగన్నుఁదోయి నిడువాలులుగా నొనరించు నా హృదిన్
జాలుగఁ గ్రుచ్చి ధీరతను జాల్కొనఁజేయఁగఁ జాలెనీరుగన్.

నా మస్తకముపైనుండు నా పగడీరుమాలయును చంద్రుని సాన్నిధ్యమువలన నింతటికష్టము లొదవెను. (పగడీ చేతిలోనుంచికొని) చంద్రా! నిన్ను నేనింతగ సన్మానించి శిరముపై నిడికొనిన యుపకారమునకు బదులు నీవు నన్నింతగఁ గారించెదవా? ఒకసమయమున నున్నత పదవికి హెచ్చి శ్రేష్ఠుఁడనైతినని యున్న తుదకు నా శిరముపై మిరియములు నూరకపదల వుగదా? దీనియనుభవము, చంద్రా! నీవు నాకుఁ జక్కఁగఁ దెలియఁజేసితివి. చూడుము. శిరమునుండి కిందికి దించినవెంటనే నీ వెంత బలహీనుఁడవైతివియో చూడుము. భ్రాంతిగ దిట్టించి నన్నుఁజూడుము. నీనుండి నాకు మదనబాధ యెట్లు హెచ్చునో చూడనిమ్ము. నేఁడు నే శుద్ధుఁడనైతిని. దీనిని విచారింపవలెను. శిలధరుఁడును మఱియు నితరసేవకులును నా సెల వందక వెళ్ళిరెటుల? వారికి సెలవియ్య నీ వనమాలియెవతే? ఈ చంద్రునిఁ దలమునఁ దిడించినాను. అదియిపుడు రానిమ్ము. ఎంత బాధించెదనో చూడుము. గొప్పసేనకు సేనాపతియైన వాఁడొక పిల్లవాడు బొమ్మయని తలంచితివియా? అదియేమి యింకను రాకయున్నది? శిలధరుఁడును నితరసేవకులును నెటువెళ్ళిపోయిరి? వారికి సెలవెవరిచ్చిరి? నేనొంటరిగ నిచట నెటులుండుదును? నా యొదుపు లెవరుదీయువారు? ఎవరును లేరా యిచట? అందఱును చెవుటివారైరాయేమి? ఏసేవకు లిచట లేరాయేమి? (పరదాలో. మహారాజా! నేనిపుడు వచ్చుచున్నాను. నా చేతనున్న వినకట్టి నేనిపుడే యొచటనో యుంచినాను. చక్కఁగ వెదకితెచ్చెదను.) మంచిది మంచిది. వేగమెరమ్ము...హా! హా! ఏమిచమత్కారమిది. “ వేగమెరమ్ము ”ను శబ్దముసైతము కోపబలమున నా నోటరాకపోయెను? హా! (పరదాలో) (“ నేను వేగమె వచ్చుచున్నాను మహారాజా ”) అంతటి యవసరపడవలదు. సావకాశముగ······త్వరగ...... ఏమిరా······నా కోపమంతయును నొక్కుమారిగ నెటుపోయెను? వనమాలా! నీ యొక్క రెండుశబ్దములే నాకు శాంతత్వముఁ గలిగిం

చెను. వీవనవినిరి చల్లఁజేయనేల? పూర్వకాలమందలి రథుల మహారథుల ధనుష్టంకార ధ్వని విన్నంతనె ముక్కుడిసేన వణఁకుచుండెను. బాణ ధనుష్టంకార సాహాయ్యము నందకయ, వనమాలా! యీ వేళ నంతటి పరాక్రమము నాపైఁ జూపితివి. నా యావేశము, క్రోధము, నా యోగ్యత్వమును నీ శృంగారముచే నొకదెబ్బను బోఁదోలితివి. నవరసములు ప్రేమాలయమునుండి ప్రేమతేజమును బొందును. నా ప్రేమయు జ్యోతిర్మయమై యుండుననది నిజము. కానిచో ప్రేమయొక్క ధ్వనిమాత్రము వినినతోడనే దీనదాసునిబలె నా క్రోధమంతయు నడఁగిపోయెనేల? ప్రేమసుఖము నాకవ్యాహతముగ నిపుడందనాయెను. ఇపుడు యుద్ధబాధలు లేవుగదా? ప్రేమచే విడువఁబడినఁగదా కరుణరసబాధ హెచ్చును. సర్వవిచారములకును, సర్వవికారములకును, సర్వయుద్యోగములకును, సర్వగుణములకును మూలాధారము ప్రేమయే. హెచ్చనేల ప్రేమలేనితావు జగమందే లేదు. ఇట్టి ప్రేమవలలోఁబడిన సేనాపతి ధైర్యవర్మయు సర్వసైన్య సమక్షమున నేమోయించుక శృంగారచేష్ట యొనర్చినందులకు సేనయంతయు నవ్వెరేల? సైన్యమూరక నవ్వరనినచో నాకు నంతటి విషాదము కలుగనేల? నిజముగ నాదేమియుఁ దప్పు లేకున్నను నేనూరక నా యానందమునుఁ బోఁగొట్టఁజూచితిని. అట్టి యానందము నాకుఁబోయెను. ఆసుఖము దారి బహిరంగముగ ద్రొక్కనిచోఁ బురుషార్థమేమియుఁ గనఁబడదు. ఇపుడు వనమాల వచ్చినతోడన దానికి స్వచ్ఛముగఁ దెలిపెదన. "నీవు నవ్వులకు నెలవిడినందులకు నేను బొత్తిగ సంతసించితిని" యని తెలిపెదను.

గీ. జనులనయనోత్సవంబుగ సర్వరసము
లొక్క శృంగారరసమున నొప్పుచుండు
నింద్రధనువున వర్ణము లేకమైన
శ్వేతవర్ణంబునగుచును జెలువుఁగనవె.

అదిగనుము. వనమాలవచ్చెను. క్రోధమనువస్తు వేగ్రామములోనిదియో నాకునిపుడు స్మరణకు సైతమురాదు. (భామిని ప్రవేశించును)

భామిని:—నానుండి యించుక తప్పయినది. ఆ వీవన యెచటనుంచితిననునది స్మరణకురాలేదు. ఇఁక ముందు ప్రతియొకపదార్థమును మంచిస్థలములోఁ బెట్టఁ బ్రయత్నించెద. మముబోలు బీదలయిండ్లలో వస్తువులుంచు నవశ్యకత యేమియునుండదు. ఏవస్తు వెచటనుంచినను మఱపురాదు. ఇంతటి శ్రీమంతత్వమునుఁజూచి నేను భ్రమచెందితిని. తత్కారణంబున సేవకావృత్తికి నంతరాయంబు గలుగుచున్నది. కినుకవహింపవలదు.

ధైర్య:—(స్వగతము) నేను కోపగించితినని తెలిసి యిది మంచిమాటలాడుచున్నది. లేనికోపము దెచ్చికొని కొంతకాలము మౌనమునుండెద.

భామిని:—(గాలివిసరుచు) నాపైఁ (ముఖము త్రిప్పి కూర్చుండును) కోపము తీరదుకదా? నాచేత నెంతవరకగునో యంతవఱకు సేవచేసెద. పరాయిస్థలమున శ్రీమంతునియింటిలో సేవఁజేయుచు నెటులుండవలెనో దాని నిచట నేర్చికొనినరోజుల్లా [illegible]

తోషమగును. అతఁడు ముందు నాకేమగునోయను చింత దూరమగును. మహారాజా! నిజము విశేషకష్టపడి నానుండి సేవపుచ్చుకొనుఁడి. సేవాధర్మము నేర్పినచో నే మీ యుపకారము స్మరించుచుండెద.

ధైర్యధః—వనమాలా! నీవు సేవావృత్తికి జన్మమెత్తితివని నాకుఁదోఁపదు. నీవిటు గాలివిసరుచుంట నాకెటులనోయున్నది.

భామిని:—ఎచటఁ దప్పొనర్చినను నాతప్పుఁ దిద్దుచుండవలెను.

ధైర్యధః—గొప్ప తప్పయినది.

భామిని:—అదియేద్ది?

ధైర్యధః—నీవిటు కూర్చుండవలెను. నేనటునిలచి నీకుఁ గాలి విసరవలెను. ఇచటఁ గూర్చుండుము. నేను జూచి గాలివిసరెద. ఏమి? దూరముపోయెదవు? కోపముదచ్చెనా యేమి? (స్వగత) నేన వసరపడి యేమోయొకటి యంటిని.

భామినీ:—పెద్దపెద్ద శ్రీమంతులు స్వేచ్ఛానువర్తులు. వారి చిత్తవృత్తి ననుసరించుట నిండుకష్టమని నా నాయన్న చెప్పుచుండెను. తాము మూఁడుపదకముల యోధులు. ఇరువదైదులక్షల జహగీరు దార్లు మూఁడుపదకముల యోధులు. మీరా, గాలివిసరువారు? నేను విసరించుకొనుదానవా? శ్రీమంతులు తామేకష్టపడువారునుగారు. వారేపని చేసికొనినయెడల నసుఁబోలుబీడది యెటు. పని నేర్చికొనవలెను?

ధైర్యధః—నీవు పని నేర్చికొని యేమిచేయవలయును?

భామిని.—ఎవరోయొక శ్రీమంతుగారి రాణివద్ద సేవకు నిలువవలెను. నేను విలాసధరుని యాశ్రితులలో నుండుదానను. ఆ మహారాజును నాకుఁదెలుసును. నా నాయన్నమనసులో విలాసధరుని పెండ్లాము చెల్లెలగు భామిని........బీదలజన్మగాధ శ్రీమంతులచేఁ జిక్కుటయకదా? నేనిది మఱచితిని. నాతప్పు క్షమింపుఁడి. ఇఁకముందు తమకేలాటి శ్రమయిడను.

ధైర్యధః—అదియెటులగునే? ఆ భామినిపేరు వినఁగనే నా కాగ్రహమువచ్చెను. ఆ విషనామము వనమాలీ మధురాధరముల నుచ్చరించుటవల్ల నాకంతటి దుఃఖము ఘటిల్లలేదు. ఆ నామము నీ ముఖకమలమునందెంత తిరుగుచుండినను నీ యధరామృతమునందెంత పొర్లాడినను, విషము విషమేను. మంచిది. ఇఁక నీముందు వార్తఁదెలుపుము. ఉరకైతివేల? ముందు తెలుపరాదా? వనమాలా! వాసరసనిటు మానమువహించుట యనఁగా భామిని విషనామము నాచేఁ బలుమారు లుచ్చరింపఁజేయవలెననికాదా? దానికి సిద్ధుఁడుగ నున్నాను. అటులైన ముగిసెనా? ముందువార్త తెలుపుము. ఎన్నిమారులు భామిని భామిని యనవలెను చెప్పుము. చెప్పఁ గూడదా? భామినీ, భామినీ భామినీ.

భామిని:—ఆ భామిని సేవకావృత్తిలో నన్నుంచవలెనని నాతండ్రి సంకల్పము శ్రీమంతులయింటిలో నెటులుండవలెనననది నేర్చికొనుటకు నిచటఁ నన్నుఁజేర్చెను. మీనుండి నాకగు నుపకార మిదియేను.

ధైర్యధః—నీవు నాసేవ నీవయి చేయుచున్నావు. ఇది నాపై నీయుపకారము. ఆభామినిసేవలో

యుండుటకు కారణము నీకేమియును లేదు. నీతండ్రి నీకట్టిపని ముగించవలెననిన నేనే నీ తండ్రి వద్దకువచ్చి నీ విషయమున:—

భామిని:—నా నాయన్న చెప్పినను చింతలేదు. నేనేమో మీకు ముందు కాఁబోవు భార్యవద్ద సేవకురాలనై యుండెద. భామినివద్దనుంటకు నాకు నెంతమాత్రమిచ్ఛలేదు. అదియునుగాక యా భామిని నిండుగర్విష్ఠియని నే విన్నాను.

ధైర్యధ:—శ్రీమంతుల గర్వముతో నిండినదది. నీకును దానికిని నొకక్షణము సరిపోదు.

భామిని:—మాదినవారినఁ బోఁచిన్నపిల్ల యాడుచుండును.

ధైర్యధ:—బొత్తిగ నిజముది. భీకలనది కసవుగఁజూచును. దానిగాలి సోకుఁడంతదూరముననైన నిలువ నెన్నకు.

భామిని:—పెదవిమీద పడిన నేలకొనుపండువు, నాలుకలోనికిఁ ద్రోయునంత, దానిసేవఁ జేయవలసి వచ్చును.

ధైర్యధ:—ఆ సోమరి శ్రీమంతులు బీదలమీదనుకొలు వియుచు జన్మమెత్తినవారు. నీ వెప్పుడేగాని యా భామిని సేవకురాలవుంటివేని యొక రెండుదినములలో నమ్ముఖిరిగిపడుదువు. నీవంటి సుకుమార దేహవు మృత్యుముఖమునఁ ద్రోయు ఘాతకమునకు నీతండ్రి సులభముగాక మానఁడు.

భామిని:—మహారాజా! ఇదినిజము. అటులగును నిజము. అమ్మా వలదు నేనా భామినీసేవలో నుండనే రానుండను. ఆ గర్వ శ్రీమంతుని యాపిల్ల నాప్రాణము, నాకు వలదనిపించుము. శ్రీమంతుల యింటి నౌకరియనఁగా, ప్రాణకంటకము. శ్రీమంతత్వముతో నిట్టిదోషము దైవము గల్పించియుండునని నాకుఁదోఁచెడు. శ్రీమంతుఁడయి రెండుదినములయినను సేవకులించుక సమీపమున లేరేని వెంటనే వారిప్రకృతిమారును. ఒకవేళ గొప్పయుద్ధమున నపజయమయ్యేనేని సేవకులపైన ఘర్జించుచుందురు. మఱల నైవమప్రకృతిని వాలినరుమాలను గుడిప్రక్కకుఁ ద్రోయును నొకవనమాలి, కావలసివచ్చును. మహారాజా! వనమాలియవతారము రెండుదినములలో ముగియును. ఈ యుపకారము దైవముపైనున్నది.

ధైర్యధ:—ఎవరియుపకారము? ఇఁక నా చెవులుపిండి బుద్ధిచెప్పువారెవరున్నారు? కన్నులుమందువేళ పురుషునకుఁ జూరుకుమందువేసి స్వచ్ఛముచేయుయుక్తి యాఁడువారే సాధించునది. ఏదేవుని యుపకారము నీపై నిలిచినది? చెప్పుము. సిగ్గువలదు, పలుకుము. నాయందేదోషము నీకగపడినటో యాదోషమును బలుమాఱుగ్గడించి తుదవఱకుఁ బలుకుచుండుము.

భామిని:—తమదోష మించుకైనను నాకుఁదెలిసియుండినచో నేనెట్లు సంతోషముగ మిము సేవింప నేల వచ్చుచుంటిని? మీయందు దోషమేమియును లేదు. శ్రీమంతత్వమించుక యగపడుచున్నది. మఱియు శ్రీమంతుల భామినుల నైజస్వభావము వదలింపనైనను, లేక సేనాధిపతుల పాదములందుఁ బడియుంటనైనను నుండుదానను. అనఁగా దైవముయొక్క యుపకృతి నాయందు హెచ్చుగనున్నది ఎవనికోయొక శ్రీమంతునకు నన్నిచ్చి వివాహముఁజేయు కోరిక నాతండ్రికిలేదు. అటులనే నాకును శ్రీమంతుని వివాహమాడుతలంపు కలనైనను లేదు.

ధైర్యధ:—పృథ్వీధర మహారాజుగారి సేనాపతి, మూఁడువదకముల యోధుఁడు. నిరువదైదులక్షల జహాగీరువారుఁడు. మఱియు శ్రీమంతుఁడుగ నేనున్నాను. ఈ ధైర్యధరుఁడు, యోధుఁడును కాఁడు,

జహాగీరుదారుఁడును కాదు. శ్రీమంతుఁడును కాదు. అట్టి సేనాపతిని నీవు తుచ్ఛముగఁ జూడ నేల పలుకుము. ఈధైర్యధరుఁడు నీకంటె దరిద్రుఁడు. దీనిని మఱువకు.

భామిని:—తుచ్ఛమును గొప్పను భేదించునట్టి బుద్ధి యెట్టివానికేల వచ్చును? నాకంటికేమో ధైర్యధరుఁడే యోగ్యుఁడని యగపడును. జహాగీరుదారుఁడని యగపడును. శ్రీమంతుఁడని యగపడును.

ధైర్యధ:—అది బొత్తిగఁ గాదు. నేను బీదవాఁడనే నేను. ఆజన్మము బీదరికముగఁ బేదవానిగ నుండెదను. ఇదియు నాయిచ్ఛ. " ఇరువదైదువేలల జహాగీరు నాకు లభించెను. మఱియు పీతాంబరవస్త్రములు నా శరీరమలంకరించెను. ఇంతవిభవముగల శ్రీమంతత్వమను సుఖసాధన చక్రములో నేను చిక్కితిని " ఇటు నీవు తెలియకుము. శ్రీమంతత్వము నేను స్వీకరించినది శ్రీమంతులు పనిసేయువారుగ నుండవలెననియుఁ బనికి విలాసములోఁబడి పొర్లునట్టులఁ జేయుటకును మంచిపను లొనరింపఁ జేయుటకును నిశ్చయించితిని.

భామిని:—ప్రతియొక శ్రీమంతపురుషుఁడును శ్రీమంతత్వ ప్రారంభమునఁ బలుమాఱు లిట్టిదిగఁ బలుకుచుందురు. కొన్ని దినములకా శ్రీమంతత్వమును గుర్తించిన పిదప, నితర శ్రీమంతుల సహవాసము హెచ్చారాత్రములందయి, యెట్టివారును కర్తవ్యకార్యములు వదలి, నిజముగ శ్రీమంతుని దుర్గుణముల నాశ్రయింతురు. తమకిపుడా శ్రీమంతత్వము వ్యర్థమైనది. ఇది నూతన శ్రీమంతత్వ లక్షణము.

ఉ. నీరధిపుత్రి శేషభర్తనదె నీరజమందిర కాదె? విశ్వస్ర
ష్ట్వారిజనేత్ర భర్తముఖవారిజపఙ్క్తిని నాట్యమాడెఁగా?
మారవిరోధిమస్తకము మానక త్రొక్కెనుగాదె గంగ? యా
తీరున, లక్ష్మి పూరుషులఁ దీవ్రగతిన్ వలఁ ద్రొక్కింపఁ జేసెడిన్

ధైర్యధ:—వనమాలా! నీవు పలుకునది యబద్ధము గాదు. అయిన జాగ్రతగల బీదవాఁడు శ్రీమంతుఁడైనచో శ్రీమంతత్వమంతగఁ జాటింపఁడు. పనికిమాలిన శ్రీమంతులు దుర్వ్యసనములందు శాశ్వతముగఁ బడియుందురు గావున వారు పడరు. స్వతః శ్రీమంతుఁడైనవాఁడు పనికిమాలిన శ్రీమంతుల వైభవగర్వమడఁగఁ జూడవలెను. దుర్జనుల శ్రీమంతత్వము రోగముపైన సుజనుల శ్రీమంతత్వము తప్ప రెండవ మాత్ర యౌషధమట్టునకు నంటదు. శ్రీమంతత్వమను మంటిని శ్రీమంతులే తీయవలెను. శ్రీమంతత్వమను బలమైనసూత్రము దుర్జనేతరుల స్వాధీనమగువఱకు నెంతటి గొప్పకార్యమును జేయుటకు రాదు. ఇటుల చేయవలెననియే యీ జహాగీరునే స్వీకరించితిని. నీవు శ్రీమంతురాలవు గావలసిన యవశ్యకత లేదు. శ్రీమంతత్వము వచ్చిన పిదప నా చర్యయుఁ జెడునేమో యను భీతి నీకుఁ గలిగినరీతిగ నాకును గలిగినది. కార్యవశుఁడయి యీ శ్రీమంతతనము స్వీకరించినాను. ఆ సంపర్కముచే నేను మదోన్మత్తుఁడను గాను. అటులయినను వానుండి దానిని వదలించుపని నీపైనుంచుదును. అప్పుడే నీవు త్వరగా రాలేదని నేనెట్లు కోపబడితినో యాకారణమిదియే సుమీ. ఈ పగడీయును సంగరేఖయును నీవు నీ చేతులతోనే తీయుచుతోడల నాయునము తృప్తిపడదని నా నిశ్చయము. వీనినిఁ దీయుము. శ్రీమంతత్వ బంధనమునుండి నన్ను ముక్తునిఁ జేయుము. (రుమాలతప్ప నితరవస్త్రములు తీసి భామిని వానిని

చేతుగొనుచును.) పురుషులు తెచ్చికొనిన వైభవబంధము స్త్రీలిట్లు ధరించుదురుకదా? పురుషులకు వైభవమువచ్చినను దానిని నాఁడువారివశపఱచి తామున్నచో నేమియును తెలుపు రాదు. పతితులను బవిత్రులనుజేయు నధికారము పురుషులకంటెను స్త్రీలయందు దైవము హెచ్చుగ నిడినాఁడు. వనమాలా! ఈ విభవముండి నేనింతకు పతితుఁడై యుంటినేనియెడల నన్నుఁ బావనునిఁజేయు సామర్థ్యము నీయందు లేదా యేమి?

భామిని:— కోపము కాదు. ఏమో విచారించితిని. మీరు నటులనే భామినినిఁ బవిత్రురాలినిఁ జేయరాదేల?

ధైర్యధ:— అవియట్లుకాదు. నన్నుఁ బావనునిఁజేసి తీసికొనుపని వనదేవతదియని పూర్వముననే నిశ్చయింపఁబడినది. వనమాలా! నేను యోగ్యుఁడను. యోగ్యుల రాజమార్గమొక్కటియ నాకుఁ దెలియును. నన్నుఁ బావనకార్యమునందు నియోగించుపని వనదేవతదిగ నున్నది. ఇతరుల పని కాదు. శ్రీమంతిని తెలుసుకొను విషయమంతయును గ్రహించి యాఁడువారు పురుషులమసమును బోఁదోలవలెను. భామినినిఁ బోలువారిని బవిత్రలను జేయవలెను. ఏమి ఉసురు తెల్లఁగిసిలివియా? ఈ నా మస్తకముపైనుండు చంద్రునిపైతము దింపుము. కానిచో, నేనే నా చేతులార దానిని దింపవలసినదిగా నుందును. అయిన......

భామిని:— దానిని దింపుటకై నన్నేల నియమింపవలెను?

ధైర్యధ:— వనమాలా! ఈ నా జగము నీపైనున్నటుల నే తెలిసినాను. నీ కోమలహస్తస్పర్శయైన తప్ప నేనును నీచేతులింతక స్పృశించినచోఁ గోపమేల? ఈ వెషవాతమేల? ముఖచంద్రశస్త్రవని నీచేతులార, దానిపైఁబడవలెనని కోరితిని. ఇఁక నాలస్యమేల?

భామిని:— అయిన నాచంద్రుఁడు నాకగపడినచోఁగదా నేను దానిని దింపఁగలను? నేను బలుమాఱు లాచంద్రునిఁజూడఁ బ్రయత్నించితిని. ఎటులొనరించినను వాఁడు నాకగపడఁడు.

గీ. భూషణంబగు చంద్రవి, భూతి నాకు
గోచరముగాదు ముఖసూర్య, గోళతేజ
మెల్లదిశలను వ్యాపించి కొల్లఁగొనియె
నితరవిభవమునంత నహీనమహిమ.

ధైర్యధర:— గీ. రవియునేనైనఁ జంద్రకరంబులెటుల
బిచ్చివానిఁగ నను జేసి పీచమడఁచె
గగనతలమున సాధింపఁగనని పనిని
చంద్రుఁడీభువి సాధించెసాహసమున.

నీ ముఖసదనమునఁదప్ప నితరస్థలములం దాచంద్రుఁడెటు నిలువఁగలఁడు? అకారణముగ నీతో నే ద్వేషించుచుందును నిజము. ఇదియనిజము, నీ చేతులతో నే చంద్రుని నామస్తకము పైనుండి తీయఁజూడుము. నిజమటులనే నేనారీతిఁ బలముఁబట్టి కూర్చుండెద.

భామిని:— (స్వగతము) ఆ చంద్రుని నెన్నిమాఱులు మోముఁజూచినను నామోహము హెచ్చుగుచున్నది. నాచేతులతో నే దానిని దూరముఁద్రోయ నేనెవ్వుడును యత్నింపను.

ధైర్యధ:—ఏమీ! నాహితమీరంతమక్కై నను సాగనియ్యవా?

భామిని:—(స్వగతము) ఇప్పుడేమనేయుదును? (ప్రకాశము) మహారాజా!

మ. శశిసూర్యప్రభ లెల్లదిక్కులను దివ్యత్కాంతితో నిండఁగా
వశమేఁ గానఁగ వానినిన్! వనితకున్? బాటింపవేదీనినిన్?
శశిసూర్యప్రభలుండు మీపద సరోజంబుల్ హృదిన్ గాంచి నా,
కుశలత్వమ్మున సేవఁజేయుదును మీకున్; యోధవీరాగ్రణీ.

(ధైర్యధరుని ముచ్చెలుఁ దుడుచుచు నిలిచియుండును.)

ధైర్యధ:—వనమాలా! ఇదియేమిపని? ఏమే! ధర్మసాధనకునై నా పురుషార్థస్వాతీనమెల్ల నీయందు వేగమే యుంపఁదలంచినాను, ప్రేమసత్వమున నాశరీరముపై నధికారమునదప మొదటనే యారంభించితివి. ఇప్పుడీసేవయేమి? వలదు వనమాలా! వలదు ఇటు నాసేవఁజేయవలదు. నాకంతటియోగ్యత లేదు.

గీ. సహజప్రేమాతిశయశక్తి సాధనమున
నన్నుఁ గెల్చితివీవు నీమన్ననలకుఁ
బాత్రుఁడను నేను దాసుఁడై పాదసేవఁ
జేయ సెలవిమ్మ నాకు నో చెలువమిన్న.

(పరదాలో) వనమాలా! ఏమే వనమాలా! వసంతవోత్సవమునకుఁ బిలువ నీ గ్రామజనులు మహారాజుగారి దర్శనమునకునై వచ్చినారు ఈవార్త మహారాజుగారికి విన్నవింపుము.

భామిని:—వారెవరో వచ్చినవారు నేఁ జూచెదనిమ్మ. (వెళ్లును)

ధైర్యధ:—వసంతోత్సవ మిషఁ దప్ప, నితరకార్యములనుగూర్చి యొకరీసమయమున వచ్చియుండినను వారిముఖముఁ జూచుచుండలేను. వనమాలా! నీకేల శ్రమఁ దీనికై యోగదవు? ఎవరువచ్చినారో నేనే చూచెద. (వెళ్లును.)

తృతీయ రంగము.

ధైర్యధర శిబిరము

ధైర్యధర - విలాసధర - లక్ష్మీధరులు

లక్ష్మీ:—(స్వగత) సేనాపతితో, నేమాటలాడునప్పుడు శుద్ధమూర్ఖునిబలె నేమేమో మాటలాడుచు ముఖ్యముగు సంగతినిఁ దెలుప, నేమఱచితిని. విలాసధరుఁ డెంతయో నాకు నేర్పెను. అదియంతయును బోరగిల్లిన కడవపైనీరాయెను. ఇప్పుడన్నియును జ్ఞప్తికివచ్చెను. భామినిపై నాకుఁ గల విరోధముఁ దీర్చికొనుటకై వానికి నేనదిచెప్పక తప్పదు. "వనమాలను బోలుబీదదాని నడవడికసైత మటులనే యుండును. కావుననీవు జాగ్రత్తగనుండుము పేదవాఁబిడ్డ శీలమునఁ గుశీలత వహించును. ఇది శ్రీమంతుఁడగు వానికిఁ దెలియుననిఁ" చెప్పవలసినదిగ నుండెను. ఎందుకు నావంద్లుపట్టికొని పోయెను? ఆవిలాసధరుఁడిఁకను వానితో నేల గుసగుసలాడు

యుండును? మంచిది. వారిరువురికిని భవనములోఁ గూర్చుండి మాటలాడుచు నిలిచినారు. వారియిచ్ఛ యటులనే నిలిచియుండవలెనని గాఁబోలు. అటులనిలుచుట నా ప్రాణాంతకమేను. శ్రీమంతుల మగుమేము, దినదినము, గడియగడియయు, మెత్తలపైఁబరుండి పొర్లాడుచుండవలెను. గాని కాళ్లుముడిచి రెండుకాళ్లను గంభములబలెఁజేసి దానిపైశరీరము నిలుపవలెనా? ఇదిబహుశ్రమ కలిపవిచేయు వారింబలెఁ బనిఁజేయను దరిద్రులుగా వించికొనిన యుక్తియిది. నాకిదియెంత మాత్రము మంచిదని తోఁపదు. వారింత ప్రొద్దైనను నిలిచియుయున్నారే యదియెటులు? సృష్టికాలమున, విధాతనయనములు మూసినపుడు, దారిద్ర్యదేవత వానిశిరములో దూరకున్న జన్మమెత్తినప్పటినుండి మమ్మునెటులఁ బడిపొర్లుచుండు లాగొనరించెనో, యటులనే యెల్లకాలము నండఁబడి పొర్లుచుండ వలెనని నియమించి పంపుచుండెను. ఈదిక్కునుండి యాదిక్కునకుఁ బొర్లుట, కొన్నివేళల వీపుపైఁబరుండుట, హెచ్చయినచో బోరప్రాకుట, కొన్నిసమయములో మోకాళ్లపైనడచుట యివియన్నియు సరియేను. ఆదిక్కున కీదిక్కునకుఁ బోవు బాధ శ్రీమంతులెటు సహింతురు? ఈరీతిగనిలువ వలెనను విషయము వచ్చినచో. సృష్టినిర్మాణ కర్తయగు దైవము శ్రీమంతుల యనుకూలాననుకూలములు యోచింపలేదని చెప్పదగినదిగ నున్నది. ఇదిసృష్టికాలములోనే వానిధ్యానములో రాఁదగినదిగ నుండెను. నాశారీరమాంసము వెన్నముద్దవలె మెత్తగనున్నది. ఇదిమంచిదేను. అయిన నీయెముక లేలయింతకఠినములుగ నుండవలెను? లోనుండి యెంతగఁ గుచ్చుచున్నవి! దైవమా! నాయెముక లొలిచినయరటి పండువలెఁ జేసియుండినయెడల నీపనిజరుగుచుండలేదే? లోనుండి యీయస్థి ఖల్లెములు పైనుండెడు తోళ్లగుండ్లు నాయంగమెల్లఁ బొడుచుచున్నవి. దేవా! ఈపద్రజములు పూలవలెఁ గోమలముల నేలఁజేయనైతివి. శ్రీమంతులయంగములందంటి యుండుపలుచనినూనె రూపము బంగరునేల జేయనైతివి. ఈచిత్తరుమెత్త క్రిందిభూమి, ముచ్చెలలోన నైతము నా పాదములకు నొత్తుచున్నవి. దైవమా: ఈభూమిని తాళ్లతోను మట్టితోను, జేయుమని నీకుఁజెప్పిన వారెవరు? తారామండల నిర్మాణకారణమున దైవమునైతము సర్వశ్రీమంతుల ధనవ్యయమొనరించి పిదపనీపృథ్వీ నిర్మాణకార్యమపుడు నిజముగ భికారియైయుండెనని తోఁచెడు. దరిద్రదేవుఁడుతప్ప భారముగలతాళ్లను మలలమట్టియు భూదేవి యురముపైమోపువాఁడెవఁడు? అంతటిశ్రమ కెవరోర్తురు? దేవా! నన్నుఁబోలెడినొక శ్రీమంతుని, నించుకనీవావేళ నీగురువుగఁ జేసికొనియుండినచో, రెండు రెండు, నాలుగు నాలుగు, మూరలపొడవుఁ గలిగినట్టియు చక్కఁగనేకి మెత్తఁబడిన పట్టుతోనైనను, దూదితోనైనను నీపృథ్విని నిర్మించియుడులాగు బోధించుచుంటిని, శ్రీమంతులకు బాగుగనుండెను. ఇదినీకుఁదోఁపకున్న నేర్చికొనఁగూడదయి యుండెనా? దేవునిసర్వోపకరధములు నిపుడిపుడు మేమిందు కించుక మాయిండ్లలోఁ జిక్కఁబెట్టుచున్నాము. ఈధైర్యధరుని దర్శనమునకు వచ్చినపుడు దరిద్రునిబలెనే నడచుకొన వలసినదిగ నున్నది. ఇచటఁబడి పొర్లుచుండెద. శ్రీమంతుల నడవడికలెటు లుండునోయనునది యిపుడైనవాఁడు నేర్చికొనవిమ్ము. (కూర్చుని కాళ్లువెడల్పుగఁ జాచికొనును) ఇపుడుకొంచము మేలాయెను. ఎంతప్రా

దైనను వారటులనే నిలిచి యుండని. అటులనే మాటలాడుచు నెంతకాలమైనను నిలిచి యుండని.

(విలాసధర ధైర్యధరులు వత్తురు)

ఇంకను నిందుకు కాలము నిలిచి మాటలాడవలసిని యుండలేదా? కొంచెము పోయినది. అపుడే వచ్చిరి. ఇచట సేవకులు సైతము లేరు. ఎవరు కేలూతయిచ్చి నిలువఁ జేయుదురు. [లేవ సాగును.]

విలాస:— ఏమండీ! పోయెదరు? [చేయియిచ్చి లేపును]

లక్ష్మీధర:— ఏమి వలదు. మొదట సేనాధిపతిగారికి విన్నవించికొను సంగతి మఱచితిని. అది జ్ఞప్తికి వచ్చెను. మఱలనది పోనటుల చేతులు కాళ్లుఁ బట్టికొని యిటు నిలిచినాను.

విలాస:— ఇది నిజము. నీవు విన్నపము విషయము మఱచినావు కదా! వీరిది యొక విజ్ఞప్తి యున్నది.

ధైర్యధర:— బాగున్నది. మఱచిన దేమాయెను?

లక్ష్మీధర:— మీరిచట సకుటుంబ సపరివారముగ నున్నవారని నా జనులు పలికిరి. కావున వదినెగారిని, మా గ్రామ సమీపమున నగు వసంతోత్సవ దర్శనమునకుఁ బిలువ నేరీతి రావలయునో కదా? నాకు లగ్నము కాలేదు. సేనాపతి గారిచటనే నిలుచునెడల విలాసధరు గారిని నడిగికొని వారి రాణిగారినిఁ బిలువఁ బంపెదను.

ధైర్యధర:— అటు లేమియు వలదు.

లక్ష్మీధర:— మా గ్రామమునకుఁ జేరు రెండు దినములకు మున్ను సేనాధిపతి గారిని మఱల దర్శించెద. అపుడు తాము చెప్పిన రీతిగ వదినెగారి నాహ్వానించు వ్యవస్థ చేయుదు.

ధైర్యధర:— వ్యవస్థ యేమియును జేయవలదు. అటులే యయిన లేదు. మీ వలెనె నాకును లగ్నము కాలేదు.

విలాస:— అనఁగా.

లక్ష్మీ:— అనఁగా. అయిన వారెవరు?

విలాస:— అయిన వారెవరు?

లక్ష్మీ:— ఆయిన వారెవరు? నాతో నందఱుఁ జెప్పిరి కదా.

ధైర్యధర:— [స్వగత] ఏమి చేయుదును? లోకులకీ జోలి యేల? ఎవరు చెప్పిరి?

విలాస:— అయిన వారెవరు?

ధైర్యధ:— ఎవరు? మఱల నేమి? మీరేమి సేయుదురు? విలాసధరుగారూ ఆ మాటల నిజము కొంత కాలములోనే యగును. పిదప మీకు సర్వమును దెలిపెదను.

లక్ష్మీ:— తెలుపఁదగిన దేమియును లేదు. తెలిసెను. నాకుఁ దెలిసెను. సేనాపతిగారూ! ఆ సమయమున నేను నిజముగ నానందించెదను. మహారాజు గారు దివ్య వైదులక్షల జహగీరు నిచ్చి తమ్ము శ్రీమంతుల వర్గములోఁ జేర్చిన వెంటనె, యాగర్భ శ్రీమంతులకు సైతము మార్గదర్శకులుగ నగుటకు మీరర్హులు. ఈ సహాత్మ్యాంశముతోనే తామగపడుటకుఁ బ్రారంభించితిరి. నాకు నిజముగ నానందమగుచున్నది. తమవంటి శుద్ధ కార్యధురంధరులు మాకు మార్గదర్శకులుగ నుంట శ్రీమంతులెల్లరుఁ గోరఁదగినదియ. తమ దేహము శ్రీమంతుల నిజమగు లక్షణమును జూపట్టుచున్నది. ఇది నాకుఁ బూర్వమే తెలిసియుండెను. ఎప్పుడు? విలాసధర గారూ! జ్ఞప్తి వచ్చెనా?

విలాస:— ఆ దినమునఁగదా? ఆరాత్రిగదా? ఆవాంగలు గంటువడినరాత్రి?

లక్ష్మీ:— నిజము. అదియేను. ఆరాత్రియేను, మేము మణులసేనాపతి గారును వనమాలి యింటి ద్వారమునఁ దప్పక యొకరి నొకరు చూచితిమికదా? అదియనాకిపుడు ధ్యానములో వచ్చెను. శ్రీమంతులలక్షణము సేనాపతి గారికిఁ బూర్తిగలభించెను. తమకదిగంటుపడినదని నాకాదినమున బొత్తిగఁ దెలియకపోయె.

విలాస:— కాదు సేనాధిపతిగారికి దానినుండి చెడుగేమియునుకాదు.

లక్ష్మీ:— ఇది యెండలిలోను నడమనదేను. లగ్నము చింతలోఁబడక యిట్టి సంబంధము మీకుఁ గలుగుటయె సంతోషముమాట. నాకులగ్నముకాలేదు. మీరామోదించినచో నేనే మీయింటికిఁ గాదు నాయింటివారిని నెవరినైన నిచటికిఁ బిలువనంపెద

ధైర్యధ:— అట్టి యావశ్యకత యేమియును లేదు.

విలాస:— తమయెదుటనే యాహ్వానము సేయుటచే నామె కోపగించును. ఇంటిపెండ్లాముకంటెను నిట్టి సంబంధముగల విషయములో మానాపమానప్రశ్నలు నిండా కఠినములుగనుండును.

లక్ష్మీధర:— ఇట్టి సంబంధవిషయములలో దీర్ఘలగ్నమును నాకెంతగనో తెలుసును. నేను ప్రగల్భములు మీతోఁబలుకుటకాదు. తెలిసికొనుజ్ఞానము నాకుఁ బుట్టుకతోడనే వచ్చినది. నేను స్వంతముగఁ బిలుతునా యేమి? సత్వ గుర్తింపునని తోఁచును.

ధైర్యధ:— ఈ యధికప్రసంగమేమియును వలదు. బహుశః నేను మీగ్రామముననిలువను. మీరు శ్రమ తీసికొనవలదు.

లక్ష్మీధర:— కోపము వచ్చెనుగాఁబోలు. నేనే పిలువవలెనను హఠము నాకులేదు. తమయెదుటనే యామె నాహ్వానింతును. మీరు నాగ్రామమునకు వచ్చియ తీరవలెను.

ధైర్యధ:— వలదు. ఈ ప్రసంగమువలదు. విలాసధరగారూ! నేను మీ గ్రామమునకువచ్చెదను. వీరిగ్రామమునకు వచ్చునట్టులేదు. లక్ష్మీధరగారూ! నాకు స్పష్టముగఁ దెలుపుఁడి. మీరు వనమాలిని గుఱించి యేమిపలికితిరి?

విలాస:— ఏమండీ! వారివాక్యములో నర్థమేమున్నది? ఎందఱు వనమాలినులపేర్లు వీరుంచిన పుస్తకములోఁ జేరినవియో గుర్తింప నెటులగును?

లక్ష్మీధర:— ఏమండీ! శ్రీమంతుల దర్శనమైనతోడనె, బీదవారిబిడ్డ లడ్డపేడెములు ద్రొక్కుటయమింతదూరము విచారింపనేల? మీకు స్పష్టముగఁ జెప్పునదేమియనఁగా విషయములుగూడఁ గొన్నివేళలఁ దప్పుచున్నవి. నాతండ్రిగారు నాకొక నూటాతొమ్మిది ధర్మశాలలు తిరుగు వ్యభిచారులకు, పృథ్వీ ప్రదక్షిణ నాతండ్రిగారట్టి పుణ్యమార్జించిరి. నేనును శ్రీమంతుఁడుగనున్నాను. వ్రతనము నాకిఁకను జిక్కనికారణంబున నాతండ్రిగారికి వచ్చి ఆయిన మీరించుక నాకుఁదోడ్పడితిరేని నా తండ్రిపేరుకంటెను నాపేరు హెచ్చింపక యుండువాఁడనుగాను.

ధైర్యధః:—మీకులకర్మచర్యలు నాకు వినిపింపవలదు. విలాసధరుగారూ! వీరిని నిచటనుండి పిలిచికొని పొండి. కానిచో నేను మీగ్రామమునకు సైతమురాను.

విలాస:—వెళ్లుఁడి. సేనాపతిగారి ప్రకృతి యిపుడు బాగుగలేదు. వారినిటు చింతలోనిలుపుట యోగ్యముకాదు. మనముపోవుదము. (వెళ్లనారంభించి లక్ష్మీధరునితో) నేఁడుమీరు నిజముగ శ్రీమంతత్వమును జూపితిరి. ఈగుండు తప్పకదవిలెను. అతఁడు మీ గ్రామమునకు రాఁడు. అతఁడు భామినిని నిరాకరించినయెడల యది వెంటనే తనపాదములతో నడచుచు మీవద్దకువచ్చును. (వెళ్లుదురు)

ధైర్యధః:—(స్వగతము) ఏమి వీనిశ్రీమంతత్వము? ఏమి యీ శ్రీమంతుని వ్యర్థభాష. శ్రీమంతవృక్షమున నీరీతిఁ గుల్లిన విషఫలము పుట్టుచు నుండినచో, శ్రీమంతవృక్షపు నీడలోనిలుచునటుల దైవమా, నన్నేలచేసితివి? దారిద్ర్యమును, దపించుతపనుని జ్వాలలో నిలిచినమాత్రన నాకేమితక్కువ సుఖములభించుచుండెనా? వనమాలినిఁబోలు నిర్మలనిష్పాప సతేజ మానసమునందతః పతన కారణ కార్యముండునా? ఉండదు. అట్టిపాపసాంబంధికా శుచి దానికినంటునా అంటదు. దానివిషయమున సంశయముగలుగుట నామూర్ఖమేను. ఆ దుర్మార్గునిపై నాగ్రహించుటయందర్థములేదు. నేను దైవముపైఁ గినుకవహింపవలెను, పాపప్రతాప ప్రౌఢిమను బ్రకటించు చాండాలురకు దైవమా! లక్ష్మీదేహస్పర్శ యేలకలిగించితివి? ఈ భూరిపాతకి శ్రీమంతునినేల మనిచితివి? ఇట్టి తుచ్ఛ నరపశువునకు లక్ష్మిని జూపుచు దైవమా, యీ దేవిస్నేహము వారుసేయుట నీవెటు సహించెదవు? మొదటినరకము వారికిఁజాలదని వారిని శిక్షించుటకునై, నవీననరకము కల్పింపఁజేయుము. ఇట్టి పందెమాడినపిదప దైవమా! ముందేమిసేయఁదగినది నీకు తెలిసియున్నదియా యేమి? ఉండును. తెలిసియుండును. ఊఁటక మముఁబోలు పేదలదిక్కునంద లక్ష్మితానై యేలవచ్చునో? ఆ పాపరాశినుండి నన్నువిడిపింప సామర్థ్యము నాభార్యకులేదు. కావున సత్వశీలయగు నీబిడ్డయయినను మాతృగమనపాతకమొనరింపఁజూచు పాతకులచేతినుండి వారితల్లిని విడిపింపవలెను. అట్టి యాక్రోశమీ మూఁడుపదకముల లక్ష్మి నావీనులలో బోధింపసాగినది. రాజధానికిఁబోయి పృథ్వీధర మహారాజుగారికి విజ్ఞప్తిచేసికొని ప్రథమమున నప్పనియచేసెద.

చ. విలయబలాతిరేకమున, బీడ్వడినట్టిధరిత్రినిఁ, గృషీ
వలుఁడెటు నట్టుత్రవ్వి కడువావిరిఱప్పలఱొల్లనేరి, స
త్ఫలమునునందునో యటుల భాగ్యమదాంధుల గర్వమార్చి
యీ యిలనుఁబవిత్రఁజేయ, ధరణీశునివేఁడెద నట్లొనర్చెదఁ.

శ్రీ

మా నా ప మా న నా ట క ము.

పంచమాంకము - ప్రథమరంగము.

శం క ర మం ది ర ము.

భామిని - ధైర్యధరు - కుసుమ - వినోద - నటులు.

భామిని:— (స్వగతము)

ఉ. ఖలులకుదోషముల్ సుజనకాండమునందతిపుణ్యముల్ ధరా
తలమునను౦డు; దోషమనద్రవ్యసమేతము; పుణ్యమన్ననో
దళితధనమ్ము దుఃఖసముదాయగృహమ్మును, నైనస్వర్గసం
కళనపథమ్ము శాశ్వతసుఖమ్మిడు సౌషధమౌ పరమ్మునన్

లక్ష్మీధరునియందు మూర్ఖతనమునకుఁ జేరకఁగ దుష్టతనము నిండియున్నదని నేఁ దెలియ నైతిని. స్వప్నమందైనను నేఁ గననైతిని. కృపాణధారను గొంతుపై మూర్ఖతనమునుంచిన నేమి దుష్టతనమునుంచిన నేమి? కృపాణధారచే గొంతుదెగుట నిజముకదా? ఆ దినమున ధైర్యధరుగారి శవమును నధికారులనగ్గములోనుండి తీసివేయవలెనని యుండిరి. నేనడ్డపడితిని. సర్పమునకుఁ బాలుఁబోసినచో నది యుపకారమేరీతిఁ దీర్చునో యదేరీతిగ నా శవము నాయుపకారముఁ దీర్చికొనెను. వానిని నధికారమునుండి తొలఁగింపవలెనని పునః నాకు నిచ్ఛగలిగినది. అపుడే నెన్నటెన్నటికి వానిపై దయనుంపుమని వేఁడను.

(ధైర్యధరుఁడు వచ్చును)

ధైర్యధ:—వనమాలా! వెలుపటఁ దోఁటలో వసంతోత్సవ సంబంధమైన యుత్సవ సమారంభము హెచ్చుగ నడచుచుండును. గానము, నృత్యమును జూచుటవదలి జింతిల్లుచున్నావేల? మఱి నీమోమేల వాడువాఱుచున్నది. మోము చిన్నదయినదేల? ఏకాంతమున నేల గూర్చుంటివి? ఆ లక్ష్మీధరుఁడు నాతోనాడినమాటలు నేనూఱక నీకుఁ దెలుపవలెనని చెప్పినందులకు నేనీవు పలవరించుచుఁ గూర్చుంటివి. దీనముద్రనువహించి కంట నీరుగార్చుటయేల? ఇట్టి నిర్మలలోచనంబులయందును, నిష్పాపకాయమందునను, నిట్టి కోమలమానసమందునను నేన నికి నెప్పుడైనను గాని సంశయము వచ్చునా?

భామిని:—అయిన మీకు వచ్చియుండెనుగదా!

ధైర్యధ:—నాకు సంశయము వచ్చియుండెనా? నీకన్నిమాటలుఁ దెలుపవలెనని నీతోనంటిని ఇంతయు ఒకవేళ నటు సంశయము వచ్చినను నీయొక యశ్రుబిందువు వేయిసంశయములనైనఁ బోఁ జేయదా? కాదు. ఆ సంబంధమున నీకిఁకఁ నొకయక్షరమునైనఁ బలుకను. "నీతండ్రి నేఁడువచ్చును. అపుడీవిషయమున మీకు నిజము తెలియునని చెప్పియుంటివికదా? అదియు నాకగత్యములేదు. ఎవరేమనినను నీవీక్షణమున నే నాధర్మపత్నివనుము. లక్ష్మీధరుఁడుగాని పెదవాఁడుగాని మఱియెవఁడుగాని మాటలుచేతనైనను, శక్తిచేతనైనను, నాచేత

నీచేతిని దూరము చేయ శక్తుండవు కావు. ఇది నీవు వృథముగ నమ్ముము..............

భామిని:—అయిన గర్వనిర్గ్మస యోగ్య సమయము వచ్చువరకు మరియు నా కేలింటక దూరముగనుండవలెను.

ధైర్య:—రణాంగణమున శత్రువుల పెడ్డడి నప్పుడెప్పుడును నా చేతులు దూరంగిలలేవుగా.

భామిని:—అప్పుడు మీ యుద్ధాంగికేమి మీ కేలునందు లేదు. కాయమునందు లేదు. వచనమున మనము నంగాని యుండ లేదు. అత్త్రిహృదకగుటుల........(వినోద కుసుమ వత్తురు) అమ్మమ్మా! నాయన్న వచ్చెనేమో? భాగ్యగాంచెదను. సమయమున వచ్చెను. అతండు వచ్చెనేని లక్ష్మీధరుని సంబంధవార్త......ఎలదు నేనే యితని చెవులో వేసెద.

ధైర్యధర:— అటుల జేయు కార్యమేమున్నది? నా మనమునందించుక దైన సంశయము కలిగించెనుగదా?

భామిని:— ఎందుకును గాదు. సకలమగు మాటలు నతనికిని మీకును దెలియుట మంచిది కాదా? ఏమి? ఇది యేమి? నాయన్న వీరి వెంట రాండాయె నేల? ఏ మీ పుష్పమాలా! నాయన్న యిచటికి వచ్చినాండు కాదా?

వినోద:—బాబాసాబు గారు వచ్చినారు. అటులనే భామినీ......అటు కాదు. ఏమే పుష్పమాలా! వీరి నాయన్న గారు వచ్చినారా యిత్తరుల తండ్రిగారెవరయిన వచ్చినారా చెప్పంగూడదా?

కుసుమ:— వనమాలా! మీ నాయన్న వచ్చినాండు.

భామిని:—మంచిదాయెను. దైవము నాయంతట దూపగించెను.

ధైర్యధ:—వారేమియును దెచ్చియుండరు కదా?

కుసుమ:— వారొకరే రాలేదు. భామిని నాయన్నగారి వెంట వారు వచ్చియుందురు. ఈ వసంతోత్సవ సమయమునం దమదర్శనమును చేయవలెనని వారు దలంచినారు.

భామిని:—నే నెంతటి యవసరమున వారినం బిలిపించిన విషయములెల్లం దెలిపితివియా పుష్పమాలా?

కుసుమ:—అవును. నేనంతయును దెలిపితిని. విలాసధరుండును, లక్ష్మీధరుండును నిచటికి నేల యెటు వచ్చియుండిరనునదియు మహారాజు గారికిని వారికిని నేమేమి మాటలు జరిగినదియు మహారాజు గారి ప్రేమాలయమున సంశయ విషమెటుగలుప వారు ప్రయత్నించినదియు నంతయును దెలిపితిని. అప్పుడు భామిని తండ్రిగారనిరి కదా! నేనే ధైర్యధరు గారి సరసకు వచ్చి [illegible]వనిత మఱియు మీ భార్య యోగ్యఅది తీసిన యీ వనమాల గంగోదకము రీతిం బవిత్రు[illegible]లని పలికెద. ఈ రీతిగం బలికి వారును బ్రయాణమైరి.

[illegible]మినినైతము వారి వెంటనె ప్రయాణమయ్యెను. సేనాపతితో నేను వివాహమాడకున్న లేదు [illegible] నా దాసిగా నుండంబోవుదాని, నాతండు పెండ్లియాడును. అంతమట్టుకు నాకానంద[illegible]ను. ఇటు భామినియనెను.

కుసుమ:—[illegible] భామినితండ్రి వనమాలతండ్రి మీ మామ సర్వులు నేండు వచ్చుచున్నారనియును దమ[illegible]నకు వచ్చుచున్నారనియును దెలుపవచ్చితిని. నేను వారినిం బిలిచికొని రాంజూచితిని. [illegible]మిని సకలాభరణములు ధరించికొని శృంగారమగుటకుం బ్రారంభించెను.

ధైర్యధ:—[illegible]గర్వమును నీకుం జూపుటకునై భామిని యిచ్ఛ కాంబోలు. రానిమ్ము. తన సకలా[illegible]రించికొని రానిమ్ము. ఈ సౌందర్యమును జూచినచో సకలము వజ్రములు [illegible]డిపోవును. మఱలం దానికి దాసిగానగుటకునైతము తనకు యోగ్యత లేదని

తా నే తెలిసికొననిమ్ము. ఆభరణములు ధరించి యదియానిమ్ము. ఆభరణములు నైజరూపములు గావని శ్రీమంతు లగత్యము తెలియఁజేను.

వినోద:— బాబాసాహెబుగారు మీరననరీతిగ నేయనిరి. వనమాలినిని భామిని యొకతోళినేయఁ గారణము లేదని హెచ్చరించెను అప్పుడు భామిని కోపగించి పలికెనుగదా........................

భామిని:— వినోదా! ఏమిటు చేష్టలు చేసెదవు? ఆ శ్రీమంతుని ముగ్ధకన్య కోపశీలిగనుంచుటకు నిచట నింతగఁ బలుకుచున్నావు?

ధైర్యధ:— దానినుండి భీతియేమి? ఈ లగ్నముపనిలో శ్రీమంతులకు బొత్తిగ నవమానమగునని కోపమున నే మోపిచ్చి దానిగ నటించినది. వినోదా యేమంటావు?

వినోద:— భామిని కోపమున నగలన్నియును దీసి పాఱవైచెను. కంఠమునందలి హారము గుంటుతుంట లోనచ్చెను. కాలిసంకెలలు తీసి వైచెను.

కుసుమ:— నేను భూషణములై వచ్చెదను. నీవిది తీసికొనిపోయి వనమాలీ దేహ మలంకరింపుము, అప్పుడెవరు సౌందర్యవతులో చూడనగు.

వినోద:— అప్పుడు బాబాసాహెబు చెప్పెనుగదా. కార్యము నేగాక చిన్నదిగూడ నిటు గర్వమునఁ దృణీకరించుచున్నది నేను హితము నొందియైర్యధరుని గొంతుకఁ గట్టవలెనని యుంటిని, ఈ యపరాధమునకు బదులుగ నా ప్రేమయును నీ సొమ్ములును నేను వనమాలికి నర్పించితినని ధైర్యధరు గారికిఁ దెలుపుమనిరి.

కుసుమ:— అక్కారణమున బాబాసాహెబుగారు రాక పూర్వమే వనమాలినికి సొమ్ములు పెట్టుటకై నేను మొదటనే వచ్చితిని. భామిని నాగ్రహించి యీ సొమ్ములు వనమాలి ధరింపవలెనని బాబాసాహెబుగారు పలికినారు.

భామిని:— నాకు సవతికావలెనని చూచుచుంటివిగదా కాదా? భామిని సొమ్ములు నేను ధరింపకున్న నాకు నడవదా? నా ముచ్చలేమి యడ్డియా?

ధైర్యధ:— శ్రీమంతులరీతిగ సౌందర్యగర్వము భామినికి నున్నదేమో? చూడనిమ్ము. ఈభూషణము ముందు తనరూపమెంతయో? ఏయర్థమున దానికీ సౌందర్యగర్వమింతగఁ గలిగినదియో యీయర్థమున నే వీరిరువురి సౌందర్యమును దూచినచో వనమాలీభారము హెచ్చి తక్కెడ తలక్రిందు లగునేమో? దానిని నీవు జూచినావుకదా? రూపముననది దీనికిఁ దులదూగునా యేమి?

భామిని.— దానిరూపమును గట్టికొని తా మేమి సేయుదురు?

ధైర్యధ:— నాకు నీరూపముఁదప్ప నితరవనితల రూపమెట్టిదియునుఁ జూచి చేయవలసినదేమియును లేదు. అయిన నేను హితులనుండి వినినమాటల నిజస్థితిఁ జూచి నిర్ధరింపవలెను, ఏమిరా వినోదా! భామినీరూపమెటులున్నది. ఎందున్నది?

వినోద:— దాని దేహమునుండి యలంకారము తీసినయెడల నదియే నిజముగ వనమాలియనఁగను. దేహము నలంకరించికొనిన భామినియేను. మహారాజా! ఈ సొమ్ములచే వనమాలి నలంకరింపఁ జేయకుము. ఎందుకనఁగా:- భూషణములు లేని భామినిని వనమాలయని మీరు తెలిసికొని యీ వనమాలినివదలి యా వనమాలిని వివాహమాడుదురేమో.

ధైర్యధ:— నీవింతగ వర్ణనఁ జేయుచున్నావు. నల్లురావువారిరీతిగ మందనగును. ముక్కు ముక్కురీతిగ

ను, కనుఁగవ కనుఁగవబోలెను, వీనులు వీనులభంగిని నుండును. పరమేశ్వరుఁడు నయనములు చేయును. వానిని వజ్రములబలె వెలయఁజేయును. ఇది చమత్కారము.

భామిని:—నాబలె భామినిరొక్క యంగాంగములెటులున్నది?

ధైర్యధ:— ఎటులైన నుండినను నుండనిమ్ము. భామినిని నెదుటఁజూచినచో నేను దృష్టముగఁ బలికెదను.

భామిని:—అదియెట్టులు?

ధైర్యధ:— శ్రీమంతులకునొక గొప్పచింతతగలిగియుండును. అదినీకుఁ దెలియదు. కావున నీవిది విచారించెదవు. శ్రీమంతులు తమవిషయమిట్టు తలఁచియుందురు. లోకులు తమయందము శ్లాఘించుచున్నారు కావున నదేరీతిగఁ దామందముఁ గలవారమని నిశ్చయించుకొనియెదరు. లోకులకు శ్రీమంతులద్రవ్యమందముగనుండును. అవయవముల నటుతలంపరు. శ్రీమంతులది తెలియఁజాలరు. నేననేక శ్రీమంతులను జూచినాను, వారికించుక దారిద్ర్యవేషమును వేసి దారిచూడ్వ నియమించినచో నట్టిబోఁకి మోములు పదేపదేయగపడి జనులకు వమనరోగము కలుగునని యందఱు వలదబోయని వారిని విడిపింతురు, అట్టి వికారస్వభావముగల వారైనను దాము తమసౌందర్యమును లోకులు మెచ్చుచున్నారని తెలియుదురు. ఇది నా నిశ్చయము. భామినివిషయముకూడ నట్టుల నేయుండును.

భామిని:—ఉండదని యెవరుచెప్పిరి?

ధైర్యధ:—దానిని బొత్తిగ నవమానింపనే సొమ్ములు.

భామిని:— భామినిసొమ్ములే యెన్నటికిని ధరింపను?

ధైర్యధ:—మనమింతుక రాజధానిలోనుండినచో నిట్టిసొమ్ములరాశి నీ ముంగిటఁ జేర్చుచుంటిని. భామినియును బాబాసాహుగారును నిచటికి వచ్చిచేరకమున్నే వారికంఠ్లు మిలుమిల్లుగొనులాగు నీవలంకరింపఁబడవలెను. కావున బాబాసాహుగారిచటికి రాకమున్న వారిచేనంపఁబడిన సొమ్ములు నేనే నాచేతులార నీదేహముపై నలంకరించెదను. అంతయేమి.

భామిని:—ఆభామిని నాసవతియగు కారణంబున నదియిచటికి వచ్చుచున్నదని నేఁ జెప్పలేదా? సవతిసొమ్ములు ధరించి మైలపడుటనే నిచ్చయింపను.

(శీలధరుఁడువచ్చును.)

ధైర్యధ:—మంచిది. శీలధరా! ఇదియేమి నీవిప్పుడువచ్చితివి? సెలవు ముగియకమున్నే నీవేలవచ్చితివి?

శీలధర:— మహారాజాగారూ! సెలవుదినములలోనే నేను రాజధానికిఁబోయియుండఁ, బృథ్వీధరమహారాజాగారి దర్శనమాయెను. యుద్ధవిషయమును సేనలవిషయమున, సేనాధిపతివిషయమును మాటలాడుచుండఁగా మహారాజాగారు నన్నొకప్రశ్నయడిగిరి.

ధైర్యధ:—ఏమనివిచారించిరి?

శీలధర:— సేనాపతిగారు రాజధానికి వచ్చునపుడు తమభావి భార్యతోసైతము వచ్చెదరనివింటిని. ఇది నిజమేనా? మహారాజాగారిట్టి ప్రశ్నయడుగుటవలన నాశ్చర్యమేమియును లేదు. పిల్లలకును పెద్దలకును నర్వులకును మాటలాడు విషయమిదియైనది. వనమాలగారెవరు? ఎచ్చటివారు? ఏమిపనిజేయుచున్నారు? అను ప్రశ్నలకు బదులిడి యిది నేను వేసరితిని. వనమాలగారెవరయి

నదియు నిచటనుండునదియుఁ గ్రీష్మదర్శన మెటులై నదియు నచట నేమేమి జరిగినదియు మహారాజుగారికి నేనే దెలిపితిని. తమవివాహ నిశ్చితార్థము చేసెయుంగకమున్నే లోకవార్తలు మహారాజుగారి చెవిలోఁదూరినవి.

శైర్యధ:— నా లగ్ననిశ్చయము కాకమునుపే లోకులీవిషయమెటు లెఱింగిరి?

వినోద:— ఐదుగురినోట నీశ్వరుఁడుండును. ఆదైవము నావలెనే సర్వమును మున్మున్నుగఁ దెలియుచుండును.

శీలధర:— ఈ లగ్నము నిశ్చయింపఁబడినదని విని మహారాజుగారానందపడిరి. మఱల నాతో సందేశము పంపినారు. ఏమన:— లగ్నసమారంభము రాజధానిలోఁ గావలయుననియు వనమాల గారు రాజకన్యగఁ దలంచి రాజయోగ్యమగు నలంకారములచే భూషించి కన్యాపక్షమున మహారాజుగారే యుందురనియు నేవేళలో "రాజకన్య" యను శబ్దము వెడలెనో యా సమయమునుండి రాజకన్యావర్గమునఁ వనమాలినిగారు చేర్పఁబడిరనియు వారానతిచ్చిరి. ఆ వైభవమునకుఁ జేరినవియు యీ యుడుపులు నీ యలంకారములు. తల్లిగారికి సమర్పింపుమని మహారాజుగారు నన్నుఁ బ్రారంభముననే పంపిరి.

(వస్త్రములు సొమ్ములు నిచ్చును.)

శైర్యధ:— వనమాలీ! బాగయ్యెను. ప్రారంభమున శంకరుని సమక్షమునుగ నాదైవమును సాక్షిగనుంచికొని లగ్నము చేసికొనవలెనని శపథముఁజేసితిని. కాదేని దేవదాసిబిడ్డతో వివాహము చేసికొనుటకు బదులు రాజకన్య నా గొంతుకుఁబడెనుగదా? ఇతరభామినులకంటెను రాజకన్య మేలేము. నీకాభామిని నగలువలదుకదా? మహారాజుగారు పంపిన యీ సొమ్ములను ధరింపుము. భామినివచ్చినప్పుడు దాని సౌందర్యము నిస్తేజమొనరింపుము. శీలధరగారూ! దీని తండ్రిగారు నన్నుఁ జూడవలెనని వత్తురట. వసంతోత్సవమునకు మున్ను వారువచ్చినచో వారినిచటికిఁ బిలిచికొనిరమ్ము. రాజకన్యాలంకారమున శృంగారమగుదానికంటె నధికముగ దానితండ్రినిఁజూచి వనమాలి సంతసించును.

శీలధర:— మహారాజా పోయివత్తును. (వెళ్లును)

శైర్యధ:— వనమాలీ! నీచెలిచే నీయలంకారములను వేయించికొనుము. (పరదాలో మేళతాళములధ్వని)

అదెవినుము. నృత్యగానములగుచున్నవి. వసంతోత్సవమునకు మేళమగుచున్నది. ఈదిక్కునకే వచ్చుచున్నది. పొమ్ము. పుష్పమాలా! వెడలుము. ఒక్కొక్క సొమ్మును దేహమునందు వేయ, నీచెలికిఁ దోడ్పడుము పొమ్ము.

భామిని:— నా నాయన్నయింకను రాఁడాయెను. మహారాజుగారు పంపినసొమ్ములను ధరించునపేక్షకంటెను, నాయన్నను జూచునపేక్షనాకు హెచ్చుగనున్నది. అది ప్రేమసేవ. స్వకష్టమున సంపాదింపఁబడిన యీ సొమ్ములనుఁజూచి సకలస్త్రీలునన్ను ధన్యయని పిలుతురుకదా?

ధైర్యధ!— అమూల్యమైన యలంకారముల చుట్టును నిచ్చెలిచిల్లర భూషణముల ప్రభావళి యుంచినచో సోపానముపైన సోపానము సౌధము వలెనుమబోయి చేరినచో ననుఁ బోలుపేద వారందఱు నుఁజూచి సంతసింతురు. ఇదేగనుము. బాబాసాహెబుగారు వచ్చునంతలో సర్వాలంకారములు ధరించిరమ్మా. రాజకన్యయయిన వనమాలి యొక్క దర్శనము అరుదే యికఁ గంటెను మఱునాఁడు గావలెను. (వనమాల - పుష్పమాల - వెళ్లుదురు) - వినోదా! కొంచెముసేపు వసంతోత్సవమును గందుమురమ్మా.

పాట:--- (పిల్లలుపాటలఁ బాడుచు నటించు చుందురు)

వినోద!--- మహారాజా! ఈపిల్లలు పూలతో శంకరుని సమాధిచేసి కప్పిరి. మనము మైమఱచితిమి. ఈపిల్లలే రుద్రాలయమును ఋతుమండలమునుండి ప్రేమమందిరముగను దించిరి. బాబాసాహెబుగారు వచ్చినపిదప వనమాలీ పాణిగ్రహణము తామిచటఁ జేసినచో వసంతోత్సవ మాప్రేమమందిరములో నయినరత్నములఁ గలశమెక్కించిన రీతిగనగును. శీలధరుఁడేమి చేసినను బాబాసాహెబువారికి దొరకునని నాకుఁదోఁచదు. తమ యాజ్ఞయయినచో, నేనుచక్కఁగ వెదకివారినిఁ బిలిచికొని వచ్చెద.

ధైర్యధ:---ఏమోయొక వనినెపమున, నాపిల్లలు నృత్యమాడుటఁజూడ వారివెంటఁబోవలెనని నీ యపేక్షకాఁబోలు. పొమ్ము. వినోదా! పొమ్ము. ఈరీతిగజరుగు వసంతోత్సవసమయములో నీ యపేక్షకు భంగమేల కలుగవలెను? పొమ్ము. అనుభవింపుము.

వినోద:--- మహారాజా! పని తీఱినతరువాత; సుఖానుభవము తమభాగ్యము. అదిగో యూశారమునుఁ గొని యుత్సవమే, తమదిక్కుకు వచ్చుచున్నది (వెళ్లును. భామినీ పుష్పమాల వచ్చుచుందురు)

పుష్ప:--- ఇదిరయేమే? వేయఁదగిన సొమ్ములిఁకను నిలిచినవి. ఇంతే, యవసరమా? ఆ పూలచెండు తురుములోఁ జక్కఁగఁ గూర్చుండలేదు. ఏమే కొంచెము సావకాశముగ వదవఁగూడదా? నీయవసరములోఁ గొప్పన దురిమిన పూలచెండు జారి మహారాజుగారి దేహముపైఁ బడును సుమా! ఏమిచేయుదును దీనిని?

ధైర్యధ:---పుష్పమాలా! దేవదర్శనమునకిపుడు నటించుచుఁబోయినదెవరు? (భామినీ దేవాలయము దిక్కునఁబోవును.)

పుష్ప:--- ఎవరనఁగా? సకలము నాశ్చర్యమేను! మొదట దేవదర్శనముఁజేసి పిదప మహారాజుగారి దర్శనమునకుఁ బోయెదనని యదిపలికి మహారాజుగారియెదుటనే కావలసిపోయినది. (భామినిఁజూచి) నిలువవే. సకలాభరణములు వేయకమున్నె నిన్ను నేను దేవునియెదుటఁ బోనియ్యను. (వెళ్లును)

ధైర్యధ:---ఇపుడు నటించుచుఁ బోయినదెవతెయుండును? వనమాలియేను. మఱియెవరుందురు? వజ్రములు, ముత్యములనఁగా, సౌందర్యమదమేను. ఇన్నిసొమ్ములచే శృంగారింపఁబడిన పిదప దానిపాదములు నటించులాగుననుండుట యాశ్చర్యమేమియును గాదు. అయిననది వనమాలియకదా? ఇచ్చటికి భామినిపై తప్పు వచ్చునదిగనున్నది. వనమాలికంటెను తాను

సుందరియని విశేషముగు డాంబికము చూపునుగాంబోలు. ఇట్టి టాకటీకులతో సౌమ్యము నుండి వెళ్లినది, భామిని, కాదుగదా?

చ. చపలగతిన్ బయంబులను జారుమనోహరలీలనుంచుచున్,
నృపతికుమారియున్ బలెను నీటుగఁగుల్కుచు మోముఁద్రిప్పుచున్
స్వపదసరోజయుగ్మములపై నయనాబ్జయుగంబుఁ జేర్చుచున్
ద్విపగమనాంగులీలఁ జనుదేవతన్మానసమున్ హరించెఁగా,

(లక్ష్మీధర విలాసధర శీలధరులు ప్రవేశింతురు.)

లక్ష్మీధ:— సేనాపతి యిచటనున్నాఁడో నాకుఁ ద్వరగఁ జూపుము. నా దేహమంతయు నానందముతో నిండిపోయినది. వారినెప్పుడు జూతునోయని నామనము త్సాహపడుచున్నది. ఏమండీ విలాసధరగారూ! వేగముగ నడువుఁడి. నావలె నింతకు పఱుగిడుట నేర్చికొనుఁడి.

విలాస:— ఏమండీ; ఇటు పఱుగిడుదురేల? ధైర్యధరుగారి దర్శనమైనతోడనె సకలసంగతులు నేను వారికి మీరు దెలిపినరీతిగ విన్నవింతును.

లక్ష్మీధ:— ఇప్పుడు నాకు ధైర్యము వచ్చెను. ఇఁక నిదానముగఁ బోవుదము.

ధైర్యధ:— శీలధరుగారూ! ఏమి బాబాసాబుగారిని బిలిచికొనిరాలేదు?

శీలధర:— నేను నలుదిక్కుల వారికొఱకు వెదకితిని. ఎచ్చటను వారు దొరకరైరి, అంతలో వీరు కంటఁబడిరి.

విలాస:— కావున ననాయాసముగఁ దమదర్శనము లభించెను,

లక్ష్మీధ:— తమరిచటికి వచ్చినారని వినినవెంటనే, యెప్పుడెప్పుడు తమదర్శనము లభించునోయనిపించెను. అబద్ధము కాదు. ఏమండీ! ఏమండీ! శీలధరుగారు వచించిన యొక శబ్దము వినినతోడనె మీకును మాకునుఁగల పూర్వవైరము పోయి మార్గము సరళమాయెను, వారియొక శబ్దముతోనే మాయిరువురికి సఖ్యము కుదిరెను. మైత్రి హెచ్చెను. ప్రేమజనించెను. తమకు రాజకన్య.

శీలధర:— నేనెప్పుడుఁ జెప్పలేదు. రాజకన్యతోఁ దమవివాహము నిశ్చయింపఁబడినదనియు వేగముగ లగ్నసమారంభము జరుగుననియు.

లక్ష్మీధర:— ఆ మాటవినినవెంటనె నాకు నానందమయి యటులనే పఱుగిడివచ్చితిని. నిట్టూర్పు వదలుచువచ్చితిని. ఏమండీ! మేము శ్రీమంతుల మింతటి వేగమున నెచటనైనను నడతుమా? యుద్ధములోనైతము పఱుగిడునపుడింతగ నేఁ బరుగిడను. పిడుగునుఁబోలు వేగమునఁ బఱుగిడి తమదర్శనమునకు వచ్చితిని,

ధైర్యధ:— ఇంతటియవసరమునకుఁ గారణమేమి?

లక్ష్మీధ:— రాజకన్యతోఁ దమవివాహము నిశ్చయింపఁబడినది నిజముకదా?

ధైర్యధ:— అవును నిజము. P. O.

లక్ష్మీధర:— చాలును. ఇఁకమాయింపుర మధ్యఁగలిగిన కళంకకారణమెద్దియును నిలువలేదు. ఉత్త రాధిపతితో నెటు మీరు కట్టుబాటొనరించితిరో యటులనే నాతోనున్న భామినీసంబంధ ములో నట్టి యేర్పాటొనరింపవలెను. అట్టు లేర్పాటుకావలయునని నే నొంటికాలఁపై సిద్ధుఁడనగుచున్నాను.

ధైర్యధర:— మీరేమి చెప్పఁదలంచినదియు నాకు స్పష్టముగఁ దెలుపుఁడి. తమరు రలసి యూపిరివిడుచు చున్నారు. కొంచెమిచటఁ గూర్చుండుఁడి. పిదప స్పష్టముగఁదెలుపుఁడి.

లక్ష్మీధర:— నిజము. నేనుగూర్చుండుట మఱచిపోయియుంటిని. (కూర్చుని) విలాసధరుగారూ! నే నించుక విశ్రమించెద. తామే సేనాధిపతిగారితో నా మనవిని విన్నవింపుఁడి.

విలాస:— తమవివాహము రాజకన్యతో నిశ్చయింపఁబడినది. దీనినిఁగని యందఱును నానందపడుచున్న సహజమేమ. అందఱిలోను లక్ష్మీధరుగారికి విశేషానందమైనది. దానికారణమేమన, వారు భామినిని వివాహమాడవలెనని మనమున నపేక్షించినారు. తమమూలకముగ యాలస్య మిన్నిదినములవఱకు నిశ్చయము గాక నిలిచియుండెను.

ధైర్యధర:— నామూలకమున ననఁగ నేమి?

లక్ష్మీ:— ఏమనఁగా? ఏమండీ! బాబాసాబుగారి మనమున, భామినిని దమకియ్యవలెనని యుండి నది. భామినిసైతము మిమ్మే పెండ్లి యాడదలంచెను. ఇఁకనన్న విచారించు వాడెవరు? నా దారినిఁ బడినమీములును దొలఁగింప నానావిధములగు నష్టములఁబన్నితిని, శ్రీమంతుల యుబ్బ ద్దములు నెవరిచేతను గనిపెట్ట శక్యమగునా. దీనికిఁగానే, మాకనుమీకను విరుద్ధముగలిగెను, ఇప్పుడానందమాయెను. సేనాపతిగారూ: ఇదివినుఁడి. నాకు భామిని కావలెను. బాబాసాబు గారివిద్యాది భామినిని లక్ష్మీధరుగారికి నియ్యఁడని మీరుచెప్పితిరేని, మాకనుమీకను స్నే హమునిలుచును. రాజకన్యకే నే రాజుగారు తమవివాహమునకు నెంతద్రవ్యము సెలవుచేయు దురో యంతకంటె నధికముగ నామిత్రులయెదుట నేనువ్యయము చేయుచున్న. భామిని యును నేనునుగూడి తమలగ్నములో నాందీపీటలపైఁ గూర్చుందుము.

విలాస:— నవీనదేవాలయము నిర్మించిన వచ్చునంతటి పుణ్యము జీర్ణోద్ధారణ ముచేఁగల్గును. రాజక న్యను వివాహమాడి, నూతనగృహమొకటి మీరుస్థాపించునటుల వీరు భామినితోఁ బరిణ యమాడినచో నొకజీర్ణమగు నింటితననును భద్రముగ నిలిపినటులయి, తమకుశ్రేయస్సు కలుగును.

లక్ష్మీ:— (లేచి) ఇంతటినుండి నేనెప్పుడేగాని యీరీతిగఁ గూర్చుండను. ఈనాపనికి నుత్తమ శకున మగుచున్నది. అదిగో చూడుఁడి, బాబాసాబుగారి దిక్కునునే వచ్చుచున్నారు, "శుభస్య శీఘ్రము" మ్మనియున్నది. తామిప్పుడేనాకుఁగాను భామినీ విషయము మాట్లాడువారి యెదు టనెత్తుఁడి.

2-వ (బాబాసాబు - వినోద - ప్రవేశింతురు.)

వినోద:— మహారాజా! బాబాసాబుగారు వచ్చినారు.

ధైర్యధ:— ఏమండీ - బాబాసాహెబుగారూ! రండి - వినోదా! ఇంత ప్రొద్దుపోయి యేల వచ్చితివి?

వినోద:— వనమాలీగారి తండ్రిని వెదకుచు నుంటిని. అతఁడెచటనో పడియుండినాఁడు. వెదకుచుండఁ దుదకు వీరు దొరకిరి. వేషధారులైన వీరి నొకరి నిచ్చట పిలిచికొని వచ్చితిని.

ధైర్యధ:— బాబాసాహెబుగారూ! తమకు వనమాలీ తండ్రిగారిని తెలిసియుండును.

లక్ష్మణ:— నామాటలు మొదట సెలవియ్యుఁడీ.

ధైర్యధ:— నిలువుఁడి. కొంచెము. వనమాలి తండ్రి తమకుఁ బరిచయముండవలయును.

బాబా:— ఎవరు? వనమాలియెవరు? వానితండ్రియెవరు? నాగుర్తులో వనమాలి యెవరును లేరు. మఱి యు వానితండ్రియు నాకు గుర్తులేదు.

వినోద:— వీరిరక్షకులుండుటఁ జూచి చెప్పుచున్నారా? యచటనుండి పడిగడియుండ వచ్చును.

ధైర్యధ:— కాదు. అతఁడిచటికి వచ్చియుండును. వనమాలి దుర్గుడతఁడనియు నిరాకరించినది.

లక్ష్మణ:— ఏమండీ! ఆవియన్నియును నబద్ధములు. ఇంతకు, కుత్సితము గావించినమాటలు. దానినుండి యిప్పుడేమి నిలిచినది? భామినినిఁ బరిణయించి సుఖముగానుండఁ గలతలు పుట్టెను. కావున మిమ్ము మోసగింప నొకయుత్తుకథ పన్ని యుంచెను. ఆవియన్నియును నబద్ధములే. ఆవిషయము వదలుఁడి. నావిషయము మాటలాడుఁడి.

ధైర్య:— ఆ మాటలుండనిమ్ము. వనమాలితండ్రి వానుండి ముఖ్యమేల తప్పించుకొనెను. ఇచటినుండి పలుగిడెనేల? కాదు. బాబాసాహెబుగారూ: మీకు వారిపరిచయమున్నది. గంగోదకమురీతి శుద్ధమని చెప్పిపంపితిరి. ఇప్పుడు వీరినిఁ జూచి యెగరవేయుమాటలాడెదరేల?

లక్ష్మణ:— ఏమండీ. ఆవియన్నియును నబద్ధములు. ఇట్టివి యెన్నియో యబద్ధములు మనుఁబోలు శ్రీమంతుల శరీరమునుఁ బట్టుకొని స్వేచ్ఛగ సంచరించుచుండును. ఆవిచారణ నీరీతిఁ జేయుట యిప్పుడెందుకు?

ధైర్యధ:— బాబాసాహెబుగారూ! నిష్కల్మష హృదయమున నీవిషయమును గ్రహించి నిజము పలుకుఁడి. నేను జన్మమువలన సుఖమనుభవించుచుంటిని. దుఃఖమును భరించుట మీమాటవలననే తారసపడినది.

బాబా:— ఏమండీ, నేను నిజమే పల్కుచున్నాను. నాకు వనమాలిగాని దానితండ్రిగాని గుర్తులేదు.

ధైర్యధ:— అటులైన మీరిప్పుడేల వచ్చితిరి?

బాబా:— ఏల వచ్చితిని? రమ్మని నాకుఁ జెప్పిపంపినా, జాబువచ్చినది. మీరు నా భామినితో వివాహమాడ సిద్ధులైనారని.

ధైర్యధ:— వీరు మీకుఁ జెప్పిపంపియుందురు.

బాబా:— కాదు, అదితమ సంబంధమేను. ఇంటియకాదు, ఇప్పుడు కొంతమనము క్రిందటనే మీరు నాకు బా మాతలగుటకు నవసరపడు చున్నారని నాకుఁ జెప్పిరి.

ధైర్యధ:— మంచిదండి: ఇది మీకుఁ జెప్పినవారెవరు?

(భామినియుఁ బుష్పమాలయు గర్భగుడి-మధ్యరంగమున బ్రవేశింతురు)

బాబా:-- పంతులుగారి ఇదియే ఋజువైనది (వ్రేలితోఁ జూపును,)

శీలధర:— ఏమీ: రాజకన్యయగుటచేనె యీయర్థము చెప్పెనా?

ధైర్యధ:— ఏమీ: ఈజ్ఞానవంతుల మీతోఁటు కచేష్టలొనరించెనా?

బాబా:— ఈనా భామినిరత్న నాకారీతిఁ దెలిపెను.

భామిని:— నిజము. నేనే చెప్పితిని. ఈ భామిని యెన్నటికి నబద్ధమాడదు:

ఉ. రమణా: పదంబులందు నపరాధను నేననిమ్రొక్కుదాన, నీ
రమణినిఁ గాఁగనే బడినరాయిడు ప్రెల్లెయొ, యంత్యమందు నీ
కృముగను బీవదాననయి కంటిని నీదయ, భాగ్యగర్వ, మం
త్యముఁగనె నీదుప్రేమల, శుభదాయక, ధర్మమునేను భామినిన్.

ధైర్యధ:— నిజము. బాబాసాహబుగారూ! ఇది పలికిన దెన్నటికి నబద్ధముగాదు. శ్రీమంతజన్మమంది, శ్రీమత్ తత్వమునఁ దెలిసి, యుత్కృష్టాచరణచే సర్వులకును. నేర్పుటకునై యీసద్గుణమంజరి, లక్ష్మీదేవి యంశమున మంగళదాయక రూపమున ప్రత్యక్షమై యీ భామినిగను నావన మాలిగృహమున పాణిగ్రహణ మొనరింపఁ జూచినది. దానికి నేను సుత్సుకుఁడనై సిద్ధపడితిని.

బాబా:— నాభామిని కళ్యాణానందమున మీకరములం దిడియెదను. [అనుచునటు లొనరించును] ఇదిపాణిగ్రహణము. మహారాజుగారి యానతివీతి లగ్నోత్సవము రాజధానియందు నత్యధికోత్సవమున జరుపుదము. ఈశుభలగ్నమున దైవముశుభము లిడుఁగాతమని ప్రార్థింతము.

(మహారాష్ట్ర పుస్తకములో లేక క్రొత్తగ చేర్చినది.)

లక్ష్మీ:— విలాసధరుగారూ! వచ్చినపని వాకిటిలోనే యయ్యెను. మాయెత్తుగడ లన్నియును నష్టమునే కర్తింపఁబడెను. మనపన్నాగములన్నియును సన్నగిల్లెను. మేమొనరించిన కర్మములన్నియును బూడిదలోని హోమమయ్యెను. అయ్యో, నాయెదుటనే, నాకంటియెదుటనే, నా భామినిని నాసర్వప్రాణములది యనినమ్మిన భామినిని వాఁడీడ్చుకొని పోవుచున్నవాఁడే? నాకుఁగాళ్లాడవు, పదములురేయవు, శరీరముభారమాయెను. సొమ్మలంకరించెను భారమాయెను. నాశ్రీమంతత్వము చెడెను. [అనుచుఁగ్రింద బోర్లును]

విలాస:— లక్ష్మీధరుగారూ! ఇటుచేయవలదు, నగుఁబాటగును. ఈభామిని లేకపోయిన మఱియొక భామిని ప్రపంచమున లేదా? నేనెచటనైనను దెచ్చిమీకుఁ బరిణయంబొనరించెద. లెయ్యుఁడి.

లక్ష్మీ:— ప్రపంచమున నింకను భామినులున్నవారా? అటులయినపరి. ఈభామినీ లగ్నముననే యీ భామినీలగ్నము నాతోఁగావలయును. అటులైనదీనిపై వారుఁగల వైరముతీరును.

విలాస:— అటులనే కానిండు. (వెళ్లుదురు)

(శంకరాలయములోఁ బ్రార్థన)

[సమాప్తము]